# ఆంధ్రప్రదేశ్ - పరిశ్రమలు

ముడి పదార్థాల సహాయంతో వస్తువులను ఉత్పత్తి చేసే ప్రక్రియ పరిశ్రమ. పరిశ్రమలు అభివృద్ధి జరిగితే దానిని పారిశ్రామికీకరణ అందురు. ఇండియాలోనే సుదీర్ఘమైన తీరప్రాంతం గల 2వ రాష్ట్రం – ఆంధ్రప్రదేశ్. (974 కి.మీ.)

రాష్ట్రంలో నైపుణ్యం గల మానవ వనరులు, గోదావరి, కృష్ణా వంటి నదీజలాలు, విస్తారమైన ఖనిజ సంపద ఉంది. **ఆస్‌బెస్టాస్** ఉత్పత్తిలో మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది. ఎర్రచందనం కలప మన రాష్ట్రంలో లభిస్తుంది. విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకొచ్చే ఉత్తమశ్రేణి అభ్రకం నిల్వలు **నెల్లూరులో** ఉన్నవి.దేశంలోనే మొదటి బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమైంది.

- అటు మద్రాస్ ప్రభుత్వం, ఇటు నిజాం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం ఏర్పడేసరికి వ్యవసాయ ఆధిపత్యం కలిగి పారిశ్రామికంగా వెనకబడింది.
- 1956 నాటికి రాష్ట్ర ఆదాయంలో పారిశ్రామిక రంగం వాటా: 13% (జాతీయ స్థాయిలో 18.5%)
- రాష్ట్ర పారిశ్రామిక వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు వ్యవసాయ & ఖనిజ ఆధారిత పరిశ్రమల్ని స్థాపించాలని NCAER (National Council of Applied Economic Reserach) వారు సిఫారసు చేసెను. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం '3' మార్గాల ద్వారా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేసెను.

1. పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ సంస్థల ఏర్పాటు
2. కేంద్ర ప్రభుత్వ యూనిట్లను రాష్ట్రంలో ఏర్పడేట్లు చూడటం
3. పారిశ్రామిక క్షేత్రాలను వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేయుట

**1. పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పడ్డ సంస్థలు:**

1. **APSFC (A.P. State Finance Corporation)** – 1956
2. **APIDC (A.P. Industrial Development Corporation)** – 1960

   పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో స్థాపించబడింది. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్‌రంగ పరిశ్రమల్లో పెట్టుబడి పెడుతుంది. ఉదా:– నాగార్జున ఫెర్టిలైజర్స్
3. **APMDC (A.P. Mineral Development Corporation)** – 1961

   రాష్ట్రంలో ఖనిజాల వెలికితీత అభివృద్ధికి ఇది సహాయపడును.
4. **AIC (Agro Industrial Corporation)** – 1969

   వ్యవసాయాధారిత పరిశ్రమలకు సహాయం చేసేందుకు ఉద్దేశించబడింది.
5. **APSTC (A.P. State Trading Corporation)** – 1970

   రాష్ట్ర వ్యాపారమును, ఎగుమతులను ప్రోత్సహించేందుకు;
6. **APIIC (A.P. Industrial Infrastructural Corporation)** – 1973

   పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన అవస్థాపనా సౌకర్యాల కల్పనకు ఉద్దేశించబడినది.
7. **LIDCAP / APLIDC (Leather Industries Development Corp. of A.P.)** – 1973
   - తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి ఇది ఉద్దేశించబడింది.
   - 2007 నాటికి ఇది '97' లెదర్ పార్కుల్ని స్థాపించింది.

8. **APITCO (A.P. Industrial Technology Consultation of Organization)** – 1976

పారిశ్రామిక రంగంలో సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.

9. **ANRIC (A.P. Non-Resident Industrial Corporation)** – 1976

రాష్ట్ర నివాసేతరులు పరిశ్రమలు స్థాపిస్తే వారిని ప్రోత్సహించేందుకు;

10. **APACE (A.P. Assistance Centre for Enterpreneur)** – 1983

పరిశ్రమలు స్థాపించే వ్యవస్థాపకులకు సహాయం అందించేందుకు;

**రాష్ట్రం అవతరించేనాటికి రాష్ట్రంలో గల పెద్దపరిశ్రమలలో ముఖ్యమైనవి:**

1. హిందుస్థాన్ షిప్‌యార్డ్ – విశాఖపట్నం (Previous name: సింధియా స్టీమ్ నేవిగేషన్)
2. ఆల్విన్ సంస్థ – హైదరాబాద్
3. నిజాం షుగర్స్ – నిజామాబాద్

**2. వివిధ ప్రణాళికలలో రాష్ట్రంలో స్థాపించబడ్డ కేంద్రప్రభుత్వ యూనిట్లు:**

**1st Plan:**

- **Hindustan Shipyard** – విశాఖ: దీన్ని సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ నుండి 1952లో భారత ప్రభుత్వం తీసుకొని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌గా పేరు మార్చింది. ఇక్కడ నౌకలు తయారగును.
- **BEL (Bharat Electronics Ltd)** – 1954, Hyd: 1987లో దీని రెండవ యూనిట్‌ను మచిలీపట్నంలో స్థాపించారు. ఇక్కడ రక్షణ, పౌర అవసరాలకు ఉపయోగపడే ఎలక్ట్రానిక్ పరికరాలు తయారగును.

**2nd Plan:**

- **NMDC (National Mineral Development Corporation)** – 1958, Hyd: బాక్సైట్, బంగారం, Lime Stone వంటి ఖనిజాల పరిశోధనా ప్రణాళికకు చెందినది. ఇది Diamond Mines ను కూడా అధ్యయనం చేయును.
- **PRAGA Tools** – 1959, Hyd: ఇది ప్రైవేట్ రంగంలో 1953లో స్థాపించబడింది. 1959లో ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. ఇది జపాన్, ఫ్రాన్స్‌ల సహకారంతో ఏర్పడింది. ఇక్కడ Machine Tools, గ్రౌండర్స్, Auto Diesel parts తయారగును.
- **Hindustan Zinc Ltd** – 1960, విశాఖ: జింక్, లెడ్ వంటి ఖనిజాల త్రవ్వకాలకు చెందినది. ఇది పోలండ్, నార్వే, జర్మనీల సహకారంతో ఏర్పడింది. ఎ.పి.లో గుంటూరు జిల్లా అగ్నిగుండాలలో లెడ్ గనులు, విశాఖలో జింక్‌కు సంబంధించిన గనులు కలవు.
- **NBCC (National Building Construction Corporation)** – 1960, Hyd: ఇది Bridges, Water Treatment Plants, Airports, Luxury Hotels నిర్మాణానికి చెందినది.

**3rd Plan:**

- **IDPL (Indian Drugs & Pharmaceuticals Ltd)** – 1961, Hyd: దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దీనికి సంబంధించి '3' ప్లాంట్లు కలవు.
    1. Synthetic Drugs – హైదరాబాద్
    2. Anti Biotics – ఋషీకేశ్ (ఉత్తరాఖండ్)
    3. Surgical Instruments – మద్రాస్

- **BHEL (Bharat Heavy Electricals Ltd)** – 1963, రామచంద్రాపురం (Hyd) ఇక్కడ Power Sectorకి సంబంధించి Equipment తయారగును.
- **CCI (Cement Corporation of India)** – 1963 : లైమ్‌స్టోన్ రిజర్వులను వెలికితీసి సిమెంట్ తయారీకి ఉద్దేశించబడినది. కడప జిల్లా ఎర్రగుంట్లలో 1982లో దీని మొదటి యూనిట్‌ను ప్రారంభించెను. 1983లో ఆదిలాబాద్‌లో మరో యూనిట్‌ను ప్రారంభించెను.
- **HAL (Hindustan Aeronautics Ltd)** – 1965, Hyd :'మిగ్' విమానాల తయారీకోసం ఉద్దేశించబడ్డది.
- **Modern Food Industries** – 1965, Hyd : ఇది Department of Food క్రింద పనిచేయును. దీనిలో Fruit Juice Bottling ప్లాంట్ ఢిల్లీలో ఉండగా, Bread Factory హైదరాబాద్‌లో ఉంది.
- BHPV (Bharat Heavy Plates and Vessels Ltd) – 1966, విశాఖ: నౌక నిర్మాణానికి వాడే Iron Sheets ఇక్కడ తయారగును.

**వార్షిక ప్రణాళికలు:**

- **ECIL (Electronics Corporation of India Ltd)** – 1967, Hyd: ఇక్కడ T.V. Receivers, Antenna System వంటివి తయారగును.
- **HMT (Hindustan Machine Tools)** – 1967, Hyd: ఇది స్విట్జర్లాండ్ సహకారంతో స్థాపించబడింది. ఇక్కడ వివిధ రకాల యంత్ర పరికరాలు తయారగును.
- **REC (Rural Electrification Corporation)** –1969, Hyd: రాష్ట్రంలో గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టులకు విత్తసహాయాన్ని అందించును.

**4th Plan:**

- **BDL (Bharat Dynamics Ltd)** – 1970, Hyd: ఇది రష్యా, ఫ్రాన్స్ దేశాల సహకారంతో ఏర్పడింది. ఇక్కడ Airforce కు సంబంధించి Anti-Tank guided missiles తయారగును. 1985-86 నుండి కాంచన్‌బాగ్ (Hyd)లో కూడా కార్యకలాపాలు ప్రారంభించింది.
- **HCL (Hindustan Cables Ltd)** – 1973, Hyd: ఇది టెలికాం రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఉత్పత్తికి సంబంధించినది. ఇక్కడ భారీపరిమాణంలో Cables తయారగును.

**5th Plan:**

- **Midhani** – 1975, Hyd: ఇది రక్షణ ఉత్పత్తుల శాఖ క్రింద పనిచేస్తుంది. ఇక్కడ Aeronautics, Defence Atomic Energy కి సంబంధించి materials ఉత్పత్తగును.
- **NTPC** (National Thermal Power Corporation) – 1975, Hyd: ఎక్కువ యూనిట్లు రామగుండంలో కలవు. Thermal Power Station కు సంబంధించి నిర్మాణం, నిర్వహణకు చెందినది.
- **CMC (Computers Maintenance Corporation)** – 1975, Hyd: కంప్యూటర్ సేవలకోసం ఉద్దేశించినది. 2006లో TCS దీన్నుండి 26%. పెట్టుబడుల్ని కొనుగోలు చేసింది.
- **Dredging Corporation of India Ltd** - 1976, Hyd: దీనికి విశాఖపట్నం, భావనపాడు (శ్రీకాకుళం)లో శాఖలు కలవు.

ఇది నౌకా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు నిర్వహించును.

**6th Plan:**

- **Southern Pesticides** – 1980, కొవ్వూరు (ప.గోదావరి): ఇది రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్, Hindustan Insecticides యొక్క Joint Venture. ఇక్కడ కీటక నివారణ మందులు తయారగును.
- **Sponze Iron Plant** – 1980, పాల్వంచ (ఖమ్మం): ఇది UNIDO సహకారంతో స్థాపించబడింది. ఖమ్మం, వరంగల్, కొత్తగూడెంలోని బొగ్గు గనుల్లో లభ్యమయ్యే బొగ్గును వినియోగించి Soft Iron తయారు చేయుటకు ఉద్దేశించినది.
- విశాఖ స్టీల్‌ప్లాంట్ – 1982: దీనికి 1971లో శంకుస్థాపన చేయగా, 1982లో యూనిట్ ప్రారంభమైంది. 1992 ఆగస్ట్‌లో పి.వి. నరసింహారావు దీనిని జాతికి అంకితమిచ్చారు. దీన్ని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌వారు నిర్వహిస్తున్నారు.

**7th Plan:**

- **Fertilizers Corporation of India** – 1986: రామగుండంలో బొగ్గును ముడిపదార్థంగా వినియోగించి ఎరువులు తయారుచేసేందుకు దీన్ని ఏర్పాటుచేసెను. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఆధారిత పరిశ్రమ. జర్మనీకి చెందిన క్రప్స్‌కూపర్స్ కంపెనీవారు రామగుండం మరియు తాల్చేరు (ఒడిశా)లలో ఈ ప్లాంట్‌లను ఏర్పాటుచేయాలని సూచించెను.
- మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల సమయంలో పారిశ్రామికీకరణ అంతగా జరగక పోయినా 1960–70 దశాబ్దంలో కొంత పుంజుకొని నాలుగో ప్రణాళికా కాలం నాటికి పారిశ్రామిక రంగంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవడం ప్రారంభించినది.
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి రాష్ట్రంలో '32' భారీ, మధ్యతరహా పరిశ్రమలు మాత్రమే పనిచేస్తున్నాయి. 1st Planలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి 1.5% మాత్రమే కేటాయింపులు జరిగెను. ఈ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో '13' పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. వీటిలో; 5 – ఇంజనీరింగ్ పరిశ్రమలు

1st Plan ఆఖరు నాటికి రాష్ట్రంలో '48' భారీ, మధ్యతరహా పరిశ్రమలు పనిచేస్తున్నాయి.

- ప్రాంతాలవారీగా చూసినపుడు రాష్ట్రం ఏర్పడేసరికి ఆంధ్రప్రాంతం వ్యవసాయధార పరిశ్రమలతోను, తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్, డ్రగ్స్ పరిశ్రమలతోను ఉంది. నేడు పారిశ్రామికాభివృద్ధిలో నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకున్నవి. అనగా వ్యవసాయాధారిత పరిశ్రమల నుండి మూలధన సాంద్రత పరిశ్రమలవైపు మార్పు చెందెను.
- మన రాష్ట్రంలో 1970–85 కాలాన్ని పారిశ్రామిక, ఆర్థికవేత్తలు **'స్వర్ణయుగం'**గా పిలుస్తారు. ఈ కాలంలో పరిశ్రమల సంఖ్య 226%, పెట్టుబడి 776%, ఉపాధి 154% పెరిగెను. అంటే వ్యవసాయాధారిత పరిశ్రమల నుండి మూలధన సాంద్రతగల మానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలవైపు మార్పు చెందెను.

**1970–85 మధ్య పారిశ్రామిక అభివృద్ధికి గల కారణాలు:**

1. భూసంస్కరణల అమలువల్ల భూస్వాములు తమ పెట్టుబడుల్ని పరిశ్రమలకు మళ్లించెను.
2. గతంలో స్థాపించిన విద్యుత్ ప్లాంట్లు పనిచేయుట.
3. అఖిలభారత స్థాయిలో పారిశ్రామిక విత్తసంస్థలు స్థాపించబడుట.
4. A.P.I.D.C. అందించిన ప్రోత్సాహం.
5. Second hand machinery దిగుమతికి ప్రభుత్వం అనుమతించుట.
6. విద్యావంతులు పారిశ్రామిక రంగంవైపు మళ్ళుట.

7. జిల్లా స్థాయిలో Share Market విస్తరించుట.

8. Contractors వర్గం తమ పెట్టుబడిని పారిశ్రామిక రంగంవైపు మళ్లించుట.

**సంస్కరణల తర్వాత పారిశ్రామిక అభివృద్ధి:**

- సంస్కరణల తర్వాత కాలాన్ని (1995-96 నుండి 2005-06) పారిశ్రామిక రంగంలో 'చీకటికోణం'గా అభివర్ణించవచ్చు. ఈ కాలంలో భారీ, మధ్యతరహా పరిశ్రమల స్థాపన జరగలేదు.
- సేవారంగానికి ముఖ్యంగా ఐ.టి.రంగానికి అధిక ప్రాధాన్యమివ్వడం, పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తమ పెట్టుబడులను ఉపసంహరించడం వల్ల ఈ పరిణామం ఏర్పడింది.
- 2004 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కొన్ని ఒప్పందాలు చేసుకొంది.
  - Semi Conductor fabrication సౌకర్యం కల్పించేందుకు Sem Indiaతో ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకొనెను. (తుక్కుగూడ వద్ద)
  - నెల్లూరు జిల్లాలో Adidas Sports Shoe ఉత్పత్తికి చైనా కంపెనీ అయిన Apache Footware Ltdతో ఒప్పందం కుదుర్చుకొనెను.
  - చిత్తూరు జిల్లా మన్నవరంలో విద్యుత్ పరికరాల తయారీకి పరిశ్రమలు స్థాపించేందుకు 2010లో శంకుస్థాపన జరిగింది. (NTPC, BHEL సహకారంతో)

## ప్రణాళికలవారీగా పరిశ్రమలపై చేసిన వ్యయం

| ప్రణాళిక | పరిశ్రమలపై వ్యయం (రూ.కో.) | మొత్తం ప్రణాళికావ్యయం (కోట్లు) | పరిశ్రమలపై ప్రణాళికా వ్యయ శాతం |
|---|---|---|---|
| 2 | 10 | 188 | 5.38 |
| 3 | 15.19 | 352 | 4.31 |
| 4 | 14.73 | 448 | 3.28 |
| 5 | 51.50 | 1444 | 3.56 |
| 6 | 200.88 | 3237 | **6.21** |
| 7 | 284.92 | 5978 | 4.77 |
| 8 | 540.57 | 13,600 | 3.97 |
| 9 | 811.85 | 30,398 | 2.67 |
| 10 | 1298 | 62,177 | 2.09 |
| 11 | 1678 | 1,58,020 | 1.06 |

- వివిధ ప్రణాళికలలో పరిశ్రమలపై చేసిన వ్యయం పెరుగుతున్నప్పటికీ పరిశ్రమలపై చేసే వ్యయశాతం తగ్గుచున్నది.
- 6th Planలో అత్యధికంగా పరిశ్రమలపై 6.21% వ్యయం జరగగా, 11th Planలో అతితక్కువగా 1.06% వ్యయం జరిగింది.

**GSDPలో పరిశ్రమల వాటా:**

1960-61 → 12%

2016-17(AE) → 22% (ప్రస్తుత ధరలలో)

2016-17(AE) → 26% (స్థిర ధరలలో)

- రాష్ట్ర ఆదాయంలో పారిశ్రామిక రంగం వాటా,

  1960-61లో GSDPలో పరిశ్రమల వాటా 12% కాగా

  2016-17(AE) ప్రకారం 26%గా అంచనా వేసెను(స్థిర ధరలలో).

- అంటే నేడు రాష్ట్ర ఆదాయంలో సుమారు 1/4 వంతు పారిశ్రామిక రంగానిదే.
- అనగా నేడు రాష్ట్రం ఆధాయంలో 1/4 వంతు పరిశ్రమల నుండి లభిస్తుంది. ఇండియాలో పరిశ్రమల వాటా కంటే రాష్ట్రంలో పరిశ్రమల వాటా తక్కువగా ఉంది.

  భారతదేశంలో సేవలు > పరిశ్రమలు > వ్యవసాయ రంగం

  ఆంధ్రప్రదేశ్‌లో సేవలు > వ్యవసాయ రంగం > పరిశ్రమలు

- **పరిశ్రమలు- ఉప రంగాలు - వాటాలు :**

| | ప్రస్తుత ధరలలో (2016-17AE) | స్థిరధరలలో (2016-17AE) |
|---|---|---|
| 1. మైనింగ్ | 2.74 | 3.83 |
| 2. Manufacturing | 8.95 | 10.22 |
| 3. విద్యుత్, గ్యాస్, నీరు | 2.02 | 2.76 |
| 4. నిర్మాణ రంగం | 8.52 | 9.40 |
| పారిశ్రామిక రంగం వాటా | **22.23** | **26.21** |

**పారిశ్రామిక వృద్ధి రేట్లు :**

**2016-17(AE)లో వృద్ధి రేట్లు**

| | ప్రస్తుత ధరలలో | స్థిర ధరలలో |
|---|---|---|
| మైనింగ్ | 7.62 | 12.91 |
| Manufacturing | 13.04 | 10.37 |
| విద్యుత్, గ్యాస్, నీరు | 3.76 | 12.53 |
| నిర్మాణ రంగం | 9.66 | 7.9 |
| రాష్ట్ర పరిశ్రమల వృద్ధిరేటు | 10.16 | 10.05 |
| GSDP వృద్ధిరేటు | 14.65 | 11.61 |

- 2016-17 (స్థిర ధరలలో)

| | |
|---|---|
| వ్యవసాయాభివృద్ధి రేటు | 14.03 |
| పరిశ్రమలు | 10.05% |
| సేవారంగం | 10.16% |
| GVA | 11.18% |
| GSDP | 11.61% |

- Current Price లో అధిక వృద్ధి 2016-17లో మాన్యుఫాక్చరింగ్ రంగం
- Constant Price లో అధిక వృద్ధి 2016-17 మైనింగ్ & క్వారీంగ్
- ప్రస్తుత ధరలలో పరిశ్రమల వృద్ధి 10.16% కాగా స్థిర ధరలలో పరిశ్రమల వృద్ధి 10.05%.

**Manufacturing రంగం:**

- Manufacturing రంగంలో '2' రంగాలుంటాయి. అవి:
    1. Registered
    2. Un-Registered
- విద్యుత్‌నుపయోగించి ఫ్యాక్టరీలలో 10 లేదా అంతకంటే ఎక్కువ మందికి ఉపాధి అందించేది, విద్యుత్‌నుపయోగించకుండా 20 లేదా అంతకంటే ఎక్కువ మందికి ఉపాధిని అందించేది 'Registered రంగం'.
- 1960-61లో Manufacturingలో Registered రంగం వాటా 39%. ఇది క్రమంగా పెరుగుతూ వచ్చి;

  2016-17(A) నాటికి 75 శాతానికి చేరింది. ఈ రకమైన మార్పు ఆర్థిక వ్యవస్థకు మంచిదే.

**ఫ్యాక్టరీ రంగం:** Manufacturingలో Registered రంగాన్ని 'ఫ్యాక్టరీ రంగం' అంటారు.

- 1948 ఫ్యాక్టరీ చట్టం 2M(i) & 2M(ii) క్రింద నమోదైన వాటిని ఫ్యాక్టరీలు అంటారు. వీటికి సంబంధించిన సమాచారాన్ని పరిశ్రమల వార్షిక సర్వే (ASI) వారు సేకరించగా, DES (Directorate of Economics and Statistics) వారు ప్రచురిస్తారు.

**పరిశ్రమల వర్గీకరణ:**

1950లో 5లక్షలలోపు పెట్టుబడిగల పరిశ్రమలను 'చిన్న పరిశ్రమలు'గా పిలిచేవారు. చిన్న పరిశ్రమల పెట్టుబడి పరిమితిని కాలక్రమేణా పెంచుతూ వచ్చెను. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు వీలుగా MSMED Act 2006లో పెట్టుబడి పరిమితిని మరింతగా పెంచారు. దీనిలో పరిశ్రమలను సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలుగా విభజించెను. మరల వీటిని ఉత్పత్తి రంగంలోని పరిశ్రమలు, సేవారంగంలోని పరిశ్రమలుగా విభజించెను.

- ఉత్పత్తి రంగంలోని పరిశ్రమలను యంత్రాలపై చేసే స్థిరమూలధనం ఆధారంగాను, సేవారంగంలోని పరిశ్రమల్ని ఎక్విప్‌మెంట్‌పై చేసే పెట్టుబడి ఆధారంగాను నిర్వచించెను.

**Micro, Small and Medium Enterprises Act - 2006**

| | | Manufacturing | Service |
|---|---|---|---|
| Tiny / Micro | → | రూ. 25 లక్షలు | రూ. 10 లక్షలు |
| Small | → | రూ. 25 లక్షలు - 5 కోట్లు | రూ. 10 లక్షలు - 2 కోట్లు |
| Medium | → | రూ. 5 కోట్లు - 10 కోట్లు | రూ. 2 కోట్లు - 5 కోట్లు |
| Large | → | రూ. 500 కోట్లు వరకు | |
| Mega | → | రూ. 500 కోట్లు పైన | |

- **MSMED Act- 2006 ప్రకారం:**
- **సూక్ష్మ పరిశ్రమలు:** గతంలో వీటిని Tiny Industries అనేవారు. ఉత్పత్తి రంగంలో యంత్రాలపై పెట్టుబడి గరిష్టంగా 25లక్షలు వరకూ, సేవారంగంలో Equipment పై పెట్టుబడి 10 లక్షలు వరకు గల పరిశ్రమలు 'సూక్ష్మ పరిశ్రమలు'.
- **చిన్నతరహా పరిశ్రమలు:** ఉత్పత్తి రంగంలో 5 కోట్లు, సేవారంగంలో 2 కోట్లు మించకుండా ఉండే పరిశ్రమలు 'చిన్న తరహా పరిశ్రమలు'. అంటే ఉత్పత్తి రంగంలో 25 లక్షలు - 5 కోట్లు మధ్యన, సేవారంగంలో 10 లక్షలు-2 కోట్లు మధ్య పెట్టుబడి పరిమితి గల పరిశ్రమలు.
- **మధ్యతరహా పరిశ్రమలు:** ఉత్పత్తి రంగంలో 5-10 కోట్ల మధ్య, సేవారంగంలో 2-5 కోట్ల మధ్య పెట్టుబడి పరిమితి గల పరిశ్రమలు.

✦ **భారీ పరిశ్రమలు:** ఉత్పత్తి రంగంలో 10–500 కోట్ల మధ్య పెట్టుబడి గల పరిశ్రమలు.

✦ **మెగా పరిశ్రమలు:** ఉత్పత్తి రంగంలో 500 కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి గల పరిశ్రమలు.

**కుటీర పరిశ్రమలు:**

పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ, కుటుంబ సభ్యులతో నామమాత్రపు పెట్టుబడితో నిర్వహించే పరిశ్రమలు 'కుటీర పరిశ్రమలు'. కుటీర పరిశ్రమలలో బయటి నుండి వినియోగించే శ్రామికులు ఉండరు.

**గ్రామీణ పరిశ్రమలు:**

10,000 లోపు జనాభా గల ప్రాంతాల్లో ఒక్కొక్క కార్మికుడికి రూ. 15,000/– స్థిరమూలధనంతో నిర్వహించే పరిశ్రమలు 'గ్రామీణ పరిశ్రమలు'. వీటికి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (KVIC ) అందిస్తుంది.

✦ IIP లోఈ 22 రకాలను Use based classification గా చేస్తారు. ఇలా విడదీస్తే అత్యధిక భారితం

**Basic Goods**

✦ Used Based Groups:
1. Basic Goods
2. Calital Goods
3. Intermediate Goods
4. Consumer Goods - Durable Goods

   Non-durable Goods

**చిన్నతరహా పరిశ్రమలు (SSI - Small Scale Industries)**:

✦ 1950లో 5 లక్షలు పెట్టుబడి మించకుండా విద్యుత్‌నుపయోగించి 50 కంటే తక్కువ మందికి, విద్యుత్‌నుపయోగించకుండా 100 కంటే తక్కువ మంది శ్రామికులకు ఉపాధి కల్పించేది **'చిన్నతరహా పరిశ్రమ'**. ఈ పెట్టుబడి పరిమితి క్రమేణా పెరుగుతూ వచ్చి 1991 నాటికి 60 లక్షలకు పెంచారు. 1997లో అబిద్ హుస్సేన్ కమిటీ ఈ పెట్టుబడి పరిమితిని 3 కోట్లకు పెంచాలని సిఫారసు చేసింది. 2000 సం॥లో కేంద్రం దీన్ని సమీక్షించి రూ. 1కోటికు తగ్గించెను.

✦ MSMED Act – 2006లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేందుకు వీలుగా కొన్ని ఎంపిక చేసిన పరిశ్రమల్లో ఈ పెట్టుబడి పరిమితిని ఉత్పత్తి రంగంలో 5 కోట్లకు, సేవారంగంలో 2 కోట్లకు పెంచెను. మొదటి సారిగా ఈ వర్గంలో మధ్యతరహా పరిశ్రమలు చేర్చిరి.

**S.S.I. ల ప్రాధాన్యత:**

♦ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు;

♦ సంతులిత ప్రాంతీయాభివృద్ధికి;

♦ ఆర్థికశక్తి వికేంద్రీకృతం (ఆదాయ అసమానతలు తగ్గించేందుకు) అయ్యేందుకు;

♦ స్థానిక వనరులను సద్వినియోగపరిచేందుకు;

♦ ఎగుమతులను పెంచి విదేశీ మారకద్రవ్యం అర్జించేందుకు;

♦ వ్యక్తుల్లో గల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు;

♦ ద్రవ్యోల్బణాన్ని నివారించేందుకు;

♦ పరిశ్రమల్ని తక్కువ టెక్నాలజీతోను, తక్కువ మూలధనంతోనూ స్థాపించుకోవచ్చు.

♦ నగరాలు, పట్టణాలు పై భారం తగ్గించేందుకు

**SSI లు ఎదుర్కొనే సమస్యలు:**

- ముడి పదార్థాల కొరత
- పురాతన యంత్రాల వినియోగం
- అధిక పన్నుల భారం
- పరపతి సౌకర్యాల కొరత
- మార్కెటింగ్ సౌకర్యాలకొరత
- అధిక వడ్డీ రేట్లు
- యాజమాన్య నిర్వహణ లోపాలు
- పెద్ద పరిశ్రమలతో పోటీ
- ఖాయిలా సమస్యలు
- నూతన ఆర్థిక సంస్కరణల వల్ల దిగుమతి సుంకాలు తగ్గించుట చేత విదేశీ పోటీ.

**నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు:**

- 1955లో SSIల సమస్యల పరిశీలనకు కార్వే కమిటీని నియమించెను.
- 1997లో అబిద్ హుస్సేన్ కమిటీ నియామకం.
- 1997లో చేనేత పరిశ్రమలపై మీరాసేథ్ కమిటీ నియామకం.
- పరపతి లభ్యతపై 1991లో నాయక్ కమిటీ, 1997లో కపూర్ కమిటీల నియామకం.
- అవ్యవస్థీకృత రంగంలో గల ఎంటర్‌ప్రైజెస్‌పై 2004లో అర్జున్ సేన్ గుప్తా కమిటీ నియామకం.
- 2001లో ఖాదీ గ్రామీణ పరిశ్రమలపై కె.సి.పంత్ కమిటీ నియామకం.
- MSMEs పై 2004లో టి.కె.ఎ. నాయర్ అధ్యక్షతన Taskforce నియమించెను. ఇది MSMEs GDPలో 8%న్నీ, ఉత్పత్తిలో 45%న్నీ, ఎగుమతుల్లో 40%న్నీ సమకూరుస్తున్నాయని పేర్కొనెను.

SSIల సమస్యలకు ప్రభుత్వ చర్యలను వ్యవస్థాపరమైన, విత్త సంబంధ, సాంకేతిక, కోశపరమైన చర్యలుగా విభజించవచ్చు.

1. **వ్యవస్థాపరమైన చర్యలు:**
   - 1955 – NSIC (National Small Industries Corporation) స్థాపన.
   - 1978 – DIC (District Industrial Centres) స్థాపన.
2. **విత్త సంబంధ చర్యలు:**
   - 1951లో State Finance Corporation ఏర్పాటుకు చట్టం చేశారు. (1st SFC- పంజాబ్)
   - 1986– SIDF (Small Industries Development Fund) ఏర్పాటు.
   - 1987– NEF (National Equity Fund) ఏర్పాటు.
   - 1990లో SIDF, NEF లను కలిపి SIDBI గా ఏర్పాటు. (చిన్న పరిశ్రమలకు విత్తాన్ని అందించుటలో ఇది శిఖరాగ్ర సంస్థ)
3. **సాంకేతిక చర్యలు:**
   - 1954 – SIDO (Small Industries Development Organisation) స్థాపన.
   - 1986 – CART (Council for Advancement of Rural Technology) ఏర్పాటు.
4. **కోశపరమైన చర్యలు:** SSI లకు పన్ను మినహాయింపులు, సబ్సిడీ వంటి చర్యలు చేపట్టెను.
   - చిన్న పరిశ్రమలకు కేటాయించిన పరిశ్రమల సంఖ్యను తగ్గిస్తూ వచ్చి 2010 నాటికి '20'కు చేర్చెను.

**ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ తీసుకున్న చర్యలు:**

- 1978 – DICs (జిల్లా పారిశ్రామిక కేంద్రాలు) స్థాపన.
- 2002 – Industrial Single Window Clearance Actను అమల్లోకి తెచ్చెను.
- 2005 – మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ALEAPను ప్రభుత్వం (Association for Lady Enterpreneurs of A.P.) ఏర్పాటు చేసెను.
- 2006 – ఖాయిలా పడ్డ పరిశ్రమల పునరుజ్జీవనానికి APSSSIRRS ప్రారంభించెను. (A.P.Small Scale Sick Industries Revival & Rehabilitation Scheme)

  – ఖాయిలా పరిశ్రమల పునరుజ్జీవనానికై 50 కోట్ల రూపాయలతో APSSSIRRF అను ఒక ఫండ్‌ను కూడా ఏర్పాటు చేసెను.
- సీఎం అధ్యక్షతన ఖాయిలాపడ్డ పరిశ్రమలపై ఒక బోర్డ్ (APSSIRRB) ఏర్పాటు చేసెను.

**ఖాయిలాపడ్డ పరిశ్రమలు:**

- SICA ప్రకారం ఏదైనా సంవత్సరంలో ఒక పరిశ్రమలో పేరుకుపోయిన నష్టాలు కంపెనీ ఆస్తుల విలువను దాటిపోతే అది "ఖాయిలాపడ్డ పరిశ్రమ".
- కంపెనీ సవరణల చట్టం – 2002 ప్రకారం, ఋణదాత డిమాండ్ చేసిన 9 నెలల్లోపు ఋణాలు తిరిగి చెల్లించని ఎడల అది "ఖాయిలాపడ్డ పరిశ్రమ".
- 1975 – SBI అధ్యయన బృందం ప్రకారం;

  "నిరంతరంగా మిగులు ఉత్పత్తిని సృష్టించడంలో విఫలమై తన ఉనికికై బహిర్గత నిధులపై ఆధారపడే సంస్థను ఖాయిలాపడ్డ పరిశ్రమ అంటారు."
- ఖాయిలా పరిశ్రమల్లో 99% చిన్నతరహా పరిశ్రమలే.
- పరిశ్రమలు ఖాయిలా పడటానికి ప్రధానంగా '2'కారణాలు:
  1. అంతర్గతకారణాలు: అసమర్థ యాజమాన్యం, పాతయంత్రాలు వాడటం, కార్మిక సమస్యలు
  2. బహిర్గత కారణాలు: విద్యుత్ కొరత, డిమాండ్ కొరత, ఉత్పత్తి కారకాల కొరత
- ఖాయిలా సమస్యలపై 1993లో **ఓంకార్ గోస్వామి కమిటీ**ని నియమించెను.
- ఖాయిలా పడ్డ పరిశ్రమలకు విత్తసహాయాన్నందించేందుకు 1971లో IRCIను (Industrial Re-construction Corporation of India) ఏర్పాటు చేసెను. 1985లో దీనికి స్వయం ప్రతిపత్తిని కల్పించి IRBIగా పేరుమార్చెను. 1997లో దీన్ని పునర్‌నిర్మించి IIBI (Industrial Investment Bank of India)గా ఏర్పాటు చేసెను.
- ఖాయిలా పరిశ్రమలకు సంబంధించి తివారీ కమిటీ సిఫారసులపై 1985లో SICA ఏర్పడింది. దీనిలో భాగంగా 1987లో BIFR (Board for Industries and Financial Re-construction)ను ఏర్పాటు చేసెను.
- ఖాయిలాపడ్డ సంస్థల్లో ఉద్యోగులకు పునరావాసం కల్పించేందుకు 1992లో NRF (National Renual Fund)ను ఏర్పాటు చేసెను (2000లో దీన్ని రద్దు చేసెను)
- ఇరాడీ ప్యానెల్ సిఫారసులపై SICA స్థానంలో కంపెనీ చట్టం – 2002ను తీసుకొచ్చారు. BIFR ను రద్దుచేసి దాని స్థానంలో NCLT (National Company Law Tribunal) ను ఏర్పాటు చేసెను.
- రాష్ట్రంలో సమస్యాత్మక పరిశ్రమలు అత్యధికంగా టెక్స్‌టైల్స్ పరిశ్రమలో కలవు.

**పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు:**

- 1960లో చిన్న పరిశ్రమలను, పారిశ్రామిక సహకార సంస్థలను, పారిశ్రామిక ఎస్టేట్‌లను ప్రోత్సహించేందుకు Department of Industriesను ప్రారంభించెను. 5కోట్ల రూ॥లు పెట్టుబడి దాటితే DOIల అనుమతి పొందాలి.

- చిన్నతరహా పరిశ్రమలకు అవసరమైన అన్నిరకాల సేవలు ఒకే గొడుగు క్రింద అందించేందుకు 1978లో DICsను స్థాపించెను. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ఇవి నోడల్ ఏజెన్సీలుగా పనిచేస్తాయి. PMRY, PMEGP పథకాలలో కూడా ఇవి ఏజెన్సీలుగా పనిచేశాయి. 5కోట్ల పెట్టుబడి వరకు పారిశ్రామిక సంస్థలు DIC ల అనుమతి పొందాలి.
- **Single Window Clearance Act** - 2002:- ఒక పారిశ్రామిక సంస్థ స్థాపనకు కావలసిన పలురకాల అనుమతులు త్వరితగతిన పూర్తిచేసేందుకు పెట్టుబడులకు అవసరమైన వాతావరణం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఈ చట్టాన్ని చేసింది. దీని ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలకు కాలపరిమితిని నిర్ధేశించును. అంతేకాకుండా Deemed Approval (Automatic Acceptance) అనే భావనను ప్రవేశపెట్టెను.
- **I.I.D.F (Indsutrial Infrastructure Development Fund)** – 2000:- పారిశ్రామిక అవస్థాపనా సౌకర్యాల కల్పనకు విత్త సహాయం అందించేందుకు IIDFను ప్రారంభించెను. దీనిలో పారిశ్రామిక నీటి సదుపాయం, విద్యుత్, టెలీకమ్యూనికేషన్లు, డ్రైనేజీ, రోడ్లు, ఇతర అవస్థాపనా సౌకర్యాలకు ఆర్థిక సాయం అందించబడెను.
- **వృద్ధి కేంద్రాలు (Growth Centres)** – 2006: వెనుకబడిన ప్రాంతాల్లో / జిల్లాల్లో పరిశ్రమలను ఆకర్షించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం విద్యుత్, నీరు, టెలీకమ్యూనికేషన్ వంటి అవస్థాపనా సౌకర్యాల కల్పనకు వృద్ధి కేంద్రాన్ని అనుమతించింది. ఒక్కొక్క కేంద్రానికి 30 కోట్లు వ్యయంకాగా, కేంద్ర–రాష్ట్రాలు 2:1 నిష్పత్తిలో భరిస్తాయి. మన రాష్ట్రానికి ‘3’ వృద్ధి కేంద్రాలు మంజూరయ్యాయి. (వీటి నిర్వహణ బాధ్యత APIICదే)
  1. బొబ్బిలి – విజయనగరం
  2. ఒంగోలు – ప్రకాశం
  3. హిందూపూర్ – అనంతపూరం

     జడ్చర్ల – మహబూబ్‌నగర్ (తెలంగాణ)
- **I.I.D.C. (Integrated Infrastructural Development Centres):-**
  - వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య బలమైన అనుసంధానం ఏర్పరిచేందుకు వీటిని ప్రారంభించెను. దీనికి కేంద్రం కొంత గ్రాంట్ల రూపంలో మంజూరు చేయగా మిగిలినది SIDBI ఋణాల రూపంలో అందిస్తుంది.
  - భారత ప్రభుత్వం మన రాష్ట్రానికి మొదటగా ‘3’ I.I.D.C. లను మంజూరు చేసింది.
    1. IIDC – ఉడుమల్‌పూర్ (కర్నూల్)
    2. IIDC – తడ (నెల్లూరు)
    3. IIDC – కీలపట్టు (నగరి – చిత్తూరు)

       IIDC – మడికొండ (వరంగల్ – తెలంగాణ)
  - మహిళా పారిశ్రామిక వేత్తలకు (ALEAP) మరో ‘2’ IIDC లను మంజూరు చేసెను.
    1. IIDC – సూరంపల్లి (కృష్ణా)
    2. IIDC – గాజులరామారం (రంగారెడ్డి)
- **CIBS (Critical Infrastructrue Balancing Scheme)**: మౌలిక వసతుల అభివృద్ధికి పారిశ్రామిక అసోసియేషన్లకు, సేవాసంఘాలకు నిధులు అందుబాటులో ఉంచేందుకు దీన్ని ప్రారంభించారు.
- **SEZs (Special Economic Zones)**: నూతన సంస్కరణల్లో భాగంగా ప్రపంచీకరణ దిశగా పారిశ్రామిక పెట్టుబడుల్ని ఆకర్షించి ఎగుమతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మొదట్లో EPZs (Export Processing Zones)ను ప్రారంభించెను.
  - 2000 సం॥లో SEZ ల ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇక్కడ స్థాపించే పరిశ్రమలకు నాణ్యమైన అవస్థాపనా సౌకర్యాలు

కల్పించడంతోపాటు పన్నులు, సుంకాలలో మినహాయింపునిస్తారు.

- SEZ Actను 2005లో ఆమోదించగా 2006 నుండి అమల్లోకి వచ్చింది.
- Multi Product SEZను విశాఖ జిల్లా అచ్యుతాపురం వద్ద రాంబిల్లి మండలంలో వృద్ధి చేస్తున్నారు. మరొక Multi purpose సెజ్‌ను నెల్లూరు జిల్లా నాయుడుపేటలో APIIC అభివృద్ధి చేస్తోంది.
- సెజ్‌ల అభివృద్ధికి APIIC నోడల్ ఏజెన్సీగా పనిచేయును.

✦ **JNPC (జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ)**: విశాఖ జిల్లా పరవాడ వద్ద 2200 ఎకరాల భూమిలో PPPలో భాగంగా దీన్ని స్థాపించారు. ఇది APIIC(11%), రాంకీ ఫార్మాసిటీ ఇండియా లిమిటెడ్ (89%)ల భాగస్వామ్యంతో ప్రారంభమైంది. దీనికి నీటి సౌకర్యం ఏలేరు ఎడమ కాలువ నుండి VIWSCO (విశాఖ ఇండస్ట్రియల్ వాటర్ సప్లయ్ కంపెనీ) అందిస్తుంది. దీనిలో ఉత్పత్తయ్యే వ్యర్థ పదార్థాలను Coastal Waste Management Project ద్వారా తరలిస్తున్నారు.

✦ పావలావడ్డీ – 2008: సూక్ష్మతరహా పరిశ్రమల అభివృద్ధికి 2008 ఏప్రిల్ 1 నుండి దీన్ని వర్తింపజేస్తున్నారు.

✦ **APPCPIR (A.P. Petroleum, Chemical & Petro Chemical Investment Region):-**

- విశాఖ–కాకినాడ ప్రాంతంలో 603 చ॥కి॥మీ.లలో PCPIRను అభివృద్ధి చేసుకునేందుకు భారత ప్రభుత్వ కెమికల్స్ & పెట్రోకెమికల్స్ విభాగం వారు అనుమతించారు.
- 2009 అక్టోబర్ 1న GOI & GOAP మధ్య MOA (Memorandum of Agreement) కుదిరెను. దీనికై ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక అభివృద్ధి అథారిటీని (VKPCPIRSDA: Visakhapatnam - Kakinada Petroleum, Chemical and Petro Chemical Investment Region Special Development Authority) ఏర్పాటు చేసింది. భూసేకరణకు రాష్ట్రం 15 కోట్లు మంజూరు చేసింది.

✦ **A.P. Gas Infrastructure Corporation:-** APIIC, APGENCO (51:49 నిష్పత్తి)లు జాయింట్ కంపెనీగా ఏర్పడి APGICగా కంపెనీ చట్టం – 1956 క్రింద నమోదయింది. కృష్ణా–గోదావరి (K-G) బేసిన్‌లో గ్యాస్‌ను కనుగొని, వెలికితీసి, పంపిణీచేసే ఉద్దేశంతో ఏర్పడెను. అయితే APGICకి ఈ రంగంలో అనుభవం లేదు కాబట్టి ONGC , బ్రిటిష్ గ్యాస్ (ఇండియా)లు కన్సార్టియం మెంబర్లుగా వ్యవహరిస్తున్నాయి.

✦ **NTPC–BHEL Power Plant Equipment Unit:-** మన్నవరం, కలవగుంట గ్రామాల్లో 735 ఎకరాలలో (శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు జిల్లా) Power Plant Equipment ఏర్పాటు చేసేందుకు NTPC–BHEL Power Project Pvt.Ltdకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ ప్రాజెక్ట్ NTPC, BHEL ల Joint Venture. ఇది Green Field Industry.

**రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు (SLPEs - State Level Public Enterprises)** :

ప్రస్తుతం రాష్ట్రంలో '44' రాష్ట్ర స్థాయి ప్రభుత్వ సంస్థలు కలవు.

**APIIC (A.P. Industrial Infrastructure Corporation - 1973)**:

✦ పరిశ్రమలకు అవసరమైన భవన సముదాయం, రవాణా, విద్యుత్, సమాచారం వంటి అవస్థాపనా సౌకర్యాలు కల్పించే నిమిత్తం 1973లో ఏర్పాటు చేసెను.

✦ ఇది రాష్ట్ర ప్రభుత్వానికి, అటు పారిశ్రామిక వేత్తలకూ మధ్య వారధిగా వ్యవహరిస్తుంది.

✦ రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో Industrial Estate, Autonagarలను ఏర్పాటు చేసింది.

- 2006నాటికి '272' పారిశ్రామిక ఎస్టేట్‌లను, '16' ఆటోనగర్‌లను ఏర్పాటుచేసెను.
- రాష్ట్రంలో అతిపెద్ద Industrial Estate: సనత్‌నగర్.

✦ APIIC ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో భాగంగా కొన్ని ప్రాజెక్టుల్ని విజయవంతంగా పూర్తి చేసింది.

1. Hitec City (హైదరాబాద్)

2. Mind Space IT Park (హైదరాబాద్)
3. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మ సిటీ (విశాఖ)
4. Hardware Park (రావిర్యాల, రంగారెడ్డి జిల్లా)
5. బయోటెక్ పార్క్ (తురకపల్లి, రంగారెడ్డి)
6. ఆర్థిక జిల్లా (నానక్‌రాం గూడ, హైదరాబాద్)

- **APIIC ఆధ్వర్యంలోని Ongoing Projects:**
  1. Fab City, హైదరాబాద్
  2. రాజీవ్ జెమ్స్ పార్క్, హైదరాబాద్
  3. టెక్స్‌టైల్స్ పార్క్, నాయుడుపేట (నెల్లూరు)
  4. PCPIR, కాకినాడ–విశాఖ ప్రాంతం, ప్రధాన కార్యాలయం: విశాఖ
- **APIDC (A.P. Industrial Development Corporation - 1960)**:
  - భారీ, మధ్యతరహా పరిశ్రమల్ని అభివృద్ధి చేసేందుకు, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు 1960లో స్థాపించెను. దీన్నుండి ఆర్థిక సహాయం పొందినవాటిలో రెడ్డీస్ లేబొరేటరీ, నాగార్జున ఫెర్టిలైజర్స్, నోవపాన్ (ప్లైవుడ్) మొదలైనవి ఉన్నాయి.
  - వీటిద్వారా ప్రభుత్వానికి పన్నులు, సుంకాల రూపంలో ఆదాయం లభిస్తుంది. ఇది స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడంతోపాటు రుగ్మతతో కూడిన పరిశ్రమలకు పునరావాస సహాయం అందిస్తుంది.
  - 2007 మార్చి నాటికి 792 పారిశ్రామిక ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది. తెలంగాణలో 500 పరిశ్రమలకు పైగా ఆర్థిక సహాయం చేసింది. వీటిలో ఎక్కువగా ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ రంగానికి చెందినవే.
  - APIDC పరిశ్రమలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమెరికా, జపాన్, పశ్చిమ జర్మనీల నుంచి లభించేలా చూస్తుంది.
  - రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో పెట్టుబడిని దీనిద్వారానే పెడుతుంది.
    ఉదా: నాగార్జున ఫెర్టిలైజర్స్‌లో దీనిద్వారా ప్రభుత్వం పెట్టుబడిని కలిగి ఉంది.

**APSFC (A.P. State Finance Corporation)** :

- విజయవాడలో గల ఆంధ్రఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లు రెండూ కలిపి 1956లో APSFC గా ఏర్పడింది. ఇది చిన్న పరిశ్రమలకు అన్ని రకాల ఋణాలను అందిస్తుంది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 60%, IDBI వాటా 39%, ప్రైవేట్ రంగం వాటా 1%గా ఉంది.
- గత కొన్ని సం॥ల నుండి దేశంలోనే పనితీరులో APSFC ప్రథమస్థానంలో ఉండటం గమనార్హం.

**APLIDC / LIDCAP (Leather Industries Corporation of A.P.):** తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి 1972లో దీన్ని ప్రారంభించెను. అయితే అసమర్థ నిర్వహణ వలన ఇది నష్టాల్లో కూరుకుపోయింది. 2007 నాటికి '94' Leather Park ను స్థాపించింది. తోలు పరిశ్రమలు ఎక్కువగా నెల్లూరులో ఏర్పాటయ్యాయి.

**APMDC (A.P. Mineral Development Corporation):** రాష్ట్రంలో ఖనిజ సంపదను వెలికి తీసేందుకు, ఖనిజాధార పరిశ్రమల అభివృద్ధికై 1961లో స్థాపించబడింది.

**APSWC (A.P. State Warehouse Corporation):**

- ఆహారధాన్యాల భద్రతకై 1958లో రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేసెను.

**APSTC (A.P. State Trading Corporation):**

- ఎగుమతి, దిగుమతుల్ని ప్రోత్సహించేందుకు 1970లో దీనిని ఏర్పాటు చేసెను.
- రాష్ట్రం నుండి బియ్యాన్ని ఎగుమతి చేయుటకు కూడా ఇది అనుమతి పొందినది.

## Socio Economic Survey 2016-17

- నూతన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధిక్యత ఆర్థిక వ్యవస్థ. ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత వ్యవసాయ వాటా పెరగడంతో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఒక వైపు వ్యవసాయాన్ని లాభదాయకమైన వృత్తిగా మార్చేందుకు ప్రయత్నిస్తూనే పారిశ్రామికీకరణకు నిర్మాణాత్మక సంస్కరణలు ప్రారంభించెను. పెట్టుబడులకు మంచి వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తూ ఆకర్షణీమైన కోశ ప్రోత్సాహకాలు కల్పించెను. వివిధ రంగాల ప్రత్యేక విధానాలను ప్రకటించెను. ఉదా: Food Processing, Textiles, Electronics, Hardware,Automobiles, Tourism etc.,
- దేశంలో కూడా GDP లో Manufacturing రంగ వాటా మార్పు రాలేదు. కొన్ని ఆర్థిక వ్యవస్థలలో GDP Manufacturing వాటా20%పైనే ఉంది. ఇలాంటి మార్పు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో రావాల్సిన అవసరం ఉంది.
- రాష్ట్రంలో అల్ప నైపుణ్యం ఉండుట వల్ల శ్రమ సాంద్రత విధానాలైన అగ్రో ప్రోసెసింగ్, దుస్తులు, తోలు, ఫర్నిచర్ వంటి రంగాలపై దృష్టి పెడుతున్నది.
- రాష్ట్ర విభజన తర్వాత MSME రంగము మూలధన సాంద్రత పరిశ్రమ వైపు మార్పు చెందుతుంది.
- బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌కి MSME రంగాన్ని ముఖ్య పాత్రదారుగా చేయుట కొరకు పోటీతత్వంతో కూడిన MSME ని కీలక అంశంగా ప్రభుత్వం గుర్తించింది.

**జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (District Industries Centres)**

- జిల్లాలో పరిశ్రమలు స్థాపించే వ్యవస్థాపకులకు సహకరించడంలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరించేందుకు 1978లో జిల్లా పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేసేను. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అన్ని రకాల అనుమతులను సింగిల్ విండో క్రింద "DIC" అనుమతులు ఇచ్చెను.
- MSME చట్టం అమలు Agency గా DIC పనిచేయును. MSME లకు DICలు ఎంటర్‌ప్రెన్యూర్ మెమోరాండమ్‌లు జారీ చేస్తాయి. వివిధ రకాల విత్త సంస్థలతో మంచి ఆర్థిక సంబంధాలు కలిగి ఉంటాయి. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన సమాచారం "DIC" ల వద్ద ఉంటుంది.

**పారిశ్రామిక పెట్టుబడి ప్రోత్సాహక విధానం (Industrial Investment Promotion Policy 2015-20)**

రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రము అందించే పారిశ్రామిక ప్రోత్సాహకాలు, రాయితీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒక పారిశ్రామిక పెట్టుబడి ప్రోత్సాహక విధానము 2015–20ని ప్రకటించెను. దేశ విదేశీ పెట్టుబడిదారులకు ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అనువైన పారిశ్రామిక వాతావరణంతో కూడిన నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రము కృషి చేస్తుంది. e-Governance ద్వారా సేవలు అందించేందుకు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఉద్దేశించిన కొన్ని సేవలు ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చు (మీసేవా ద్వారా అప్లయ్ చేసుకోవచ్చు). అవాంతరాలు లేని వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో అమలు పరుచుటయేకాక నిర్ణీత కాల వ్యవధిలో వివిధ రకాల పారిశ్రామిక అనుమతులను ఆన్‌లైన్ ద్వారా అందిస్తుంది.

- భారత ప్రభుత్వ నేషనల్ ఇ–గవర్నెన్స్ ప్రణాళికలో భాగమైన e-Biz ప్రాజెక్టు క్రిందకు ఆంధ్రప్రదేశ్ సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్‌ను మొదటిగా తీసుకొచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దీని వల్ల 18 ప్రభుత్వ శాఖలకు చెందిన 40 రకాల సేవలు పారిశ్రామికవేత్తలకు అందుతున్నవి.

**Single Window Act**

- 2015 ఏప్రిల్‌లో రాష్ట్రము Single Desk Policyను ప్రకటించెను. దీని ఉద్దేశ్యము 21 పని దినాలలో పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అన్ని రకాల అనుమతులు అందించాలి. పెట్టుబడులను ఆకర్షించడానికి " Ease of doing Business" వ్యూహాన్ని అవలంభిస్తున్నది.

**A) State Level Nodal Agency**

2016 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య ప్లాంటు మరియు యంత్రాలపై 5 కోట్లపైన పెట్టుబడి గల 321 భారీ మధ్యతరహా పరిశ్రమలు రాష్ట్రస్థాయి నోడల్ ఏజెన్సీ వద్ద పలు శాఖల నుండి 589 అనుమతులు పొందేందుకు ప్రతిపాదనలు పంపించగా 515 అనుమతులు పొందెను. 22 ప్రతిపాదనలు తిరస్కరించబడ్డవి. 52 కేసులు ప్రోసెస్‌లో ఉన్నవి.

**B) District Level Nodal Agency**

2016 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య ప్లాంట్ యంత్రాలపై 5 కోట్ల కంటే తక్కువ పెట్టుబడి ఉన్న 2650 MSME లు జిల్లాస్థాయి నోడల్ ఏజెన్సీను 4656 అనుమతులు కోరగా 4264 అనుమతులు లభించినవి.

**భారీ, మెగా ప్రాజెక్టులు**

- 2016 డిసెంబర్ నాటికి 4.67 లక్షల ఉద్యోగాలతో 86,893 కోట్ల పెట్టుబడితో 1867 భారీ, మెగా ప్రాజెక్టులు ఉత్పత్తిని ప్రారంభించెను.
- 2016-17లో (2016 డిసెంబర్ వరకు) మరో 57 భారీ, మెగా ప్రాజెక్టులు 5వేల కోట్ల పెట్టుబడులతో 23,756 మందికి ఉపాధిని అందించెను.

**రాష్ట్రంలో భారీ మెగా ప్రాజెక్టులు**

**2016 మార్చి నాటికి పరిశ్రమల సంఖ్య 1810, పెట్టుబడి 81,842 కోట్లు, ఉద్యోగిత 4.43 లక్షలు**

| | సంఖ్యలో | | పెట్టుబడులు (కోట్లలో) | | ఉద్యోగితలో |
|---|---|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.తూర్పు గోదావరి | (219) | 1.విశాఖపట్నం | (17,174) | 1.విశాఖపట్నం (75,000) |
| | 2.గుంటూరు | (207) | 2.తూర్పుగోదావరి | (13,880) | 2.తూర్పు గోదావరి(50,000) |
| అల్పంగా ఉన్న జిల్లా | 1.వైఎస్సార్ కడప | (45) | 1.శ్రీకాకుళం | (1,495) | 1.శ్రీకాకుళం (15,000) |
| | 2.విజయనగరం | (63) | 2.ప్రకాశం | (1,756) | 2.ప్రకాశం (16,900) |

- **2016-17లో (2016 డిసెంబర్ వరకు) పరిశ్రమల సంఖ్య 57, పెట్టుబడి 5వేల కోట్లు, ఉద్యోగిత 23,756**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.నెల్లూరు | (18) | 1.కృష్ణా | (1,241) | 1.అనంతపురం (7,219) |
| | 2.కృష్ణా, ప్రకాశం | (6) | 2.నెల్లూరు | (1156) | 2.నెల్లూరు (5,272) |
| అల్పంగా ఉన్న జిల్లా | 1.శ్రీకాకుళం | (0) | 1.శ్రీకాకుళం | (0) | 1.శ్రీకాకుళం (0) |
| | 2.పశ్చిమగోదావరి, గుంటూరు, వైఎస్సార్ (2) | | 2.గుంటూరు | (29) | 2.వైఎస్సార్ కడప (90) |

✦ **2016 డిసెంబర్ నాటికి మొత్తం పరిశ్రమలు సంఖ్య 1867, పెట్టుబడి 86,893 కోట్లు, ఉపాధి 4.67 లక్షలు**

| | | | |
|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.తూర్పు గోదావరి (222) | 1.విశాఖపట్నం (17,883) | 1.విశాఖపట్నం (76,525) |
| | 2.గుంటూరు (209) | 2.తూర్పుగోదావరి (14,279) | 2.తూర్పుగోదావరి (51,093) |
| అల్పంగా ఉన్న జిల్లా | 1.వైఎస్సార్ (47) | 1.శ్రీకాకుళం (1,495) | 1.శ్రీకాకుళం (15,063) |
| | 2.విజయనగరం (66) | 2.పశ్చిమగోదావరి (2,123) | 2.వైఎస్సార్ కడప (17,449) |

**సూక్ష్మ, చిన్న & మధ్యతరహా పరిశ్రమలు**

✦ 2006 MSMED చట్టం ద్వారా పెట్టుబడుల పరిమితులను పెంచెను. గత 5 దశాబ్దాల నుండి MSME రంగము అధిక చలనాత్మక రంగంగా ఉండి GDP లో 8 శాతాన్ని మాన్యుఫ్యాక్చరింగ్ ఉత్పత్తిలో 45 శాతాన్ని , ఎగుమమతులలో 40 శాతాన్ని అందిస్తున్నవి.

✦ **వ్యవసాయం తర్వాత ఉపాధిలో అతిపెద్ద వాటా MSME రంగము** అందిస్తుంది. కాబట్టి దేశ ఆర్థిక సాంఘిక అభివృద్ధిలో MSME గణనీయంగా తోడ్పడుతుంది.

✦ ఆంధ్రప్రదేశ్‌లో MSME రంగము వివిధ రకాల ఉత్పత్తులు చేస్తుంది ఉదా: ఆహారము, మినరల్, ఖనిజాలు, భవన నిర్మాణ సామగ్రి, డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ మొదలైనవి. ఈ రంగము ఉపాధి కల్పనలో ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధిలో ఉత్ప్రేరకంగా గుర్తించబడెను.

✦ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015-20 MSME పాలసీని ప్రవేశపెట్టెను. సుస్థిర అభివృద్ధికి, ప్రపంచ వ్యాప్త పోటీని తట్టుకునేందుకు ఉద్దేశించబడినది. దీనిలో ప్రోత్సాహకాలు, అవస్థాపనా సదుపాయాల అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, మార్కెట్ మద్దతు, పాలనా సంస్కరణలు మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇచ్చెను.

✦ భారత ప్రభుత్వం ఎంటర్‌ప్రెన్యూర్ మెమోరాండం పార్ట్ 1 & 2 స్థానంలో **ఉద్యోగ ఆధార్ మెమోరాండంను (UAM)** ప్రవేశపెట్టెను. UAMను ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. సెల్ఫ్ డిక్లరేషన్ ప్రాతిపదికన ఎటువంటి సపోర్టింగ్ డాక్యుమెంట్‌లు లేకుండా దాఖలు చేయవచ్చు.

✦ 2016-17లో (2016 డిసెంబర్ నాటికి) 6,849 MSME ఏర్పాటు చేయబడ్డవి. ఇవి 2,542 కోట్లతో 89,128 మందికి ఉపాధిని అందించెను.

✦ **2015-16లో రాష్ట్రంలో MSME లు 7,657, పెట్టుబడులు 3,948 కోట్లు, ఉపాధి 1,00,521**

| | MSME (సంఖ్య) | MSME పెట్టుబడి (కోట్లలో) | MSMEఉపాధి(ఉద్యోగిత) |
|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.విశాఖపట్నం (1665) | 1.విశాఖపట్నం (1023) | 1.విశాఖపట్నం (31,000) |
| | 2.తూర్పుగోదావరి (1136) | 2.పశ్చిమగోదావరి (459) | 2.తూర్పు గోదావరి (11,000) |
| అల్పంగా గల జిల్లా | 1.వైఎస్సార్ కడప (131) | 1.కర్నూలు (76) | 1.వైఎస్సార్ (1,436) |

✦ **2016-17లో (2016 డిసెంబర్‌వరకు) సంఖ్య 6,849, పెట్టుబడి 2,542, ఉపాధి 89,128**

| | | | |
|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.గుంటూరు (1,056) | 1.విశాఖపట్నం (430) | 1.విశాఖపట్నం (20,800) |
| | 2.శ్రీకాకుళం (1,024) | 2.గుంటూరు (337) | 2.నెల్లూరు (12,000) |
| తక్కువగా గల జిల్లా | 1.వైఎస్సార్ కడప (91) | 1.వైఎస్సార్ (46) | 1. వైఎస్సార్ (710) |

✦ **2015-16, 2016-17లో (2016 డిసెంబర్ వరకు) కలిపి (పెట్టుబడి 6490 కోట్లు, ఉపాధి 189649)**

| | | | |
|---|---|---|---|
| అధికంగా గల జిల్లా | 1.విశాఖపట్నం | 1.విశాఖపట్నం (1454 కోట్లు) | 1.విశాఖపట్నం (51,900) |
| | 2.గుంటూరు | 2.గుంటూరు (664 కోట్లు) | 2.గుంటూరు (17,800) |
| తక్కువగా గల జిల్లా | 1.కడప | 1.వైఎస్సార్ (123 కోట్లు) | 1.వైఎస్సార్ (2146) |

**MSME Facilitation Council**

MSMED చట్టం 2016లో భాగంగా MSME లకు వచ్చే చెల్లింపుల **ఆలస్యాన్ని నివారించేందుకు,** MSMEల మధ్య **పోటీతత్వాన్ని పెంచేందుకు** రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలలో MSME Facilitation Council ను ఏర్పాటు చేసుకోవడానికి MSMED చట్టం 2006 వీలు కల్పిస్తుంది. ఇది Quasi Judicial Body

**PMEGP**

PMEGP అనేది సూక్ష్మ, చిన్న, మధ్యతరహా మంత్రిత్వ శాఖ నిధులు అందించే కేంద్ర ప్రభుత్వ రంగ పథకము. ఈ పథకాన్ని KVIB సహకారంతో KVIC మరియు DIC ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నది.

✦ DIC లు ఎవరికైతే వ్యాపారాన్ని లేదా పరిశ్రమలను మంజూరు చేస్తాయో వారికే బ్యాంక్‌లు సబ్సిడీపై రుణాలు ఇస్తాయి. దీనిలో SC లకు16.2%, ST లకు 6.6%, OBC లకు 27%, మైనారిటీలకు 5%, ఎక్స్ సర్వీస్‌మెన్‌కు 1%, అంగవైకల్యం గల వారికి 3%, మొత్తంమీద మహిళలకు 30% రిజర్వేషన్ కల్పిస్తారు.

**లక్ష్యాలు**

1. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వయం ఉపాధి ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించుట, చేతివృత్తిదారుల వేతన ఆర్జన సామర్థ్యాన్ని పెంచుట, గ్రామీణ పట్టణాలలో ఉపాధి వృద్ధిరేటుని పెంచుట.
2. స్వయం సహాయక బృందాలు కూడా దీని క్రింద సహాయం పొందవచ్చు. (ఇతర పథకాల క్రింద లబ్ధిపొందని వారు)
3. ఈ పథకంలోని ప్రాజెక్టు వ్యయంలో సాధారణ కేటగిరి వారు 10%, ప్రత్యేక కేటగిరివారు (SC/ ST/ OBC/ మైనారిటీ, మహిళలు, PHC మొదలైనవారు) 5% భరించాల్సి ఉంటుంది.
4. పట్టణాలలో సాధారణ కేటగిరికి 15%, గ్రామాల్లో 25% సబ్సిడీగా ఇస్తారు
5. ప్రత్యేక కేటగిరి వారికి పట్టణాల్లో 25%, గ్రామాల్లో 35% సబ్సిడీగా అందిస్తారు.
6. తీసుకున్న రుణాన్ని 3 నుంచి 7 సంవత్సరాల లోపు చెల్లించాలి.
7. 18 సంవత్సరాలు నిండినవారు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా వ్యాపారం చేపట్టవచ్చు.
8. పారిశ్రామిక రంగంలో 10 లక్షల పైబడిన, వ్యాపార రంగంలో 5 లక్షలపై బడిన ప్రాజెక్టు ప్రారంభించాలంటే కనీస విద్యార్హత 8వ తరగతి పాసయ్యి ఉండాలి.
9. పారిశ్రామిక రంగంలో ప్రాజెక్టు గరిష్ఠ వ్యయం 25 లక్షలు, వ్యాపార రంగంలో ప్రాజెక్టు గరిష్ఠ వ్యయం 10 లక్షలు

✦ 2015-16లో 9.24 కోట్లతో 302యూనిట్లు, 2016-17లో (2016 డిసెంబర్ వరకు) 10.66 కోట్లతో 288 యూనిట్లు ఏర్పాటు చేసెను.

**నూతన MSME విధానం 2015–20**

- 2015 జూలై నెలలో నూతన MSME విధానం 2015–20ని ప్రకటించెను. దీని క్రింద లభించే కోశపరమైన ప్రయోజనాలు వీటికి లభిస్తాయి.

| | | | |
|---|---|---|---|
| ఎ. | సూక్ష్మ చిన్న పరిశ్రమలు | ఇ. | MSME పార్కులు |
| బి. | మధ్యతరహా పరిశ్రమలు | ఎఫ్. | మార్కెటింగ్ సహకారం (Marketing Assistance) |
| సి. | సేవల రంగ పరిశ్రమలు | జి. | అవార్డులు గుర్తింపులు |
| డి. | స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు | హెచ్. | ఖాయిలా యూనిట్ల పునరుద్ధరణ |

**పారిశ్రామిక ప్రోత్సాహకాలు**

2015 ఏప్రిల్ 1 నుండి 2020 మార్చి 31 మధ్యలో నిర్వహించబడే పరిశ్రమలకు ఈ ప్రోత్సాహకాలు వర్తిస్తాయి.

i. Industrial Development Policy (IDP) 2015-20

ii. Automobile & Automobile Components Policy 2015-20

iii. Textile & Apparel Policy 2015-20

iv. Biotechnology Policy 2015-20

v. MSME Policy 2015-20

vi. Aerospace & Defence Manufacturing Policy 2015-20

**అర్హత**

- కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించబడని లేదా వాటా లేని పరిశ్రమ, సేవారంగ పరిశ్రమలు ఈ ప్రోత్సాహకాలను పొందవచ్చు.
- 2015 ఏప్రిల్ 1 నుండి 2020 మార్చి 31 లోపు స్థాపించబడి ఉత్పత్తిని ప్రారంభించిన పారిశ్రామిక ఎంటర్‌ప్రైజ్‌ని నూతన పారిశ్రామిక ఎంటర్‌ప్రైజ్‌గా భావిస్తారు.

**Mega Projects (మెగా ప్రాజెక్టులు):**

500 కోట్లు అంతకు మించి మూలధన పెట్టుబడితో ఏర్పాటుచేసిన లేదా 2000 అంతకు మించి పైగా వ్యక్తులకు ఉపాధిని అందించే పారిశ్రామిక ఎంటర్‌ప్రైజ్‌ను "మెగా ప్రాజెక్టు" అందురు.

**బయోటెక్నాలజీ పరిశ్రమ**

మూలధన పెట్టుబడి 50 కోట్లు అంత కంటే ఎక్కువగా ఉండి లేదా స్థానికంగా 200 మందికి ఉపాధిని కల్పించే ప్రాజెక్టు 'మెగా ప్రాజెక్టు'

**వస్త్ర పరిశ్రమ**

మూలధన పెట్టుబడి 125 కోట్లు అంతకంటే ఎక్కువ ఉండి లేదా 2000, అంతకంటే ఎక్కువ మందికి ఉపాధిని కల్పిస్తే దానిని 'మెగా పరిశ్రమ" హోదా ఇస్తారు.

**మెగా ఇంటిగ్రేటెడ్ ఆటోమొబైల్ ప్రాజెక్టు**

Engine Plant, Press Shop, Body Shop, Transmission line, Assembly line, Paint Shop మొదలగునవి సొంతంగా

గాని భాగస్వామ్యంతో గాని ఒక ప్రదేశంలో 1500 కోట్లు అంతకంటే ఎక్కువ పెట్టుబడితో స్థాపించబడితే మరియు రాబోయే 3 సంవత్సరాలలో 500 కోట్ల కనీస పెట్టుబడితో అనుషంగిక యూనిట్లు స్థాపించబడితే అలాంటి వాటిని "Mega Integrated Automobile Project" అందురు.

**MSME Cluster Development Programme**

సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఉత్పాదకత, పోటీతత్వం, సామర్థ్య నిర్మాణం పెంపొందించేందుకు భారత ప్రభుత్వం Cluter development విధానాన్ని కీలక వ్యూహంగా ఎంచుకున్నది. Cluster వల్ల అనేక సేవలు లభిస్తాయి. బ్యాంకుల పరపతి సదుపాయాలు తక్కువ ధరకి అందించుట వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గును.

**లక్ష్యాలు**

- సూక్ష్మ, చిన్న పరిశ్రమల సాంకేతిక పరిజ్ఞానము నైపుణ్యాలు, నాణ్యత, మార్కెట్ లభ్యత, మూలధన లభ్యత వంటి అంశాలు కల్పించుట ద్వారా ఈ పరిశ్రమల సుస్థిరతకు, వృద్ధికి సహకారాన్ని అందించుట.
- Cluster లో మౌళిక వసతుల కల్పన, కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు మొదలగునవి ఉంటాయి.

40 క్లస్టర్ల ప్రతిపాదనలు పరిగణనలో ఉన్నవి. వీటిలో 4 అవస్థాపనా సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు. కృష్ణా జిల్లా **విజయవాడలో "JRD టాటా ఇండస్ట్రీయల్ ఎస్టేట్" ఒకటి.** 4 కామన్ ఫెసిలిటీ సెంటర్లు కూడా ఉన్నవి.

**Industrial Infrastructure Scheme**

భౌతిక అవస్థాపనా సదుపాయాలు ఉన్న చోట చిన్న పరిశ్రమల క్లస్టర్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. ఈ పథకాన్ని ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో అమలుపరుస్తారు.

**ఈ పథకం యొక్క లక్షణాలు**

1. భౌతిక అవస్థాపనా సదుపాయాలు
2. ఇంధనము/ గ్యాస్ సరఫరాకు సౌకర్యాలు కల్పన, ఘన వ్యర్థాల తరలింపు సదుపాయం.
3. ఐసిటి వసతులు.
4. R & D అవస్థాపనా సదుపాయాలు
5. క్వాలిటీ సర్టిఫికేషన్ సెంటర్లు.
6. కామన్ ఫెసిలిటీస్ సెంటర్లు
7. అంతర్జాతీయ మార్కెటింగ్ అవస్థాపన సదుపాయాలు.
8. చిన్న పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం.

**2016 భాగస్వామ్య సదస్సు**

2016లో ప్రభుత్వం భాగస్వామ్య సదస్సును నిర్వహించింది. 4,67,577 కోట్ల విలువైన పెట్టుబడితో 9,58,896 మందికి ఉపాధిని కల్పించేందుకు 328 ప్రాజెక్టులు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ప్రాజెక్టులలో 115 ప్రాజెక్టులలో పారిశ్రామిక శాఖ ముఖ్యపాత్ర పోషించనున్నది. ఈ పెట్టుబడులలో కొన్ని ముఖ్యమైనవి బ్రిటానియా, ఫాక్స్‌కాన్, కోల్గేట్, పామోలివ్, హిందుస్తాన్ కోకో కోలా, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ భారత్ పోర్జ్ మొదలగునవి. వీనిలో ఎక్కువగా దృష్టి కేంద్రీకరించబడిన రంగాలు ఏరోస్పేస్ & రక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, ఫార్మాస్యూటికల్స్ మొదలగునవి.

### 2017 భాగస్వామ్య సదస్సు

భాగస్వామ్య సదస్సు 2017 జనవరి 27, 28 మధ్య విశాఖపట్నంలో నిర్వహించబడెను. 10,54,594 కోట్ల పెట్టుబడులు ప్రతిపాదనలతో 22,34,096 మందికి ఉపాధి కల్పించే సామర్థ్యంతో 665 అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగెను. ఇందులో 109 అవగాహన ఒప్పందాలు 1000 కోట్ల పైగా పెట్టుబడులు కలిగినవే.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు సంతకాలు చేసిన పెట్టుబడులలో కొన్ని ముఖ్యమైనవి

| | |
|---|---|
| ♦ IOCL, ONGC, అపోలో టైర్స్, విప్రో మొదలగునవి | పారిశ్రామిక శాఖతో |
| ♦ పతంజలి ఆయుర్వేద, పార్లె (Parle)లు | ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంతో |
| ♦ GMR, గామేశ (Gamesa) లు | ఎనర్జీ డిపార్టుమెంట్‌తో |
| ♦ BPCL, టోరెంట్ పవర్, టాటా పవర్ | "APCRDA" లతో |
| ♦ VIT, Amity, SRM యూనివర్శిటీ, IFMR University, Amrita University, ఎడిబన్ ఇంటర్నేషన్‌లు | ఉన్నత విద్యాశాఖతో |
| ♦ ఇమామి సిమెంట్, చెట్టినాడ్ సిమెంట్, శ్రీ సిమెంట్ | మైన్స్ & జియాలజీ శాఖతో |
| ♦ గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, షాహి ఎక్స్‌పోర్ట్స్ టెక్స్‌టైల్స్ | హ్యాండ్‌లూమ్ శాఖతో |
| ♦ పీపుల్ టెక్, కార్వీ, విటెక్ వెబ్, ఇండో అమెరికన్ సొసైటీలు | I.T. డిపార్టుమెంట్‌తో |
| ♦ Air BNB Home stays, Feed Back Group, BNR ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లు | పర్యాటక విభాగంతో |
| ♦ రాగ మయూరి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ | APTIDCO (ఆంధ్రప్రదేశ్, టౌన్‌షిప్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నవి. |

వీటిలో ముఖ్యమైన కేంద్రీకరించబడిన రంగాలు ఏరోస్పేస్ రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఫార్మాసూటికల్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ టూరిజం.

### పరిశ్రమల వార్షిక సర్వే

- 2017లో అధిక పెట్టుబడులు NHAI, Ministry of Petroleum and Natural Gas and Oil (ONGC, HPCL,GAIL) నుండి వచ్చినవి.

### NIMZ (National Investment and Manufacturing Zones)

2011లో జాతీయ మానుఫ్యాక్చరింగ్ విధానాన్ని భారత ప్రభుత్వం ప్రకటించింది. GDP లో మానుఫ్యాక్చరింగ్ వాటాను దశాబ్ద కాలంలో 25%కి పెంచాలని, 100 మిలియన్ల ఉపాధిని సృష్టించాలని లక్ష్యంతో దీనిని ప్రకటించెను. దీని ప్రకారం మౌలిక వసతులు క్లీన్ & ఎనర్జీ ఎఫీషియెంట్ టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధి ఏర్పాట్లు మొదలగు వాటితో NIMZ లను సమీకృతం చేసి పారిశ్రామిక టౌన్‌షిప్‌లుగా అభివృద్ధి చేసెను.

**చిత్తూరు, ప్రకాశం జిల్లాలో** NIMZల అభివృద్ధికి రాష్ట్రం ప్రతిపాదించెను. ఇప్పటికే భారత ప్రభుత్వం వీటిని సూత్రప్రాయంగా అంగీకరించెను. ప్రకాశంలో NIMZ ఏర్పాటుకు APIIC అనుమతి పొందినది. ప్రకాశంలో APIIC భూములను సేకరించింది. చిత్తూరులో NIMZ కి భారత ప్రభుత్వం నుండి తుది అనుమతి రావాల్సి ఉంది.

### చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (CBIC)

- భారత ప్రభుత్వం మెగా అవస్థాపన కార్యక్రమాలలో CBIC ఒకటి. ఇది రాష్ట్రం గుండా పోతుంది.

- GDPలో మాన్యుఫ్యాక్చరింగ్ వాటాను పెంచుట, స్మార్ట్ సిటీని అభివృద్ధి చేయుట, ప్రపంచ శ్రేణి మౌలిక వసతుల కల్పన, సౌకర్యవంతమైన ప్రజా రవాణాను ఏర్పాటుచేయుట దీని లక్ష్యం.
- దీనిలో కేంద్రీకరించబడిన రంగాలు మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్స్, అగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్, మెటల్స్, మెటలర్జికల్ ఉత్పత్తులు, బయోటెక్ మరియు సేవా రంగాలు
- CBICకి JICA (Japan International Cooperation Agency) సహాయం చేసేందుకు ఒప్పుకున్నది. పారిశ్రామిక విధానం మరియు ప్రోత్సాహక శాఖ (DIPP), JICA తమ కన్సల్టెంట్లు (Nippon Koei Ltd, PWC) ద్వారా సమగ్ర సమీకృత మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేసెను.
- CBIC మూడు పారిశ్రామిక సామర్థ్యం కలిగిన ప్రాంతాలను గుర్తించింది.
  1. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం
  2. చిత్తూరు జిల్లా కలికిరి
  3. అనంతపురం జిల్లా హిందూపూర్
- CBIC ప్రాజెక్టు కింద మొదటి దశలో **ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకలో** ఒక్కొక్క నోడ్‌ని గుర్తించెను. A.P. లో మొదటి దశ క్రింద **కృష్ణపట్నం నోడ్‌ని** గుర్తించెను. కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ అనేది కృష్ణపట్నం ఓడరేవుకి దక్షిణదిశలో ఉన్నది. (సుమారు 12,000 హెక్టార్లు). ఈ నోడ్‌ని 13,716 కోట్లతో 25 సంవత్సరాలలో 3 దశలుగా అభివృద్ధి చేయనున్నారు.
- కృష్ణపట్నం నోడ్‌ని NIMZ గా పరిగణించి స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉంది. 2015 ఆగస్టు 1న CBIC మాస్టర్‌ప్లాన్‌ను తయారుచేసి న్యూఢిల్లీలో DIPP కి సమర్పించెను. CBIC ప్రాంతంలో అడ్డంకులు తొలగించుటకు వివిధ రంగాలలో **26 ప్రాధాన్యత ప్రాజెక్టులను** గుర్తించెను. ఇందులో 2 ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా రంగానికి చెందినవి. వీటికోసం రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ నుండి మంజూరు కొరకు ఎదురుచూస్తున్నారు.
- చిత్తూరు–రేణిగుంట వరకు NH-18A ని 4 లేన్లుగా మార్చుట, రేణిగుంట నుండి నాయుడుపేట గల NH-61 ( ప్రస్తుతం NH-71) 4 లేన్లుగా మారుస్తున్నారు.
- NH-4 లో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుండి చిత్తూరు మీదుగా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు సరిహద్దు వరకు 4 లేన్లుగా మారుస్తున్నారు. CBIC 11 అదనపు ప్రాజెక్టు Aలో 2 ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఉన్నవి.

  1) చిత్తూరు తాగునీటి సరఫరా (అమలు చేసే ఏజెన్సీ - INCAP Infrastructure Corporation of Andhra Pradesh)

  2) కృష్ణపట్నానికి ఆరు లైన్ల రహదారి (దీనిని అమలు చేసేది రాష్ట్ర ప్రభుత్వము).
- CBIC 8 అదనపు ప్రాజెక్టు Bలో రెండు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి.

  (1) Sewage Recycle and Industrial Waste Water Recycle in Andhra Pradesh (దీనిని అమలు చేసేది APIIC)

  (2) Power Plant /Transmission Project in Andhra Pradesh (దీనిని అమలు చేసేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)
- భారతప్రభుత్వం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం కలిపి జాయింట్ వెంచర్‌గా ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) ను ఏర్పాటుచేసెను. ఈ SPV ప్రతి నోడ్ అమలుకు కృషి చేయును. దీనికి అయ్యే ఖర్చులో 60–65% ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్య ప్రాతిపదికన మిగిలిన ప్రాజెక్టు వ్యయం ప్రభుత్వ సహకారంతో నిర్వహించబడును.

- భారత ప్రభుత్వం CBIC ప్రాజెక్టుకి సాంకేతిక సలహాదారుడిగా **DMIC DC ని** ప్రకటించెను.
- APIIC మరియు DMICDC లు సంయుక్తంగా State Support Agreement (SSA) మరియు Stake Holders Agreement (SHA) లను సిద్ధం చేసి సంతకం చేసెను. SHA నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం 5000 కోట్లు ఈక్విటీ వాటాగా ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటాగా భూమిని అందిస్తుంది.

**వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC)**

- Planned East Economic Corridor లో VCIC కీలకమైనది. భారతదేశ మొదటి కోస్టల్ కారిడార్ VCIC. శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం నుండి తమిళనాడులోని చెన్నై వరకు విస్తరించి ఉంది. 1,10,000 చదరపు కిలోమీటర్ల (దేశ విస్తీర్ణంలో 3.5%) విస్తీర్ణంలో ఇది తన ప్రభావాన్ని చూపిస్తుంది. లక్ష కోట్లు పెట్టుబడిని ఆకర్షించి 110 లక్షల మందికి ఉపాధిని అందించగలదని అంచనా.
- దేశ GDP లో 5% వాటాని కలిగి ఈ కారిడార్ ప్రాంతంలో GDP ని 6 రెట్లు పెంచే సామర్థ్యం కలిగి ఉంది.
- ఈ కారిడార్ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్, రసాయనాలు మరియు పెట్రోలియం, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాసూటికల్స్, ఆటోమొబైల్స్ మొదలగునవి. కేంద్రీకరించబడ్డ పరిశ్రమలు.
- తూర్పు ఆగ్నేసియా ఉత్పత్తి నెట్‌వర్కులను సమీకృతం చేయడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. దక్షిణ మరియు ఆగ్నేసియాల మధ్య కనెక్టవిటీని పెంచుటకు ఇది ఉపయోగపడుతుంది.

**VCIC లక్ష్యాలు**

- రాష్ట్ర మరియు జాతీయ ఉత్పత్తిలో మాన్యుఫ్యాక్చరింగ్ వాటాను పెంచుట.
- నియత (Formal) రంగంలో ఉపాధి అవకాశాలు పెంచుట.
- శ్రామిక ఉత్పాదకతను, వేతనాలు పెంచుట.
- SME లను ప్రోత్సహించుట.
- భారతదేశం, VCIC ప్రాంతాలను ప్రపంచ ఉత్పత్తి నెట్‌వర్కులతో ప్రత్యేకించి తూర్పు, ఆగ్నేయాసియాలతో సమీకృతం చేయుట.
- ఒక ఆర్థిక కారిడార్ మూడు అనుబంధ అంశాలను కలిగి ఉంటుంది.
  1. వర్తకం & రవాణా కారిడార్.
  2. ప్రపంచ వ్యాపారానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేసే క్లస్టర్.
  3. కారిడార్ వెంబడి పట్టణ కేంద్రాలు.
- VCIC కారిడార్ యొక్క పొడవైన తీర రేఖ మరియు వ్యూహాత్మక ప్రదేశాలలో ఉన్న ఓడరేవులు ప్రపంచ ఉత్పత్తి నెట్‌వర్కులతో అనుసంధానం చేయుటకు అంతర్జాతీయ సింహద్వారాలను సృష్టించనున్నది.
- VCIC నాలుగు నోడ్ సెంటర్లను అభివృద్ధి చేయనున్నది.
  1. విశాఖపట్నం నోడ్
  2. కాకినాడ నోడ్
  3. గన్నవరం – కంకిపాడు నోడ్
  4. ఏర్పేడు – శ్రీకాళహస్తి నోడ్
- అనుకున్న ఫలితాలను సాధించేందుకు టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్స్, మెటలర్జీ, కెమికల్స్ & పెట్రో కెమికల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాసూటికల్స్ మొదలగువాటిని కీలక రంగాలుగా ఎంచుకొనెను.

- ఎ.పి. ప్రభుత్వంతో పాటు **ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్** VCIC Development Programme లో పాలుపంచుకుంటుంది.
- VCIC విధాన సంస్కరణలకు, మౌళిక వసతుల ప్రాజెక్టులకు రుణం లభిస్తుంది. విధాన సంస్కరణలకు రుణం బడ్జెట్ మద్దతు ద్వారా లభిస్తుంది.
- ఈ ప్రాజెక్టుకు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ 625 మిలియన్ల డాలర్లు **(74.40%),** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 215 మిలియన్ల డాలర్లు **(25.60%)** నిష్పత్తిలో నిధులు అందించనున్నారు.

**అభివృద్ధి కార్యక్రమంలో పురోగతి**

- భారత ప్రభుత్వానికి చెందిన పారిశ్రామిక విధాన ప్రోత్సాహక శాఖ పేర్కొన్న విధంగా రాష్ట్ర ప్రభుత్వము మూడు డాక్యుమెంట్లు సిద్ధం చేస్తుంది.

1. Conceptual Development Plan.
2. Regional Perspective Plan
3. Master Plan

- VCIC కి పైరెండు ప్రణాళికలు తయారుచేసేందుకు ADB, PwC (Price water house coopers private limited)ని నియమించెను. 2016లో PwC Regional perspective Draft ని రాష్ట్ర ప్రభుత్వానికి, ADB కి సమర్పించెను.
- 2016 జనవరిలో VCIC యొక్క నాలుగు నోడ్‌లకు మాస్టర్ ప్లాన్ తయారుచేసేందుకు Consortium of Jurong Consultants & KPMG లను నియమించెను.
- ADB, పారిశ్రామిక విధాన ప్రోత్సాహక శాఖ Pw C ని సమగ్ర సమీకృత మాస్టర్‌ప్లాన్‌ని తయారు చేసేందుకు కన్సల్టెంట్‌గా నియమించెను.

| Node | Cluster | District |
|---|---|---|
| 1. విశాఖపట్నం (మొదటిదశ) | పైడిభీమవరం | శ్రీకాకుళం |
| | అచ్యుతాపురం<br>నక్కపల్లి<br>భీమునిపట్నం | విశాఖపట్నం |
| 2. కాకినాడ | కాకినాడ | తూర్పుగోదావరి |
| 3. శ్రీకాళహస్తి– ఏర్పేడు (మొదటి దశ) | శ్రీకాళహస్తి-ఏర్పేడు<br>శ్రీ సిటీ | చిత్తూరు |
| 4. గన్నవరం –కంకిపాడు | గన్నవరం<br>కంకిపాడు | కృష్ణా |

- నాలుగు నోడ్‌లలో విశాఖపట్నం, శ్రీకాళహస్తి – ఏర్పేడు నోడ్‌లకు మొదటి దశలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.
- కాన్సెప్టువల్ డెవలప్‌మెంట్ ప్రణాళిక ద్వారా ఆసియా అభివృద్ధి బ్యాంకు అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు ప్రణాలిక రూపొందించడం జరిగింది.

**పారిశ్రామిక అవస్థాపనా సదుపాయాలు (Industrial Infrastructure)**

తూర్పుతీరంలో 974 కిలోమీటర్ల పొడవు గల తీరరేఖను రాష్ట్రం కలిగి ఉంది. కాబట్టి ఓడ రేవుల ఆధారిత అవస్థాపన సదుపాయాల అభివృద్ధితో పాటు విస్తారమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికను తయారుచేస్తుంది. దీనివలన రాష్ట్రాన్ని Logistics & Cargo Hub గా రూపొందించడానికి అవకాశం ఉంది.

- రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా కొత్త పోర్టులను ఏర్పాటు చేయడంతో పాటు ఉన్న మైనర్ ఓడరేవులను ఆధునీకరించుట, కోస్టల్ కారిడార్ వెంబడి పోర్టు ఆధారిత పరిశ్రమలు అభివృద్ధి చేయుట వంటి చర్యలు చేపడుతుంది.
- తక్కువ నియంత్రణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆకర్షణీయమైన కోశ ప్యాకేజీతో, నాణ్యమైన అవస్థాపనా సదుపాయాలతో, సెజ్‌లను ఎగుమతి, దిగుమతి విధానం (2000)లో ప్రకటించెను. సెజ్‌లు ఆర్థిక వృద్ధికి ఇంజన్‌గా పనిచేయును సెజ్‌లకు సుంకాలు మినహాయింపు ఉంటుంది. మరొక రకంగా చెప్పాలంటే సుంకాలు, టారిఫ్‌లు విషయంలో సెజ్‌లను విదేశీ భౌగోళిక ప్రాంతంగా గుర్తిస్తారు.

**సెజ్ లక్ష్యాలు**

- అదనపు ఆర్థిక కార్యకలాపాలను సృష్టించుట
- వస్తు సేవల ఎగుమతులను ప్రోత్సహించుట
- దేశ, విదేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించుట
- ఉపాధి అవకాశాలు సృష్టించుట
- అవస్థాపన సదుపాయాల అభివృద్ధి

**Initiatives**

- రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పారిశ్రామిక అభివృద్ధిని పెంచేందుకు రాష్ట్ర సాంఘిక, ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేందుకు సెజ్ భావనను ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం ప్రయతిస్తుంది.
- రాష్ట్రంలో సెజ్‌ల ఏర్పాటు, నిర్వహణ సుస్థిరత్వం కొరకు ఒక సెజ్ పాలసీని రూపొదించాలని ప్రభుత్వం భావిస్తుంది.
- ప్రోత్సాహకాలు, రాయితీలతో ఒక సెజ్ పాలసీని ప్రకటించిన మొట్ట **మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**
- 3500 ఎకరాల విస్తీర్ణంలో విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలిని అమోదించెను.

**2016 డిసెంబర్ నాటికి సెజ్‌ల నిర్వహణ**

| వర్ణన | సెజ్‌ల సంఖ్య | పెట్టుబడి (FDIలతో సహా) కోట్ల రూపాయలలో | ఉపాధి కల్పన | 2016– డిసెంబర్ 31 నాటికి 2015–16 సం.కి సెజ్‌ల నుంచి ఎగుమతులు |
|---|---|---|---|---|
| APIIC | 6 | 3,415.67 | 13,908 | 2,057.40 |
| APIIC JV | 3 | 3,944.81 | 5,646 | 793.30 |
| APIIC(Assisted) | 5 | 8,100.11 | 34,665 | 2,517.04 |
| Private Developers | 8 | 4,828.79 | 13,916 | 4,459.00 |
| VSEZ | 1 | 1,239.96 | 4,647 | 972.17 |
| మొత్తం | 23 | 21,529.34 | 72,782 | 10,798.92 |

- 23 సెజ్‌లలో 4 IT/ITES Sezలు, 6 బహుళ ఉత్పత్తి సెజ్‌లు, 4 ఫార్మాస్యూటికల్ సెజ్‌లు, 2 టెక్స్‌టైల్, 2 అపెరల్ సెజ్‌లు, 1 బయోటెక్, 1 కాగితాధార, 1 భవన నిర్మాణ ఉత్పత్తులు 1 తోలు రంగ, 1 అల్యూమినియం, 1 ఆహార ప్రక్రియ సెజ్‌లు కలవు.
- జిల్లాల వారీగా సెజ్‌లను పరిశీలిస్తే అత్యధిక సెజ్‌లు గల జిల్లా **విశాఖపట్నం (10),** 2వది నెల్లూరు(5), 3వది తూర్పు గోదావరి (3), శ్రీకాకుళం, కృష్ణా, అనంతపురం, ప్రకాశం, చిత్తూరు జిల్లాలో ఒక్కొక్కటి కలవు.
- 2016 మార్చి 31 నాటికి మొత్తం సెజ్‌లు కల్పించే ఉపాధి 72,782 వీనిలో అత్యధిక ఉపాధిని అందించేది **విశాఖపట్నం** (49,907), రెండవది నెల్లూరు (11,150)
- రాష్ట్రంలో సెజ్‌లు చేసిన ఉత్పత్తి విలువ 13,763 కోట్లు. దీనిలో 9,559 కోట్లు ఉత్పత్తి **విశాఖపట్నంలోనే** జరుగుతుంది. రెండవ అత్యధిక ఉత్పత్తి నెల్లూరు
- సెజ్‌లలో FDI లతో సహా పెట్టుబడి 21,529 కోట్లు. దీనిలో అత్యధిక పెట్టుబడి **విశాఖపట్నం** (16,304) రెండవది చిత్తూరు (1,738)
- సెజ్‌ల ఎగుమతి విలువ 10,798 కోట్లు, దీనితో అత్యధిక ఎగుమతులు **విశాఖపట్నం జిల్లా** నుంచి జరుగుతుంది. 7,008 కోట్లు, రెండవది నెల్లూరు
- సెజ్‌ల దిగుమతులు 12,754 కోట్లు దీనిలో అత్యధిక దిగుమతులు విశాఖపట్నం నుండి జరుగుతుంది. (8,795) రెండవది చిత్తూరు

**AP GIC (AP Gas Infrastructure Corporation)**

AP GIC అనేది APIIC మరియు APGENCO ల జాయింట్ వెంచర్ 51:49 నిష్పత్తిలో నిధులు అందించబడినవి. 2009 సెప్టెంబర్ 2న AP GIC కంపెనీ చట్టం క్రింద ఏర్పడినది

**రెండు ప్రధాన లక్ష్యాలు**

1. KG Basin లో వెలికి తీయడం, ఉత్పత్తి చేయడం
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తయారుచేయుట

- New Exploration Licensing Policy (NELP) VIII ప్రకారం AP GIC KG Basin లో 4 బ్లాకులు పొందినది. ఈ 4 బ్లాకులలో AP GIC 10% ఈక్విటిని కలిగి ఉంది. ఈ నాలుగింటిలో 3 Shallow Water Blocks. వీటిని ONGC సహకారంతో నిర్వహిస్తున్నారు. మిగిలిన 1 Deep Water Block దీన్ని British India సహకారంతో నిర్వహిస్తున్నారు.

**A.P. Gas Distribution Corporation Ltd (AP GDC)**

AP GDC అనేది APGIC, GAIL ల జాయింట్ వెంచర్. APGDC అనేది ట్రంక్ పైప్‌లైన్లు, రీజనల్ గ్రిడ్లు, CNG, LNG ల దిగుమతులు, రీగ్యాసిఫికేషన్ వంటి కార్యకలాపాలలో పాల్గొంటుంది.

- APGDC వారు కాకినాడలోని Deep Water Port వద్ద ఇంగ్లాండుకు చెందిన M/s. GDFSuez LNG UK Limited, Suez Companyతో కలిపి ఒక FSRU (Floating Storage and Re-gesification unit) ప్రాజెక్టును చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 5,000 కోట్లు 2014 జూలై 19న ప్రతిపాదిత స్పెషల్ పర్పస్ వెహికల్‌లో 26% వాటాతో M/s. Shell కంపెనీ చేరేందుకు ఆదేశాలు జారీ చేసెను. రాష్ట్రంలో గ్యాస్ కొరత సమస్యను పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయవలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చడమైనది.

## గంగవరం పోర్టు వద్ద పెట్రోనెట్ LNG సౌకర్యం

గంగవరం పోర్టు వద్ద Petro net LNG Ltd మరియు గంగవరం పోర్టు లిమిటెడ్, ఇతర పార్టీలు ఈక్విటీ వాటాలతో జాయింట్ వెంచర్‌గా LNG (Liquid Natural Gas) Terminal ను ఏర్పాటుచేయాలని నిర్ణయించెను. దీని అంచనా వ్యయం 4,500 కోట్లు, టెర్మినల్ స్థాపనకు 2014లో ఆదేశాలు జారీ అయ్యెను. భారత ప్రభుత్వం నుండి, పెట్రోనెట్ LNG Ltd

నుండి అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు లభించినవి. కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు పైప్‌లైన్ కనెక్టివిటీ కొరకు APGDC తో కరస్పాండెన్స్ జరుగుతున్నది.

**IIP (Index of Industrial Production)**

- దీనిని రాష్ట్ర ఆర్థిక గణాంక డైరెక్టరేట్ (DES) తయారు చేస్తుంది.
- పారిశ్రామిక వృద్ధిని కొలిచేందుకు IIP ని ఒక కొలమానంగా ఉపయోగిస్తారు. ఒక నిర్దిష్ట కాలంలో అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే పారిశ్రామిక భౌతిక ఉత్పత్తిలో వచ్చే సాపేక్ష మార్పును ఈ సూచీ తెలియజేస్తుంది.
- మైనింగ్ క్వారీయింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, విద్యుత్‌కు సంబంధించి నెలవారీ సమాచారాన్ని సేకరించి దీనిని అంచనా వేస్తారు. దీని ప్రధాన ఉద్దేశ్యం GSDP లో పారిశ్రామిక రంగ వాటాను అంచనా వేయుట.
- IIP ని 2004-05 ఆధార సం. ఆధారంగా, రెండంకెల స్థాయిలో 22 పారిశ్రామిక వర్గీకరణల ఆధారంగా గణిస్తారు.
- దీనిని నెలవారీ ప్రాతిపదికన (Monthly base) గణిస్తారు.
- 2015 ఏప్రిల్ నుండి 2016 అక్టోబర్ వరకు మైనింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ విద్యుత్ రంగాల వృద్ధిరేట్లు వరుసగా 20.4, 6.9, 12.0
- IIP ను 22 పారిశ్రామిక వర్గీకరణల ఆధారంగా గణిస్తారు. IIP గణనలో ఈ 22 రకాల పరిశ్రమలలో అత్యధిక భారితము **Basic Metals (151.7)** 2వ అధిక భారితము ఫుడ్ ప్రొడక్టు అండ్ బెవరేజెస్ (103.8)
- **IIP గణనలో వివిధ అంశాల భారితము**

| | | భారము | 2014-15 | 2015-16 | 2016 April-Oct. |
|---|---|---|---|---|---|
| 1. | మైనింగ్ & క్వారీయింగ్ | 212 | 492.9 | 678.7 | 466.1 |
| 2. | మాన్యుఫ్యాక్చరింగ్ | 631 | 142.8 | 152.8 | 160.4 |
| 3. | విద్యుత్‌చ్ఛక్తి | 157 | 176.2 | 183.0 | 202.9 |
| 4. | సాధారణ సూచీ | 1000 | 222.2 | **270.1** | 231.9 |

- 2016 ఏప్రిల్-అక్టోబర్ మధ్య IIP సాధారణ సూచీ (231.9) ముందు సంవత్సరం ఇదే కాలానికి (207.3)
- 2015-16లో IIP సాధారణ సూచీ 270.1

**పరిశ్రమల వార్షిక సర్వే**

- రాష్ట్రంలో పారిశ్రామిక గణాంకాలకు పరిశ్రమల వార్షిక సర్వే (Annual Survey of Industries) ముఖ్యమైన ఆధారం. సంఘటిత మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో వృద్ధి, కూర్పు నిర్మాణం మొదలగు వాటిలో వచ్చే మార్పులను మదింపు చేసి, గణించేందుకు పరిశ్రమల వార్షిక సర్వే పారిశ్రామిక గణాంక సమాచారాన్ని అందిస్తుంది.
- ఫ్యాక్టరీల చట్టం 1948లోని సెక్షన్ 2ఎం(I)(విద్యుత్ వసతి కలిగి 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు ఉన్న ఫ్యాక్టరీలు) మరియు సెక్షన్ 2ఎం(II) (విద్యుత్ వసతి లేకుండా 20 మంది లేదా అంతకంటే ఎక్కువ కార్మికులు ఉన్న ఫ్యాక్టరీలు) క్రింద నమోదయిన సంఘటిత రంగంలోని మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, బీడీ మరియు సిగార్ (ఉపాధి పరిస్థితి) చట్టం, 1966 కింద నమోదైన యూనిట్ల నుండి సంవత్సరానికి ఒకసారి డేటాను సేకరించడం జరుగతుంది.

**పరిశ్రమల వార్షిక సర్వే ప్రధాన ఉద్దేశాలు**

1. రాష్ట్ర ఆదాయానికి మొత్తం మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలతో పాటు ఒక్కొక్క పరిశ్రమ అందించిన వాటాను అంచనా వేయడం.
2. ఒక్కొక్క పరిశ్రమ యొక్క నిర్మాణాన్ని క్రమానుగతంగా అధ్యయనం చేయడం

3. రాష్ట్రంలో పరిశ్రమలను ప్రభావితం చేసే పలు రకాల కారకాలను విశ్లేషించడం.

4. విధాన రూపకల్పనకు అవసరమైన సమగ్ర, వాస్తవిక, క్రమానుగత ప్రాతిపదికను అందించడం.

- వార్షిక సర్వేలో 16 ప్రధాన లక్షణాలు గణిస్తారు.

**పరిశ్రమల వార్షిక సర్వే 2013-14**

- 2012-13లో 12,503 ఫ్యాక్టరీలు ఉండగా 2013-14లో 12,941కు పెరిగాయి. (అంటే వృద్ధి 3.50%).
- రాష్ట్రంలోని ఫ్యాక్టరీలు 2013-14 చివరినాటికి 5.22 లక్షల మంది వ్యక్తులకు ఉపాధి కల్పించాయి (వృద్ధి 3.66%).
- 2012-13తో పోల్చుకుంటే 2013-14లో గ్రాస్‌వాల్యూ యాడెడ్ (జీవీఏ) 13.48%, నెట్ వాల్యూ 21.81% తగ్గింది.

**రాష్ట్ర స్థాయి ప్రభుత్వ రంగ సంస్థలు(State Level Public Enterprises)**

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 44 రాష్ట్రస్థాయి ప్రభుత్వ రంగ సంస్థలు (State Level Public Enterprises (SLPEs)) ఉన్నాయి. 2013-14లో వాటి పనితీరు ఈ విధంగా ఉంది.

**మూలధనం**

- 44 రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టిన మూలధనం రూ.51,683.69 కోట్లు.
- అధిక మూలధనం గల రాష్ట్రస్థాయి ప్రభుత్వ రంగ సంస్థలు: మొదటి 5 వరసగా

1. AP GENCO 2. APS RTC 3. AP TRANSCO 4. AP SPDCL 5. AP SFC

- మొదటి ఐదు స్థానాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో మూలధనం మొత్తం 44 సంస్థల్లో 83.15% కలదు.

**టర్నోవర్**

- మొత్తం 44 ప్రభుత్వ రంగ సంస్థలు సాధించిన మొత్తం టర్నోవర్ రూ.47,475,15 కోట్లు ఉంటుంది.
- టర్నోవర్ సాధనలో మొదటి ఐదు స్థానాల్లో ఉన్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ రంగ సంస్థలు

1. AP GENCO 2. APS RTC 3. AP SPDCL 4. AP EPDCL 5. AP SHCL

- మొత్తం 44 సంస్థలు సాధించిన టర్నోవర్‌లో మొదటి ఐదు స్థానాల్లో ఉన్న సంస్థలు సాధించిన టర్నోవర్ 83.38% ఉంది.

**లాభం**

- మొత్తం 44 రాష్ట్రస్థాయి ప్రభుత్వ రంగ సంస్థలకు గాను 2013-14లో 22 సంస్థలు లాభాలు గడించాయి. వీటి మొత్తం లాభం రూ.2098.66 కోట్లు. మొదటి ఐదు స్థానాల్లో సంస్థల లాభం రూ.1798.32 కోట్లు. ఇది మొత్తం 22 సంస్థలు సాధించిన లాభాలలో 85.70%
- లాభాల సాధనలో మొదటి ఐదు స్థానాల్లో ఉన్న సంస్థలు

1. AP SHCL : రూ.655.88 కోట్లు
2. AP GENCO : రూ.555.76 కోట్లు
3. AP MDC : రూ.287.06 కోట్లు
4. AP FDC : రూ.176.80 కోట్లు
5. AP SWC : రూ.122.82 కోట్లు

**గనులు మరియు జియాలజీ**

- ఆంధ్రప్రదేశ్ ప్రధాన రాబడి వనరుల్లో ఖనిజాలు & వ్యవసాయం ఒకటి. రాష్ట్ర ఆర్థిక వృద్ధిలో ఖనిజాలు ప్రధాన వాటా కలిగి ఉన్నాయి. పలు రకాల శిలలు & ఖనిజాలకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ **రత్నగర్భగా** పిలవబడుతోంది.

- రాష్ట్రంలో ముడి చమురు, సహజ వాయువు, బెరైటీస్, బాక్సైట్, హెవీ మినరల్ బీచ్ శాండ్, మాంగనీసు, సున్నపురాయి, డోలమైట్, క్వార్జ్, ఫెల్డ్‌స్పర్, రత్నాలు, Ball Clay, లేటరైట్, ముడి ఇనుము, బంగారం & వజ్రాలు, మైకా, ఆస్‌బెస్టాస్, యురేనియం, సీసం, జింక్, స్టియాటైట్, గ్రాఫైట్, జేగురుమట్టి, నల్ల & రంగుల గ్రానైట్లు, సున్నపురాయి శ్లాబులు, మార్బులు, రోడ్‌మెటల్/భవన నిర్మాణ రాళ్లు, గ్రావెల్/మట్టి మొదలగు ఖనిజాలు ఉన్నవి.

**ఖనిజ వనరులు**

- గుంటూరు జిల్లాలోని **అగ్నిగుండాల, బండ్లమోట్టు** ప్రాంతాలు రాగి, జింకు, వెండి లోహాలకు ప్రసిద్ధి.
- గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని క్షార మరియు అల్ట్రా బేసిక్ శిలా రూపాల్లో నెఫిలైన్ సియానైట్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి.
- వైఎస్సార్ జిల్లా **తుమ్మలపల్లిలో** యురేనియం నిక్షేపాలు పెద్ద ఎత్తున ఉన్నవి. భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ ప్రభుత్వ రంగ సంస్థ అయిన యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఇప్పటికే వనరుల తవ్వకాన్ని ప్రారంభించింది.
- అనంతపురం జిల్లాలోని **బళ్లారి రిజర్వు అటవీ పరిధిలో** ముడి ఇనుము నిక్షేపాలు పెద్ద ఎత్తున ఉన్నవి.
- ప్రకాశం, కృష్ణా, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో తక్కువ గ్రేడ్ ముడి ఇనుము నిక్షేపాలు ఉన్నవి.
- రాష్ట్రంలో ప్రత్యేకంగా కొన్ని గ్రానైట్ రకాలు కలవు.

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రకాశం | : | చీమకుర్తి, బ్లాక్ గెలాక్సీ, ఓషన్ బ్లూ, బ్లాక్ పెరల్ |
| 2. | శ్రీకాకుళం | : | శ్రీకాకుళం బ్లూ |
| 3. | విజయనగరం | : | విజయనగరం గ్రీన్ |
| 4. | విశాఖపట్నం | : | రివర్‌వైట్, కాశ్మీర్ వైట్, మూన్‌వైట్ |
| 5. | తూర్పుగోదావరి జిల్లా | : | ఎల్లో గ్రానైట్ |
| 6. | గుంటూరు | : | సిల్వర్ పెరల్, కాపర్ గ్రీన్, ఇండియన్ లాబ్రాడర్ |
| 7. | చిత్తూరు | : | విస్కాన్ వైట్, టైగర్ బ్లాక్, కుప్పం గ్రీన్ |
| 8. | కడప | : | పిస్తా గ్రీన్ |
| 9. | అనంతపురం | : | చిల్లీ రెడ్ |
| 10. | కర్నూలు | : | చాక్లెట్ బ్రౌన్ |

**గనులు & జియాలజీ శాఖ కార్యకలాపాలు**

- ఖనిజ రాయితీల దరఖాస్తులను పరిశీలించడం, చిన్న ఖనిజాలకు సంబంధించిన లీజులను మంజూరు చేయడం, అక్రమ మైనింగ్, ఖనిజాల అక్రమ రవాణాను అరికట్టడం, నిఘా ఉంచడం, ఖనిజ ఉత్పత్తిని పర్యవేక్షించడం, ఖనిజాల ప్రాంతాలను సర్వే చేయడం, గుర్తించడం, ఖనిజాల ఆదాయాన్ని సేకరించడం, ఖనిజాల సమాచారాన్ని వెల్లడించడం గనులు మరియు జియాలజీ శాఖ ముఖ్య విధులు.

**లీజులు & మైనింగ్**

- సున్నపురాయి, బెరైటీస్, సహజవాయువుల మైనింగ్ భారీతరహా యాంత్రీకరణ రంగం కిందకు వస్తే, గ్రానైట్, డోలోమైట్, క్వార్జ్, ఫెల్డ్‌స్పర్ మొదలగు వాటి మైనింగ్ సెమీ మెకనైజ్డ్ మధ్యతరహా రంగం క్రిందకు, ఇతర ఖనిజాలు సెమి మెకనైజ్డ్ చిన్న తరహా రంగం కిందకు వస్తాయి.
- సుమారు 90 శాతం గనులు చిన్న తరహా రంగం కిందకు, మిగిలిన 10% గనులు మధ్య తరహా , భారీ తరహా రంగాల కిందకు వస్తాయి.
- మైనింగ్ రంగం వృద్ధి చోదకాల్లో ఒకటిగా గుర్తించబడింది.

**రాబడి**

- 2015-16లో రాష్ట్ర ఖనిజ మరియు మైనింగ్ రంగం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ. 1496.05 కోట్ల రాబడి సమకూరింది. 2015-16లో ఖనిజాల ద్వారా ఎక్కువ రాబడి లభించిన జిల్లా కడప (285 కోట్లు), 2వది ప్రకాశం (176), తక్కువ రాబడి లభించిన జిల్లా విజయనగరం (23), పశ్చిమగోదావరి (25 కోట్లు)
- 2016-17లో 2016 అక్టోబర్ వరకు రూ. 859.67 కోట్ల రాబడి వచ్చింది.

**ఖనిజ ఆదాయ రాబడి (రూ.కోట్లలో)**

| సంవత్సరం | సాధించిన రాబడి | వృద్ధి శాతం | |
|---|---|---|---|
| 2012-13 | 1068.68 | 2.67 | |
| 2013-14 | 884.64 | -17.22 | (ఉద్యమాల వల్ల) |
| 2014-15 | 966.11 | 9.20 | |
| 2015-16 | 1496.05 | 55 | |
| 2016-17 అక్టోబర్ వరకు | 859.67 | | |

**విజిలెన్స్**

- గనులు మరియు జియాలజీ శాఖ ఖనిజాల అక్రమ మైనింగ్ మరియు రవాణాను నియంత్రిస్తుంది.
- జిల్లాల్లో 9 విజిలెన్స్ కార్యాలయాలు, 5 ప్రాంతీయ గనులు & జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో 5 ప్రాంతీయ మొబైల్ స్క్వాడ్‌లు పని చేస్తున్నాయి.
- ఇవి శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో నిర్వహించబడుతున్నాయి.
- తడ మరియు నరహరిపేటలలో రెండు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఉన్నాయి.

**టాస్క్‌ఫోర్స్**

- రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు & వాణిజ్య శాఖ కార్యదర్శి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను, జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటుచేయడం జరిగింది.

**ఖనిజ ప్రాజెక్టులు**

- రూ. 40,000 కోట్ల పెట్టుబడితో బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్టు, అల్యూమినియం ప్రాజెక్టు స్థాపనకు గనులు & జియాలజీ శాఖ చర్యలు చేపట్టింది.
- విశాఖపట్నం జిల్లా మాకవరపాలెంలో Anrakh (Andhra Pradesh & Ras-Al-Khaima) ఇప్పటికే అల్యూమినా స్మెల్టర్‌ను స్థాపించింది.
- అల్యూమినా స్మెల్టర్ మరియు అల్యూమినియం రిఫైనరీ ఏర్పాటుకు విజయనగరం జిల్లా బట్వాడ గ్రామంలో జిందాల్ సౌత్‌వెస్ట్ హూల్డింగ్స్ భూములు సేకరించింది.
- రాష్ట్రంలో బాక్సైట్ వెలికితీతకు జాతీయ అల్యూమినియం కంపెనీ (National Aluminium Company (NALCO)) ఇటువంటి ప్రాజెక్టునే ప్రతిపాదించింది.
- అణుశక్తి శాఖ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా వైఎస్సార్ జిల్లా తుమ్మలపల్లిలో యురేనియం వెలికితీత ప్రాజెక్టును ఇప్పటికే ప్రారంభించింది.
- తీరరేఖ వెంబడి బీచ్ శాండ్ నిక్షేపాల నుండి భార ఖనిజాల వెలికితీసేందుకు Trimax Sands Pvt. Ltd., సంస్థ ఆంధ్రప్రదేశ్

ఖనిజాభివృద్ధి సంస్థ (APMDC) జాయింట్ వెంచర్ క్రింద ఖనిజాలను వేరుచేసే యూనిట్ల ఏర్పాటు చేస్తున్నవి.

**ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం**

- CII & DIPP భాగస్వామ్యంతో ప్రభుత్వం 22వ భాగస్వామ్య సదస్సు, మొట్టమొదటి సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ మీట్‌ను 2016 జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించడం జరిగింది. దీనిలో మైన్స్ & జియాలజీ శాఖ క్రియాశీలకంగా పాల్గొని, 27 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది.

**విధాన చర్యలు**

- Mines & Minerals (Development and Regulation) Amendment Act 2015 ప్రకారం The National Mineral Exploration Trust ను భారత ప్రభుత్వం ఏర్పాటుచేసెను.
- భారత ప్రభుత్వం 2015 జనవరి 12న MM (D & R) సవరణ ఆర్డినెన్స్ 2015ను తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రధాన ఖనిజాల (బాక్సైట్, ముడి ఇనుము, సున్నపురాయి & మాంగనీసు మొదలగునవి)కు సంబంధించిన మైనింగ్ లీజులను వేలం విధానం ద్వారా మాత్రమే మంజూరు చేయాలి.
- రాష్ట్ర ప్రభుత్వం 2016 జనవరిలో నూతన ఇసుక విధానం 2016ను ప్రకటించింది. దీని ప్రకారం **2016 మార్చి 2** నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయకుండానే ఇసుకను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచడం జరిగింది.
- రాష్ట్ర వ్యాప్తంగా 'మినరల్ ఇ-పర్మిట్' వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించడం జరిగింది.

**ఇతర చర్యలు**

- విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు మరియు చిత్తూరు జిల్లాల చుట్టూ ప్రత్యేక క్వారీ జోన్లను గుర్తించడం జరిగింది.
- నదీ ఇసుకకు ప్రత్యామ్నాయంగా రాతి ఇసుక వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం వర్క్‌షాపు నిర్వహించింది.
- విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బీచ్‌శాండ్ మినరల్ సెపరేషన్ యూనిట్లు, టైటానియం స్లాగ్ & డౌన్‌స్ట్రీమ్ ఇండస్ట్రీ స్థాపనకు గనులు మరియు జియాలజీ శాఖ, APMDC మరియు ఇతర ప్రైవేటు రంగ సంస్థలను ప్రోత్సహించింది.
- ప్రకాశం జిల్లా **ఒంగోలులో** తక్కువ గ్రేడ్ ముడి ఇనుము బెనిఫికేషన్ ప్లాంటు ఏర్పాటుకు, ప్రకాశం జిల్లాలో పెద్ద ఎత్తున గెలాక్సీ గ్రానైట్ తవ్వకాలకు గనులు మరియు జియాలజీ శాఖ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థను ప్రోత్సహించింది.
- కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో సిమెంట్ ప్లాంట్ల స్థాపనకు గనులు మరియు జియాలజీ శాఖ చర్యలు చేపట్టింది.
- ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా చమురు & సహజ వాయువు తవ్వకాలలో ప్రవేశించాలని నిర్ణయించింది.

**భవిష్యత్ కార్యకలాపాలు**

- భారత ప్రభుత్వం ఇటీవల మైనర్ ఖనిజాలుగా ప్రకటించిన 31 ఖనిజాలకు నిబంధనలను, సీనరేజీ రుసుము రేట్లను రూపొందించడం.
- అక్రమ మైనింగ్, స్టోరేజ్, రవాణా మరియు వినిమయానికి సంబంధించిన పెండింగ్ కేసులపై వన్‌టైమ్, సెటిల్‌మెంట్ దీర్ఘకాలికంగా బకాయిపడ్డ ఖనిజ రాబడి బకాయిలను రాబట్టడం
- రాష్ట్ర ఖనిజాభివృద్ధి విధానం 2015 (State Mineral Development Policy '15) రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.
- నదీ ఇసుకకు ప్రత్యామ్నాయంగా రాతి ఇసుకను ప్రోత్సహించడం.
- మేజర్ మరియు మైనర్ ఖనిజాల బ్లాకులకు ఇ-ఆక్షన్ నిర్వహించడం.

**2016-17లో రెండంకెల వృద్ధి సాధనకు కార్యాచరణ ప్రణాళిక**

- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని వినియోగించుకోవడం

**నూతన లీజుల మంజూరు**

a) చిత్తూరు జిల్లాలోని చిగురుగుంట గోల్డ్ బ్లాక్ వేలానికి నూతన ఖనిజ బ్లాకులు గుర్తించినది.

b) రామగిరి గోల్డ్‌బ్లాక్ వేలానికి సాధ్యసాధ్యాల అధ్యయనం జరుగుతోంది.

c) విజయనగరం జిల్లాలో మాంగనీసు, ముడి ఇనుము బ్లాకుల గుర్తింపు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడం**

- రాయల్టీ వసూలుకు ఇ-పర్మిట్ విధానం, ఆన్‌లైన్ లీజు అప్లికేషన్ విధానాన్ని అభివృద్ధి చేసి, అమలు చేయడం జరుగుతోంది.
- లీజుకు ఇవ్వబడిన ప్రాంత పర్యవేక్షణకు లీజుల జియో రిఫరెన్సింగ్.
- శాటిలైట్ ఆధారిత మానిటరింగ్ సిస్టమ్.
- ఖనిజాల అక్రమ తవ్వకాలను గుర్తించేందుకు మైనింగ్ లీజు ఏరియాకు జియో రిఫరెన్సింగ్ మొబైల్ యాప్‌ను కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది.
- నందిగామ సున్నపురాయి గనిలో డ్రోన్‌ను ఉపయోగించి మైనింగ్‌కు సంబంధించిన అప్లికేషన్లను మూల్యాంకనం చేసేందుకు పైలట్ అధ్యయనాన్ని ప్రారంభించడం జరిగింది.
- నిర్వహణలో లేని గనులను తిరిగి నిర్వహణలోకి తీసుకురావడం
- పనిచేయని లీజులను రద్దు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

**విజిలెన్స్ కార్యకలాపాలు**

- ♦ రాబడి తరలింపును అరికట్టేందుకు అక్రమ తవ్వకాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలపై స్థిరమైన నిఘా ఉంచడం జరిగింది.
- ♦ రాష్ట్రంలో సెరామిక్ పరిశ్రమను ప్రోత్సహించడం.
- ♦ సెరామిక్ పరిశ్రమలో దృఢమైన పెట్టుబడితో కీలక పాత్ర పోషిస్తున్న వారు: Jet Granito (Morbi), Sokritiles, Spartex ceramics, Lotus & Balaji Agro Products
- ♦ నెల్లూరు/కర్నూలులో గాజుపరిశ్రమ సామర్థ్యంపై అధ్యయనం కొనసాగుతోంది.

**ముఖ్యమైన ఖనిజాల వారీ లక్ష్యాలు**

**బెరైటీస్**

- 2015-16లో 1 మిలియన్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని 2016-17లో 3 మిలియన్ టన్నులకు పెంచడం
- మంచి ధరను రాబట్టడం.

**గ్రానైట్**

- ఒంగోలు (రాష్ట్ర రహదారి)లో బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ నూతన రిజర్వులను కనుగొనడం.

**వాణిజ్య మరియు ఎగుమతుల ప్రోత్సాహం**

- 2016-17లో (2016 ఏప్రిల్ - సెప్టెంబర్ కాలంలో) రాష్ట్రం నుండి రూ. 29,629.65 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. 2015-16లో ఎగుమతులు 73,173 కోట్లు
- రాష్ట్రం నుండి జరిగే ప్రధాన ఎగుమతులు : 1) Drugs and Pharmaceuticals and Allied Chemicals Plastics<br>2) Mineral and Mineral Products.

**ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్**

- ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలో ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో పాల్గొనడం ద్వారా జాతీయ మరియు అంతర్జాతీయ వర్తకాన్ని ప్రోత్సహించడం జరుగుతోంది.
- రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగం, స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ సందర్భంగా ప్రదర్శనకు ఉంచడం జరుగుతుంది.

**ప్రవాసీ భారతీయ దివస్**

- భారతదేశ అభివృద్ధిలో విదేశాల్లో ఉంటున్న భారతీయ సమాజం యొక్క పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం **జనవరి 9వ తేదీన** భారత ప్రభుత్వం ప్రవాస భారతీయ దివస్‌ను జరుపుతుంది.
- ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాల్లో నివశిస్తున్న భారతీయుల మధ్య నెట్‌వర్కింగ్‌ను ఏర్పాటుచేయడానికి, వేర్వేరు రంగాల్లో వారి అనుభవాలను పంచుకోవడానికి ఈ సదస్సులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి
- ఈ వేడుకల సందర్భంగా భారతదేశ వృద్ధిలో వారి పాత్రను ప్రశంసిస్తూ ప్రత్యేక ప్రతిభ కలిగిన వ్యక్తులకు ప్రతిష్టాత్మక **ప్రవాస భారతీయ సమ్మాన్ అవార్డుతో** సత్కరించడం జరుగుతుంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న అనుకూలతలు, పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించడం కోసం పరిశ్రమలు, వాణిజ్య మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిషనరేట్ ఈ వేడుకల్లో ఎపి పెవిలియన్‌ను (AP Pavilion) నిర్వహిస్తుంది.

**పారిశ్రామిక సంబంధాలు**

- వివాదాలను పరస్పర ఆమోదయోగ్యంగా పరిష్కరించి, సానుకూలమైన పని వాతావరణం కోసం పారిశ్రామిక ప్రశాంతతను పెంపొందించడానికి ప్రభుత్వం తన అనుబంధ యంత్రాంగం ద్వారా కృషి చేస్తోంది.
- పరిశ్రమలు మరింత పోటీతత్వంతో పనిచేయడం కోసం ఉత్పాదకతతో సంబంధం కలిగిన పరిష్కారాన్ని పెంపొందించేందుకు వాణిజ్య మరియు ఎగుమతుల ప్రోత్సాహక శాఖ కృషి చేస్తోంది.

**పారిశ్రామిక సంబంధాలు**

| విషయం | 2015 | 2016 సెప్టెంబర్ వరకు |
|---|---|---|
| సమ్మెలు | 1 | 2 |
| లాకౌట్లు | 13 | 3 |
| పాల్గొన్న కార్మికులు | 15,500 | 6023 |
| నష్టపోయిన పనిదినాలు (లక్షల సంఖ్యలో) | 23.94 | 4.83 |

- 2016లో నష్టపోయిన పనిదినాలు ఎక్కువగా ఉన్న పరిశ్రమ AP Fibers Ltd, Saluru, విజయనగరం జిల్లా
- 2016లో పారిశ్రామిక అశాంతిలో పాల్గొన్న కార్మికులు ఎక్కువగా ఉన్న పరిశ్రమ East India Commercial Company Ltd, కొత్తూరు (పశ్చిమ గోదావరి, ఏలూరు మండలం)

## పరిశ్రమల వార్షిక సర్వే (Annual Survey of 2012-13)

వ్యవస్థీకృత మాన్యుఫ్యాక్చర్డ్ రంగానికి చెందిన పరిశ్రమలు గణాంకాల ముఖ్య ఆధారం. ASI : - **Annual Survey of Industries**

- వ్యవస్థీకృత తయారీ రంగం యొక్క వృద్ధి, సంయోగం, నిర్మాణం అంశాలను తెలియజేయును.
- దీనిని 1953 Collection of Statistics act ప్రకారం 1959 నుండి సమాచారంను ప్రకటిస్తున్నారు. అయితే 2010-11 నుండి Authority of Collection of Statistics act 2008 ప్రకారం నిర్వహిస్తున్నారు.

**ఈ సమాచారంను సేకరించడంలో గల లక్ష్యాలు**

- ♦ రాష్ట్ర ఆదాయంలో తయారీ రంగం వాటాను అంచనా వేయుట.
- ♦ పరిశ్రమల నిర్మాణంను క్రమబద్ధంగా అంచనా వేయుట.
- ♦ రాష్ట్రంలో పరిశ్రమలపై ప్రభావం చూపించే వివిధ కారకాల విశ్లేషణ.

- ఫ్యాక్టరీ అనగా 1948 యాక్ట్ ప్రకారం 2m(i) & 2m(ii) లలోనమోదు అయిన వాటిని ఫ్యాక్టరీ అంటారు.
- 1966 బీడీ, సిగర్ వర్కర్స్ యాక్టు ప్రకారం నమోదైనవి కూడా ఫ్యాక్టరీల కిందకు వస్తాయి.
- పరిశ్రమల ఆర్థిక సర్వే Scheduled లో రెండు భాగాలు ఉంటాయి.

✦ 1. ఉద్యోగిత ఎలా ఉంది, Labour Cost వివరాలు, ఆస్తులు, అప్పుల వివరాలు, రాబడి – వ్యయాలు.

2. శ్రామిక గణాంకాలు

✦ ఈ సర్వే యొక్క Scope and Coverage

పరిశ్రమలకు సంబంధించి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి మార్చి 31.

ఈ సర్వే Reference ఏప్రిల్ 1 నుండి మార్చి 31.

✦ శ్రామికుల గణాంకాలను మాత్రం Calendar ఆధారంగా గణిస్తారు. అనగా జనవరి 1 నుండి డిసెంబర్ 31

**మాన్యుఫ్యాక్చరింగ్ కిందకి ఈ క్రింది అంశాలు వస్తాయి.**

- వస్తు తయారీ, Fixing, Packing, Clean, Washing, Printing Press, Cold Storage. 1966 బీడీ, సిగరెట్ యాక్ట్ (బీడి, సిగరెట్ యూనిట్లు)
- 2013–14 లో 2012–13 గణంకాలను సేకరించడం జరిగింది.
- ఈ సర్వేలో క్షేత్రస్థాయిలో గణాంకాలను చేపట్టేది NSSO & DES.

**ఈ సర్వేలో గల ముఖ్యాంశాలు**

| లక్షణం | 2012–13 | 2011–12 | వృద్ధి |
|---|---|---|---|
| 1. ఫ్యాక్టరీలు | 12,549 | 11,195 | 12.09 |
| 2. స్థిరమూలధనం | 1,35,942 కోట్లు | | |
| 3. వర్కింగ్ క్యాపిటల్ | 16,383 కోట్లు | | |
| 4. వర్కర్స్ | 4,05,564 | | |
| 5. ఎంప్లాయీస్ | 5,000,799 | 4,55,000 | 10.06 |
| 6. Total Output (మొత్తం ఉత్పత్తి) | 2,15,000Cr | 2,06,000 | 4.32 |
| 7. GVA | 31,000 కోట్లు | | |
| 8. తరుగుదల | 7,800 కోట్లు | | |
| 9. NVA | 23,000Cr | | |

✦ 2012–13లో ఫ్యాక్టరీల సంఖ్య 12,549. ఈ ఫ్యాక్టరీలు అన్ని 5 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఇవి 2,15,000 కోట్లు విలువైన వస్తువుల ఉత్పత్తిని చేస్తున్నవి.

**Factory's Types**

**I Organisation ను బట్టి ఫ్యాక్టరీలు 3 రకాలు.**

1. Corporate
2. Non Corporate (సొంత వ్యాపారం చేసేవి)
3. Others (ఖాదీ పరిశ్రమలు)

✦ Organisation ను బట్టి ఫ్యాక్టరీలను విడదీస్తే 81% Non Corporate Sectorలో ఉన్నవి. (సంఖ్య ఎక్కువ)

✦ స్థిరమూలధనంలో ఎక్కువ కార్పొరేట్ సెక్టార్.

✦ ఉద్యోగులను చూసిన ఎక్కువ కార్పొరేట్ సెక్టార్.

✦ GVA, NVA , ఉత్పాదకత లోను ఎక్కువ వాటా కార్పొరేట్ సెక్టార్ కలిగి ఉంది.

**II యాజమాన్యంను బట్టి ఫ్యాక్టరీలను విడదీస్తే**

1. పబ్లిక్ సెక్టార్
2. జాయింట్ సెక్టార్
3. ప్రైవేట్ సెక్టార్

- ఈ విధంగా విడదీస్తే 97% ఫ్యాక్టరీలు ప్రైవేట్ సెక్టార్‌లు కలవు.
- ఉద్యోగులు, ఉత్పత్తి, GVA లో ఆధిపత్యం "ప్రైవేట్ సెక్టార్" కలదు.
- స్థిరమూలధనం (ఒక్కొక్క ఉద్యోగికి) – జాయింట్ సెక్టార్‌లో కలదు.

**III ఉపాధి పరిమాణంను బట్టి ఫ్యాక్టరీలను విడదీస్తే**

- ఎక్కువ ఫ్యాక్టరీలు 0 నుండి49 మధ్య ఉద్యోగుల గల ఫ్యాక్టరీలు కలవు.

**IV On the basis of Fixed Capital (స్థిరమూలధనం) ఆధారంగా విడదీస్తే...**

- స్థిరమూలధనంను బట్టి విడదీస్తే 2.5 లక్షల స్థిరమూలధనం కంటే తక్కువ మూలధనం ఉన్న ఫ్యాక్టరీలు అధికంగా కలవు.

**V ఫ్యాక్టరీలను జిల్లాలు వారీగా విడదీస్తే**

**రాష్ట్రంలో ఫ్యాక్టరీలు ఎక్కువగా గల జిల్లాలు:** 1. గుంటూరు(2,820) (22%) 2. తూర్పుగోదావరి(1176) 3.ప్రకాశం.

**తక్కువ గల జిల్లాలు:** 1. విజయనగరం 279 (2.22%) 2. అనంతపూర్ 475 (3.79%)

- స్థిర మూలధనం అధికంగా (ఫ్యాక్టరీలలో) గల జిల్లా 1. తూర్పుగోదావరి జిల్లా (39%) 2. విశాఖపట్నం (24%).
  తక్కువగా గల జిల్లా 1. శ్రీకాకుళం (1.55%) 2. విజయనగరం (1.9%)
- ఫ్యాక్టరీలలో ఉద్యోగులు అధికంగా గల జిల్లా 1. విశాఖపట్నం, 2. గుంటూరు.

**Note:** పైన చెప్పిన 5,00,000 ఉద్యోగులలో ఒక్క విశాఖపట్నంలోనే 93,000 మంది ఉన్నారు. దీనిలో RINLలోనే 8900 మందికి ఉపాధి లభిస్తుంది. Brandix Apparel India Ltd లో 4000 మంది ఉన్నారు.

- ఎక్కువ మందికి ఉపాధి కల్పించే జిల్లా 1. విశాఖపట్నం. 2. గుంటూరు (బజరంగా జ్యూట్ మిల్, శివస్వాతి టెక్స్‌టైల్) 3. తూర్పుగోదావరి జిల్లా (ఎ.పి. పేపర్ మిల్)

  ఫ్యాక్టరీలలో ఉద్యోగులు తక్కువగా గల జిల్లా 1. కర్నూలు.
- మొత్తం ఉత్పత్తి (ఫ్యాక్టరీలలో) ప్రథమస్థానం 1. విశాఖపట్నం (33%) 2. తూర్పుగోదావరి జిల్లా.
- విశాఖపట్నంలో ఎక్కువగా ఉత్పత్తినిచ్చే ఫ్యాక్టరీ 1. హెచ్‌పీసీఎల్ (72,000) 2. RINL

  E.G. లో ఎక్కువగా ఉత్పత్తినిచ్చే ఫ్యాక్టరీలు 1. RIL 2. NFL

  GNT లో ఎక్కువగా ఉత్పత్తినిచ్చే ఫ్యాక్టరీ అమర్ రాజా ఫ్యాక్టరీ.
- GVA & NVA రెండింటిలోను మొదటి స్థానం 1. తూర్పుగోదావరి జిల్లా (దీనికి కారణం (RI Ltd.) 2. విశాఖపట్నం (దీనికి కారణం RINL and ESSAR Steel)
- 2012-13 లో GVA లో అత్యధిక వాటాను అందించినవి : Electricity, Gas, Steam & Hot Water Supply.
- Gross Value added ఎక్కువ గల జిల్లా 1. తూర్పుగోదావరి.

  Gross Value added తక్కువ గల జిల్లా 1. కర్నూలు.

**VI వస్తు స్వభావంను బట్టి ఫ్యాక్టరీలు వరుస క్రమంలో**

1. Food Products (35%) 2. Non-metallic Minerals (25%) 3. Cotton - Ginning (5.1%)

**దేశ పారిశ్రామిక పనితీరు ఇతర రాష్ట్రాలు**

- 2012-13లో మొత్తం ఫ్యాక్టరీల సంఖ్య 2,19,000

  2012లో అత్యధిక ఫ్యాక్టరీలు గల రాష్ట్రం

| | |
|---|---|
| 1. తమిళనాడు (36,869) (-16%) | 4. ఉత్తరప్రదేశ్ |
| 2. మహారాష్ట్ర | 5. తెలంగాణ (13,656) (6.2%) |
| 3. గుజరాత్ | 6. ఆంధ్రప్రదేశ్ (12,549) (5.7%) |

| | | |
|---|---|---|
| స్థిర మూలధనంలో మొదటి స్థానం | మహారాష్ట్ర | 7వది ఆంధ్రప్రదేశ్ |
| ఉద్యోగులలో మొదటి స్థానం | తమిళనాడు | 10వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ |
| GVA లో మొదటి స్థానం | మహారాష్ట్ర | 10వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ |
| NVA లో మొదటి స్థానం | మహారాష్ట్ర | 10వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ |

| | | |
|---|---|---|
| **A.P. స్థానాలు** | ఫ్యాక్టరీలలో | 6వ స్థానం |
| | స్థిర మూలధనంలో | 7వ స్థానం |
| | ఉద్యోగులు, GV, NVA లో | 10వ స్థానం |

**Accounting Year**

ఒక కంపెనీ (లేదా) సంస్థ తమ పుస్తకంలోని ఖాతాలను మూసివేసే కాలం Accounting Year. April 1st to March, 31st.

**Referance Period:** ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు

**Survey Period :** 2013 Sept నుండి 2014 ఏప్రిల్ మధ్యలో సర్వేను నిర్వహిస్తారు.

**స్థిరమూలధనం**

ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉత్పాదక జీవితం గల ఆస్తులు. **ఉదా :** భూమి, భవనాలు, యంత్రాలు, మొదలగునవి.

**తరుగుదల**

ఒక Accounting Year లో ఫ్యాక్టరీచే ఉపయోగించబడ్డ స్థిరమూలధనం.

**Physical Working Capital**

ఇన్వెంటరీలు, మడిపదార్థాలు, ఇంధనం మొదలగునవి దీని క్రిందకు వస్తాయి.

**Working Capital**

Physical working Capital, బ్యాంకులు & చేతిలో ఉన్న నగదు డిపాజిట్లు దీనిలో భాగాలు.

**Invested Capital**

Invested Capital = Fixed Capital + Physical Working Capital.

**Productive Capital**

Productive Capital = Fixed Capital + Working Capital.

**Gross Value of Plant and Machinary**

ఒక Accounting Year చివర్లో ప్లాంట్ యంత్రాల యొక్క స్థాపిత, అసలు విలువ (Original Value of Installed Plant and Machinary)

**Difference Between Workers and employees**

**Workers:** Manufacturing ప్రక్రియలో ప్రత్యక్షంగా నియమింపబడినవారు.

**Employes:** ఏదైనా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులు. వీరు మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో ఉండవచ్చు. Administration లో ఉండవచ్చు.లేదా క్లర్క్‌గా ఉండవచ్చు.

**Man Days Worked**

అన్ని రోజులలో అన్ని షిఫ్టులలో ప్రతి షిఫ్ట్‌లో పనిచేసే వారి సంఖ్యను లెక్కిస్తే Man days worked లభిస్తుంది.

**2014-15లో ప్రధాన ఖనిజాలు ఉత్పత్తి ఎక్కువగల జిల్లాలు**

| ఖనిజం | జిల్లా |
|---|---|
| Apatite | VSKP |
| ఆస్‌బెస్టాస్ | Kadapa |
| Ball Clay | W.G. |
| బైరటీస్ | Kadapa & NLR |
| White Clay | Kadapa |
| China Clay | E.G. |
| Crude Oil | E.G. |
| Dolamite | KRNL & ANTPR |
| Feldspar | NLR |
| Garnet | SKLM |
| Illiminite | SKLM |
| Iron Ore | Kadapa & KRNL |
| Manganese | Vizianagaram |
| Latarite | E.G. |
| Galaxy Granite | Prakasam |
| Lime Stone | Kadapa & KRNL |
| Mica | NLR |
| Slate Stone | Prakasam, GNT |
| Quartz | KRNL, ANTPR |
| Silica Sand | NLR |
| Steatite | KRNL |
| Black Granite | Prakasam |
| Colour Granite | CTR SKLM |
| Marbles | Kadapa |
| Road Metal | VSKP |
| Bauxite | VSKP |

**Fuel (POWER)**

2014 March, 31st నాటికి ఉమ్మడి ఎ.పి.లో విద్యుత్ స్థాపిత ఉత్పాదక సామర్థ్య 16717 MW

- 2015 March, 31st నాటికి 9845 MW (New A.P.)

  2015 March, 31st నాటికి స్థూల విద్యుత్ ఉత్పత్తి 40627 MW
- రాష్ట్రంలో స్థాపిత సామర్థ్యంలోను, విద్యుత్ ఉత్పత్తిలోను థర్మల్ విద్యుత్ ఆధిక్యతను కలిగి ఉంది.
- A.P. లో 2014-15 తలసరి విద్యుత్ వినియోగం 1003 KW/H
- తలసరి విద్యుత్ వినియోగం ఎక్కువ గల జిల్లా - నెల్లూరు (1055)
- తలసరి విద్యుత్ వినియోగం తక్కువ గల జిల్లా - శ్రీకాకుళం (376)
- పారిశ్రామిక రంగంలో అత్యధిక విద్యుత్ వినియోగం జిల్లా - విశాఖపట్నం.
- వ్యవసాయ రంగంలో అత్యధిక విద్యుత్ వినియోగం జిల్లా - అనంతపూర్
- House holds అత్యధిక విద్యుత్ వినియోగం జిల్లా - కృష్ణా
- రాష్ట్రంలో ఎక్కువగా విద్యుత్ వినియోగం వ్యవసాయ, నీటిపారుదల
- 2015 మార్చి 31నాటికి రాష్ట్రంలో మొత్తం విద్యుత్ కనెక్షన్లు 1.56కోట్లు. ఎక్కువ విద్యుత్ కనెక్షన్లు గల జిల్లా - గుంటూరు.

# A.P. Industrial Policy (2015-20)

**A.P. Industrial Development Policy (2015-2020)**

- మన రాష్ట్రంలో మొదటిగా 1989లో సరళీకృత ఇంటెన్సివ్ పథకంను ప్రకటించిరి. ఈ పథకంలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే పన్ను రాయితీను కల్పించారు.
- ఉమ్మడి ఎ.పి.లో 1992లో మొదటి పారిశ్రామిక తీర్మానంను ప్రకటించారు. తరువాత 1995, 2000, 2005లో ప్రకటించిరి. 2010లో (2010-15) మరొక పారిశ్రామిక తీర్మానంను ప్రకటించారు.
- ఎ.పి. విడిపోయిన తర్వాత కొత్తగా 2015-2020 పాలసీను ప్రకటించెను. దీని కాలపరిమితి 5 సంవత్సరాలు. ఇదే నూతన పారిశ్రామిక తీర్మానం.

**1. Preamble**

- 2014 AP - Reorganisation Bill ను హోం మంత్రిత్వ శాఖ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. తర్వాత ప్రెసిడెంట్‌తో ఆమోదింపబడి అఫీషియల్ గెజిట్‌లో 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలుగా ఏర్పడినవి.
- నూతన ఎ.పి. 13 జిల్లాలతో కూడుకుని ఉన్నది.
- ఎ.పి. రాష్ట్రం ఊహాత్మకంగా భారత తీర ప్రాంతంలో సౌత్ ఈస్ట్ కోస్ట్ (ఆగ్నేయ) వైపున ఉన్నది. కాబట్టి ఇది సహజంగానే ఆగ్నేయ ఆసియాకు ముఖద్వారంగా నిలుస్తుంది.
- 4.9 కోట్ల జనాభాతో దేశ జనాభాలో 4.1% స్థానంను కలిగి ఉండి జనాభాలో 10వ స్థానంను కలిగి ఉంది. భౌగోళిక విస్తీర్ణంలో 4.9%తో దేశంలో 8వ స్థానంలో ఉంది.
- దేశంలోనే అతిపెద్ద తీరప్రాంతం గల 2వ రాష్ట్రం - ఎ.పి. (974 కి.మీ)
- రాష్ట్రంలో బైరటీస్, లైమ్‌స్టోన్, బాక్సైట్ వంటి ఖనిజ సంపద, సారవంతమైన భూమి, River Basin (Godavari, Krishna నదులు) నీటి వనరులు, కాలువలు, వ్యవసాయ అనుకూలమైన శీతోష్ణస్థితి పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నవి.
- సముద్ర ఉత్పత్తులలో అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలలో ఎ.పి. ఒకటి.
- 2013-14లో ప్రస్తుత ధరలలో GSDP 4,75,859 కోట్లు
- 2014-15లో రాష్ట్ర ఆదాయం రూ. 5 లక్షల కోట్లు దాటింది.
- 2004-05 నుండి 2012-13 మధ్య GSDP వార్షిక వృద్ధిరేటు 7.25%
- 2008-09లో ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం 46,345 రూపాయలు ఉండేది. 2013-14 నాటికి 88,876 రూపాయలకు పెరిగెను.
- 2014-15 తలసరి ఆదాయం రూ. 90వేలు దాటింది (2015-16 లో లక్ష రూపాయల మైలు రాయిని దాటింది)
- ఇప్పటికే మనరాష్ట్రంలో ఆగ్రోఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఉన్నవి. వీటితో పాటు టెక్స్‌టైల్స్, కెమికల్స్, పెట్రో కెమికల్స్, ఫార్మాసూటికల్ , మెటరాలజీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మొదలగు పరిశ్రమలు కలవు.

**2. Policy Approach**

పరిశ్రమలు అభివృద్ధి చెందే కొద్ది మూలధన కల్పన, వేతనాలు పెరుగుదల, ఉపాధి పెరుగుదల సంభవిస్తుంది. అందుచే రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించడానికి పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చింది.

- రాష్ట్రంలో మంచి అవస్థాపన సదుపాయాలను కల్పించాలని, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాన్ని అభివృద్ధి చేయాలని, ఉపాధి

అవకాశాలను మెరుగుపర్చాలని ప్రభుత్వం భావిస్తుంది.

- రాష్ట్రంలో శాంతిభద్రతలు, అనుకూల వ్యాపార పరిస్థితులు, శాంతియుత పారిశ్రామిక సంబంధాలు కనిపిస్తున్నవి.
- ఈ నేపథ్యంలో 2015 ఏప్రిల్ 1న పారిశ్రామిక అభివృద్ధి, విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించినది.

**విజన్ (Vision)**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పురోగామి, అధిక పారిశ్రామికీకరణ రాష్ట్రంగా మార్చుట.
- రాష్ట్రాన్ని సాంకేతిక పరిజ్ఞానం, నవకల్పనకు కేంద్రంగా ఏర్పాటుచేయుట, ప్రజలకు మంచి భవిష్యత్తును అందించుట" అనే విజన్‌ను దీనిలో ముఖ్యమంత్రి ప్రకటించారు.

**లక్ష్యాలు (Objectives)**

- సమ్మిళిత కొనసాగించదగిన అభివృద్ధిని సాధించుట.
- 2022 నాటికి పారిశ్రామిక పెట్టుబడులలో మొదటి 3 రాష్ట్రాలలో ఒక రాష్ట్రంగా నిలుపుట.
- 2029 నాటికి తూర్పు, ఆగ్నేయ ఆసియాలకు భారత ముఖద్వారంగా రాష్ట్రాన్ని నిలుపుట.
- రాష్ట్రాన్ని Logistic Hub గా మార్చుట.
- మానవశక్తి, నైపుణ్యాలను మెరుగుపరిచి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుట.

**Targets**

- 2013-14 నాటికి GSDP లో మాన్యుఫ్యాక్చరింగ్ (Manufacturing) రంగం వాటా 9.95%గా ఉండేది. దీనిని 2020 నాటికి 15%కి పెంచాలి.
- 2013-14 నాటికి GSDP లో పరిశ్రమల వాటా 20.7 ఉండేది. దీనిని 2020 నాటికి 25%కు పెంచాలి.
- 2020 నాటికి 2 లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులను ఆకర్షించాలి.
- 2020 నాటికి ఆదనంగా రూ. 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించాలి.

**Policy Validity**

- నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఈ పాలసీ యొక్క కాలపరిధి 5 సంవత్సరాలు

**Strategy and Thrust Area**

**వ్యూహం (Strategy)**

- మంచి నాయకత్వం
- 24×7 పవర్ సప్లయ్ అందిస్తుంది.
- అనుకూల వ్యాపార వాతావరణం.
- Industrial Land Bank
- కోశపరమైన ప్రోత్సాహకాలు
- సమర్ధవతమైన (Law and Order) శాంతిభద్రతలు.
- అనుకూలమైన శ్రామిక విధానాలు, నైపుణ్యాల అభివృద్ధి.
- Good Infrastructure.

**Thrust Area :** రాష్ట్ర ప్రభుత్వం 10 అంశాలను Thrust Area గా గుర్తించెను

1. Agro Food Processing
2. Life Sciences (Ex: Pharma, Biotech, Medical Equipment)
3. Textiles and Apparel.

4. Electronics and I.T.

5. Aerospace and Defence.

6. Auutomobiles and Auto Components

7. Petroleum and Petro Chemicals.

8. Energy

9. Mineral based Industry

10. Leather.

**Location wise key Investment opportunities**

| | | |
|---|---|---|
| 1. Pharma Hub | : | SRKLM, VSKP, GNT |
| 2. Defence Aviation | : | VSKP, CTR, ANTPR. |
| 3. Petrochemical Complex | : | VSKP, EG, KRISHNA. |
| 4. Integrated Textiles | : | VSKP, GNT, KRISHNA, ANTPR, KRNL. |
| 5. Electronic Cluster | : | VSKP, EG., ANTPR, CTR. |
| 6. Cement Plant | : | Kadapa, KRNL, GNT, ANTPR. |
| 7. Automobile Hub | : | NLR, CTR. |
| 8. Food Processing Park | : | All Districts. |
| 9. Smart Industrial Township | : | All Districts. |

## 3. ప్రభుత్వ భూ బ్యాంకు (Govt. Land Bank)

- ప్రభుత్వం 3 లక్షల ఎకరాలను గుర్తించి మరొక 7 లక్షల ఎకరాలను సేకరించనున్నది. మొత్తం మీద 10 లక్షల ఎకరాల భూబ్యాంక్‌గా అందించనున్నది.
- పరిశ్రమలు, వాణిజ్యశాఖ వారు భూసేకరణ కార్యక్రమాలను చేపడుతున్నారు. వీరు భూమిని అమ్ముతారు మరియు 99 సంవత్సరాలు లీజుకు ఇస్తారు.

**State Investment Promotion Board**

- 100 కోట్ల పెట్టుబడి దాటితే భూమిని అమ్మివేస్తుంది. (SIPB వారిచే)
  ఫలన కాలం 5 సంవత్సరాలు దాటితే భూమిని అమ్మివేస్తుంది.
  వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు పెడితే భూమిని అమ్మివేస్తుంది.

4. **East of doing Business**

ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు దీనిని ప్రోత్సాహిస్తున్నవి. వ్యాపారం చేసేవారికి నిర్ణీత కాలవ్యవధిలో అనుమతులు ఇచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది.

- **Single Desk Clearance**
  రాష్ట్రంలో ఏదైనా పరిశ్రమలు పెట్టాలనుకుంటే 21 పని దినాలలో అనుమతి ఇస్తారు. 2016-17 బడ్జెట్‌లో దీనిని 14 రోజులకు తగ్గించెను.
- **Deemed Approval Based on Self Certification:** గడువు పూర్తి అయిన తర్వాత అనుమతి ఇవ్వకపోతే అనుమతి ఇచ్చినట్లు భావిస్తారు. అప్పుడు Self Certification ద్వారా పరిశ్రమలను ఏర్పాటుచేసుకోవచ్చు.
- **SIPB:** పెట్టుబడిదారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో State Investment Promotion Board ఏర్పాటుచేశారు. దీనికి

CM అధ్యక్షత వహిస్తారు. చీఫ్ సెక్రటరీ కన్వీనర్‌గా ఉంటాడు.

- ఈ పరిశ్రమలకు సంబంధించిన అనుమతులను సమీక్షించేందుకు empowered కమిటీను ఏర్పాటుచేశారు. దీనికి **ప్రధాన కార్యదర్శి** అధ్యక్షత వహిస్తాడు.

5. **Labour and Skill Development**

పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన శ్రామికులు అవసరం. దీని కొరకు AP Skill Development Corporation ను ఏర్పాటు చేయనున్నారు.

**MIS (Manpower Information System)**

రాష్ట్రంలో పరిశ్రమలకు సంబంధించి శ్రామికుల సమాచారంను ఇచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది.

6. **International Desks**

విదేశీ పెట్టుబడిదారులు మన రాష్ట్రంలో పెట్టుబడి పెడితే వారికి సమాచారంను ఇచ్చేందుకు ప్రత్యేకంగా దీనిని ఏర్పాటుచేశారు.

7. **Fiscal Incentives:**

**పరిశ్రమలు – వర్గీకరణ**

| | |
|---|---|
| ♦ Micro Enterprise | Less than 25 L. |
| ♦ Smalll Enterprise | 25L - 5 Cr. |
| ♦ Medium Enterprise | 5Cr -10 Cr. |
| ♦ Large Industries | 10Cr - 500 Cr. |
| ♦ Mega Industries | Morethan 500 Cr. |

**Note:** వస్త్ర పరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్, బయోటెక్ పరిశ్రమలకు ఈ వర్గీకరణ వర్తించదు.

- మెగా పరిశ్రమ అనగా 500 కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి ఉన్న (లేదా) 2000 కాని అంతకంటే ఎక్కువ మందికి ఉపాధిని కల్పిస్తే దానిని మెగా పరిశ్రమ అంటారు.

## Incentives

రాష్ట్రం 24 గం॥లు విద్యుత్‌ను అందిస్తున్నది.

(24 గంటలూ విద్యుత్ అందించే మొదటి 3 రాష్ట్రాలు 1. గుజరాత్, 2. రాజస్థాన్, 3. ఆంధ్రప్రదేశ్.)

- 2014 జూన్ 2 నాటికి రాష్ట్రానికి విద్యుత్ సామర్థ్య కేటాయింపు 8037 మెగావాట్లు. రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్ర అవసరాలు తీర్చేందుకు 16,484 మెగావాట్లు సామర్థ్యాన్ని పెంచుకోగలగాలి.
- వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీ నుండి విద్యుత్ యూనిట్‌కు 1 రూపాయి రీయంబర్స్‌మెంట్ ఉంటుంది.

**భారీ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు:**

- పారిశ్రామిక అవసరాలకు భూమిని కొనుగోలు చేసిన, లీజుకు తీసుకున్నా స్టాంపు డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ 100% రీయంబర్స్‌మెంట్ ఇస్తారు.
- మొదటి సారి మాత్రమే రీయంబర్స్‌మెంట్ ఉంటుంది. అదే భూమిపై 2వ వ్యవహారంలో ఉండదు.
- వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీ నుండి VAT/GST/SGST 50% రీయంబర్స్‌మెంట్ ఉంటుంది. లేదా 100% స్థిరమూలధన పెట్టుబడి వచ్చేవరకూ (Whichever is earlier)
- వస్త్రాలు, ఆహార ప్రక్రియ, బయోటెక్, ఆటోమొబైల్ మొదలగు వానికి పన్ను రాయితీలు ఎక్కువగా ఉండును.

**MSME లకు ప్రోత్సాహకాలు**

- పరిశ్రమ పెట్టడానికి భూమిని కొనుగోలు చేస్తే 100% స్టాంప్ డ్యూటీను రీయంబర్స్‌మెంట్ ఇస్తారు. ఒకవేళ పరిశ్రమ కొరకు భూమిని లీజుకు తీసుకున్న 100% స్టాంప్ డ్యూటీ రీయంబర్స్‌మెంట్ ఇస్తారు. దీనిని మొదటి వ్యవహారం పైనే

అందిస్తారు.

- సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెడితే VAT/CST/GST లలో 100% 5 సంవత్సరాల వరకు రీయంబర్స్‌మెంట్స్ ఇస్తారు.
- మధ్యతరహా పరిశ్రమలకు 75% రీయంబర్స్‌మెంట్ 7 సంవత్సరాల వరకు ఇస్తారు.
- భారీ పరిశ్రమలకు 50% రీయంబర్స్‌మెంట్ 7 సంవత్సరాల వరకు ఇస్తారు.

**Note:** వస్త్ర పరిశ్రమ, ఆహార పరిశ్రమ, ఆహార ప్రక్రియ, బయోటెక్ రంగాలకు ఈ రాయితీలు మారవచ్చు.

**స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రోత్సాహకాలు**

- Specific Cleaner Production Measures పై Plant యంత్రాల వ్యయంపై 35% సబ్సిడీ MSME లకు 10% సబ్సిడీ, భారీ పరిశ్రమలకు (35 లక్షల వరకు) అందిస్తారు. అయితే APPCB వీటిని ధ్రువీకరించాలి.
- సుస్థిర పర్యావరణ చర్యలు తీసుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం స్థిరమూలధన పెట్టుబడిపై 25% సబ్సిడీ ఇచ్చును (భూ వ్యయం మినహా) 50 కోట్లు దాటకుండా అందిస్తారు. ఉదాహరణకు Waste Water Treatment, Green Buildings, Use of Renewable Source of Power, Adopting Rain Water, Harvesting etc.

**ప్రత్యేక ప్యాకేజీ ప్రోత్సాహకాలు:**

- SC/ST/BC మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉంది. సమ్మిళిత వృద్ధి సాధనకు వీరిని భాగస్వామ్యులను చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీని ప్రతిపాదించెను.

**SC, ST వ్యవస్థాపకులు**

- పూర్తిగా SC/ST వారిచే నిర్వహించబడే యూనిట్లకు క్రింది ప్రోత్సాహకాలు వర్తిస్తాయి.

1. భూమిని కొనుగోలు చేసిన, లీజుకు తీసుకున్న 100% స్టాంప్ డ్యూటీ రీయంబర్స్‌మెంట్ ఉంటుంది.
2. ఎస్.సి., ఎస్.టి. వ్యవస్థాపకులు పారిశ్రామిక ఎస్టేట్లు/పారిశ్రామిక పార్కులలో భూమిని కొనుగోలు చేస్తే భూమి ధరలో 50% సబ్సిడీని ఇస్తారు.(20 లక్షల వరకు)
3. పారిశ్రామిక అవసరాలకు భూమిని మార్పిడి చేస్తే Conversion Charge లో 25% తగ్గింపు ఉంటుంది. (10 లక్షల వరకు)
4. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైన తేదీ నుండి విద్యుత్‌పై యూనిట్‌కు రూ. 1.50 పైసలు రీయంబర్స్‌మెంట్ 5 సంవత్సరాలకు వరకు ఇస్తారు.
5. స్థిర మూలధన పెట్టుబడిపై 35% వరకు సబ్సిడీ ఇస్తారు.
   Note: SC, ST మహిళలు అయితే మరో 10% వరకు సబ్సిడీ ఇస్తారు. (75 లక్షల వరకు)
   పరిశ్రమను Scheduled Area లో ST వ్యవస్థాపకులు ఏర్పాటుచేస్తే మరొక 5% వరకు మినహాయింపు ఇస్తారు.
6. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీనుండి 5 సంవత్సరాల వరకు 100% VAT/CST/SGST రీయంబర్స్‌మెంట్ అందిస్తారు.
7. వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీ నుండి 7 సంవత్సరాల వరకు VAT/CST/SGST 75% మధ్యతరహా పరిశ్రమలకు, 50% భారీ పరిశ్రమలకు రీయంబర్స్‌మెంట్ అందిస్తారు. లేదా 100% స్థిరమూలధన పెట్టుబడి వచ్చేవరకు (Whichever is earlier)
8. స్థిర మూలధన పెట్టుబడికి రుణాలను తీసుకుంటే వడ్డీ సబ్సిడీ ఉంటుంది.
9. నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అయ్యే ఖర్చులో 50% వరకు రీయంబర్స్‌మెంట్ ఇస్తారు. లేదా ఒక్కొక్కరికి 5 వేలు చొప్పున రీయంబర్స్‌మెంట్ ఇస్తారు.
10. పేటెంట్ హక్కుల రిజిస్ట్రేషన్‌కి/ క్వాలిటీ సర్టిఫికేషన్ కొరకు సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు 100% సబ్సిడీ ఇస్తారు. (3 లక్షల వరకు)
11. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహకాలు వీరికి కూడా వర్తిస్తాయి.

**బి.సి. – వ్యవస్థాపకులకు**

1. వీరికి కూడా భూమి కొనుగోలు మరియు భూమిని లీజుకు తీసుకున్న 100% స్టాంప్ డ్యూటీ రియంబర్స్‌మెంట్ అందిస్తారు.
2. బి.సి. వ్యవస్థాపకులు పారిశ్రామిక ఎస్టేట్లు/పారిశ్రామిక పార్కులలో భూమిని కొనుగోలు చేస్తే భూమి ధరలో 50% సబ్సిడీని ఇస్తారు.(20 లక్షల వరకు)
3. పారిశ్రామిక అవసరాలకు భూమిని మార్పిడి చేస్తే Conversion Charge లో 25% తగ్గింపు ఉంటుంది. (10 లక్షల వరకు)
4. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైన తేదీ నుండి విద్యుత్‌పై యూనిట్‌కు రూ. 1.50 పైసలు రీయంబర్స్‌మెంట్ 5 సంవత్సరాలకు వరకు ఇస్తారు.
5. స్థిర మూలధన పెట్టుబడిపై 35% వరకు సబ్సిడీ ఇస్తారు.
   **Note:** BC మహిళలు అయితే మరో 10% వరకు సబ్సిడీ ఇస్తారు. (75 లక్షల వరకు)
6. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీనుండి 5 సంవత్సరాల వరకు 100% VAT/CST/SGST రీయంబర్స్‌మెంట్ అందిస్తారు.
7. వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభమైన తేదీ నుండి 7 సంవత్సరాల వరకు VAT/CST/SGST 75% మధ్యతరహా పరిశ్రమలకు, 50% భారీ పరిశ్రమలకు రీయంబర్స్‌మెంట్ అందిస్తారు. లేదా 100% స్థిరమూలధన పెట్టుబడి వచ్చేవరకు (Whichever is earlier)
8. స్థిర మూలధన పెట్టుబడికి రుణాలను తీసుకుంటే వడ్డీ సబ్సిడీ ఉంటుంది.
9. నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అయ్యే ఖర్చులో 50% వరకు రీయంబర్స్‌మెంట్ ఇస్తారు. లేదా ఒక్కొక్కరికి 5 వేలు చొప్పున రీయంబర్స్‌మెంట్ ఇస్తారు.
10. పేటెంట్ హక్కుల రిజిస్ట్రేషన్‌కి/ క్వాలిటీ సర్టిఫికేషన్ కొరకు సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు 50% సబ్సిడీ ఇస్తారు. (3 లక్షల వరకు)
11. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహకాలు వీరికి కూడా వర్తిస్తాయి.

**మహిళలకు:**

- సాధారణ మహిళలకు (General Category) స్థిర మూలధన పెట్టుబడిపై 25% వరకు సబ్సిడీ ఇస్తారు. (30 లక్షల వరకు)

**8. Incubation Center for Promoting Start-ups**

- Startup లను ప్రోత్సహించేందుకు ప్రపంచస్థాయి ఇంకుబేషన్ సెంటర్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో విశాఖపట్నం IIM లో ఇంకుబేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తున్నారు.

**9. పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళిక** (Planned Industrial Develpoment)

- పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్‌లో భాగంగా ఇండస్ట్రియల్ పార్కులను ప్రోత్సహిస్తారు.
- పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రంలో ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీను(Industrial Area Development Authority) ఏర్పాటుచేస్తున్నారు.
- మన రాష్ట్రంలో ఇండస్ట్రియల్ కారిడార్‌లను అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ మంచి అవస్థాపనా సదుపాయాలను కల్పించి, ప్రపంచ పోటీ వాతావరణంను కల్పించును. ఈ కారిడార్‌కు ADB, Japan International Co-operative Agency వారు ఆర్థిక సహకారంను అందిస్తున్నారు.

- ఈ కారిడార్‌లను Node Based Approachలో భాగంగా అభివృద్ధి చేస్తున్నారు.
- విశాఖపట్నం – చెన్నై, ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC)లో అభివృద్ధి చేసే ప్రాంతాలు.
  1. విశాఖపట్నం – (Phase-I)
  2. శ్రీకాళహస్తి – ఏర్పేడు (Phase-I)
  3. కాకినాడ – (Phase -II)
  4. గన్నవరం – కంకిపాడు (Phase -II)
- Chennai - Bangalore కింద అభివృద్ధి చేసే ప్రాంతం.
  కృష్ణపట్నం (నెల్లూరు)
- Petro Chemical and Petro Chemical Investment Region (PCPIR ) కింద అభివృద్ధి చేసే ప్రాంతాలు.
  1. విశాఖపట్నం.
  2. నక్కపల్లి.
  3. కాకినాడ.
- NIMZ (National Investment Manufacturing Zone)
  భారత ప్రభుత్వం మన రాష్ట్రానికి రెండు NIMZ లను ప్రకటించెను.
  1. చిత్తూరు 2. ప్రకాశం
  ఒక్కొక్క NIMZ 5 వేల హెక్టార్లలో విస్తరించనున్నది.

**ITIR (Information Technology and Investment Region)**

రాష్ట్రంలో ITIR ను ప్రతిపాదించిన జిల్లాలు

1. విశాఖపట్నం. 2. చిత్తూరు

ఒక్కొక్క ITIR ను 40 చ.కి.మీ. విస్తీర్ణంలో ఏర్పాటుచేయనున్నారు.

- దీనిలో ITI/ITES, ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లు, పబ్లిక్ యుటిలిటీస్, రెసిడెన్షియల్ ఏరియాలు, సోషల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ మొదలగు సేవలుంటాయి.

**SIT (Smart Industrial Township)**

- ప్రతి జిల్లాలో SIT ను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. దీనికొరకు
  a) జాతీయ రహదారికి అనుబంధంగా 4 లేన్( Lane) లను ఏర్పాటుచేస్తారు.
  b) బ్రాడ్‌బ్యాండ్‌కు సదుపాయంను కల్పిస్తారు.
  c) రైల్వే మరియు పోర్ట్‌లతో అనుసంధానం చేస్తారు.
  d) నీటి సరఫరాను అందిస్తారు.
  e) అవంతరాలు లేని విద్యుత్ సరఫరాను అందిస్తారు.

**SEZ:**

పరిశ్రమల స్థాపనలో క్లిష్టతను తగ్గించి ప్రపంచస్థాయి అవస్థాపన సదుపాయాలను కల్పించి, కోశపరమైన సదుపాయాలను కల్పించి, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఉద్దేశించబడినవి. 2000లో SEZ పాలసీని మొదటిగా ప్రకటించెను.

**Industrial Park (IP):**

APIIC 300 Industrial Park (Including SEZs) లను ఏర్పాటుచేసింది.

AP Textile & Apparel (Policy 2015-20)

## ఆంధ్రప్రదేశ్ టెక్స్టైల్ మరియు అప్పెరల్ (Apparel) విధానము (2015-20)

1. **Preamble:** ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి ఆగ్నేయంవైపున ఉంది. అందుచే ఆగ్నేయాసియా, తూర్పు ఆసియాకు ముఖద్వారంగా ఉంది.

- వస్త్ర రంగం, దేశ GDP లో, మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తిలో, ఉపాధికల్పనలో విదేశీమారక ద్రవ్య ఆర్జనలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.
- పారిశ్రామిక ఉత్పత్తిలో 14%, దేశ GDP లో 4%, దేశ ఎగుమతుల్లో 13% టెక్స్టైల్ రంగం అందిస్తుంది. దేశంలో 4.5 కోట్ల మందికి ప్రత్యక్షంగా ఉపాధిని అందిస్తుంది.
- ప్రపంచ వ్యాప్తంగా 2వ అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ సామర్థ్యం గల రంగం ఇది. ముడిపదార్థాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, తక్కువ ఉత్పత్తి వ్యయం భారత వస్త్ర పరిశ్రమ విజయానికి కారణాలు.
- ఈ రంగానికి గృహరంగము (60%), సంస్థాగత, పరిశ్రమ రంగం (21%), విదేశీ ఎగుమతుల రంగం (19%) నుండి డిమాండ్ లభిస్తుంది.
- దేశంలో పత్తి ఉత్పత్తిలో మన రాష్ట్రం కూడా చెప్పుకోదగిన వాటాను అందిస్తుంది. గుంటూరు,చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో వస్త్ర పరిశ్రమలు ఎక్కువగా ఉన్నవి.
- విశాఖపట్నంలోని బ్రాండిక్స్ ఇండియా అప్పెరల్ సిటీ (BIAC) సామర్థ్యానికి, సాంకేతిక పరిజ్ఞానాకి, నవకల్పనకి మంచి ఉదాహరణ.
- రాష్ట్రంలో మంచి రోడ్డు నెట్‌వర్కు, ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి అవస్థాపనా సదుపాయాలు కలవు. 10 లక్షల ఎకరాల Land bank కలదు. మెగా ప్రాజెక్టులయిన VCIC, CBIC లు కలవు. వస్త్ర రంగంలో నైపుణ్యం గల శ్రామికులు, చేతివృత్తుల వారు కలరు.

2. **Policy Objectives :** టెక్స్టైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాన్ని ఆధునికీకరించుట, ఉత్పాదకతను మెరుగుపరుచుట, నాణ్యతను అందించుట, వస్త్రాల ధరలను అందుబాటులో ఉంచుట మొదలైనవి దీని లక్ష్యాలు.

3. **Policy Targets :**

- రాష్ట్రాన్ని వస్త్ర కార్యకలాపాలకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా మార్చుట.
- 2020 నాటికి నూతనంగా 6,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించుట.
- 2020 నాటికి 3 లక్షల మందికి, 2025 నాటికి 5 లక్షల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కల్పించుట.

4. **Operative Period :** 5 సంవత్సరాలు అమలులో ఉంటుంది.

5. **నిర్వచనము :**

- ఈ పాలసీ 5 సంవత్సరాల కాలంలో వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభించిన దానిని "New Enterprise" అందురు.
- మధ్య తరహా పరిశ్రమల కంటే ఎక్కువ, 125 కోట్ల కంటే తక్కువ పెట్టుబడితో ఏర్పాటుచేసే పరిశ్రమలను భారీ పరిశ్రమ అంటారు.
- 125 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి కలిగి లేదా 2000 అంతకంటే ఎక్కువ మందికి ఉపాధిని అందించే మెగా ప్రాజెక్టు.

6. **సాధారణ ప్రోత్సాహకాలు :** భారత ప్రభుత్వ sponsored పథకమైన "Technology Upgradation Fund" కు సంబంధించి దీర్ఘకాలిక ఋణాలకు వడ్డీ సబ్సిడీని అందిస్తారు.

– Spinning లో విద్యుత్ సబ్సిడీ యూనిట్‌కు రూపాయి చొప్పున ఇతర కేటగిరిలో రూ.1.50 పైసల చొప్పున విద్యుత్ సబ్సిడీని 5 సంవత్సరాల వరకూ ఇస్తారు.

# Automobile & auto components policy (2015-20)

- పారిశ్రామికాభివృద్ధికి ఆటోమొబైల్ రంగాన్ని కీలక రంగముగా రాష్ట్ర ప్రభుత్వము గుర్తించెను. 2020 నాటికి 2 లక్షల మందికి ఆటోమొబైల్ రంగము అదనంగా ఉపాధిని కల్పించాలి. 2020 నాటికి 20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలి.
- పోర్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, భూబ్యాంకులు, 24 గంటల విద్యుచ్ఛక్తి వంటి అవస్థాపనా సదుపాయాలు కల్పించుట ద్వారా ఈ రంగ అభివృద్ధికి ప్రభుత్వము కృషి చేస్తుంది.
- దేశ మాన్యుఫ్యాక్చరింగ్ GDP లో ఆటోమొబైల్ పరిశ్రమ 20% వాటాను అందిస్తుంది. ప్రపంచంలో భారతదేశము 7th largest automobile producer. 2016 నాటికి 4వ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా భారత్‌ను తయారుచేయాలని లక్ష్యము.
- దేశ GDP లో ఆటో కాంపోనెంట్ పరిశ్రమ 7% వాటాను అందిస్తుంది. 19 మిలియన్ల మందికి ఉపాధిని అందిస్తుంది.
- దేశ ఆటోమొబైల్ రంగంలో 77% ద్విచక్ర వాహనాలే.
- భారత ప్రభుత్వము ఆటోమొబైల్ రంగంలో 100% FDI లను అనుమతించెను.
- VCIC అభివృద్ధికి Asian Development Bank సహాయము అందిస్తుంది.
- CBIC కి JICA సహాయమందిస్తుంది.
- ఈ పాలసీ కూడా 5 సంవత్సరములు అమలులో ఉంటుంది.

**నిర్వచనము**

- మధ్యతరహా పరిశ్రమలకంటే ఎక్కువ పెట్టుబడి, 500 కోట్లు కంటే తక్కువ పెట్టుబడి ఉన్న పరిశ్రమను భారీ పరిశ్రమ అంటారు.
- 500 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి లేదా 2000 మంది కంటే ఎక్కువ మందికి ఉపాధి నందించేది మెగా ప్రాజెక్టు.
- NSDC తో కలిపి APSSDC రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి కృషిచేస్తున్నది.

**Automotive suppliers manufacturing centres (ASMC)**

- రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచస్థాయి Automotive Suppliers Manufacturing Centers ఏర్పాటు చేయుటకు కృషిచేస్తుంది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో అవస్థాపనా సదుపాయాలు అందిస్తారు.

**Auto Cluster**

- పైన పేర్కొన్న ASMC లతో పాటు రెండు ప్రధాన ఆటోక్లస్టర్లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వము ప్రణాళికలు రూపొందిస్తుంది.

**కోశపరమైన ప్రోత్సాహకాలు :**

- ఆటోక్లస్టర్లు, ASMC లు ఏర్పాటుచేసేవారికి స్థిరమూలధన పెట్టుబడిలో 50% విత్త సహాయము అందిస్తారు. గరిష్టంగా 20 కోట్ల వరకు.
- పేటెంట్ హక్కుల రిజిస్ట్రేషన్‌కి 75% వరకూ, గరిష్టంగా 25 లక్షల వరకూ ఆర్థిక సహాయాన్ని అందిస్తారు.
  క్వాలిటీ సర్టిఫికేషన్‌కు 50% వరకూ, గరిష్టంగా 5 లక్షల వరకూ (MSME లకు మాత్రమే).

**మెగా ఇంటిగ్రేటెడ్ ఆటోమొబైల్ ప్రాజెక్టులు:**

- 100% CST 10 సంవత్సరాల వరకూ రియంబర్స్‌మెంట్
- 20 సంవత్సరాల వరకూ వస్తువులపై VAT లేదా SGST రియంబర్స్‌మెంట్.

# Micro Small & Medium Enterprises (MSME) Policy (2015-20)

- ఉపాధి కల్పన, జీవన ప్రమాణస్థాయి పెంపు మరియు సమ్మిళిత వృద్ధిలో ముఖ్య పాత్ర పోషించుట వలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము MSME ల అభివృద్ధి కొరకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంది.

**Introduction :**

- దేశ GDP లో 8% ను, మాన్యుఫ్యాక్చరింగ్ ఉత్పత్తిలో 45% ను మరియు ఎగుమతులలో 40% ను MSME అందించు చున్నది. వ్యవసాయ రంగము తరువాత అధిక ఉపాధిని కల్పించే రంగము MSME రంగము.
- ఈ రంగంలో వివిధ రకాల ఉత్పత్తులను తయారవుచున్నవి. ముఖ్యంగా MSME లు కేంద్రీకరిస్తున్న రంగాలు : food sector, mineral and building materials sector, drugs and pharmaceuticals, fabricated materials, trading and service sector etc.

**Objectives :**

- సమ్మిళత వృద్ధి మరియు అభివృద్ధిని సాధించుట.
- నూతన పెట్టుబడులను ఆకర్షించుట.

**Targets:**

- MSME లకు అధిక ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మార్చేందుకు పోటీతత్వాన్ని పెంచుట.
- 2020 నాటి 15,000 కోట్లు నూతన పెట్టుబడులను ఆకర్షించుట.
- 2020 నాటికి 3,50,000 ప్రజలకు అదనపు ఉపాధిని కల్పించుట.

**Definitions:**

- Micro : 25 లక్షలు దాటకుండా
- Small : 25 లక్షల నుండి 5 కోట్ల వరకు
- Medium : 5 కోట్ల నుండి 10 కోట్ల వరకు.

**Quality Certification / Patents & Trademark Registration :**

- 75% వరకు Quality Certification / Patent Registration కు అయ్యే వ్యయంపై సబ్సిడీ అందిస్తారు. (5 లక్షల వరకు)
- Trademark: ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్‌కు apply చేసేందుకు అయ్యే ఖర్చులో 50% లేదా 25,000 (ఏది తక్కువ అయితే అది).

**MSME పార్కులు :**

- ప్రతి జిల్లాలోను 25 ఎకరాలలో పనిచేసే MSME పార్కులను ఏర్పాటుచేయుట.
- వీటిలో రోడ్లు, పరిశ్రమలకు అవసరమయ్యే నీరు మరియు వ్యర్థపదార్థాల శుద్ధి చేయు ప్లాంట్‌లు ఏర్పాటుచేయుట.

**MSME Revival Fund:** 2015-16 లో MSME ల పునర్జీవనానికి 100 కోట్లతో నిధిని ఏర్పాటుచేసెను.

**ఇతర అంశాలు**

- విశాఖపట్నం జిల్లా పరవాడలో "జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీ" కలదు.
- కోరమండల్ ఎరవుల కర్మాగారము విశాఖపట్నంలో, కృష్ణా ఇండస్ట్రియల్ ఫెర్టిలైజర్స్ నిడదవోలులో, గోదావరి ఫెర్టిలైజర్స్ కాకినాడలో కలవు.
- రాష్ట్రంలో జనపనార మిల్లులు ఎక్కువగా విజయనగరం జిల్లాలో కలవు

- National Investement Manufacturing Zone లు చిత్తూరు (వాల్మీకిపురం), ప్రకాశం (మాలకొండ) జిల్లాలలో వస్తున్నవి.
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో "Mega Industrial Hub" ని ఏర్పాటు చేస్తున్నారు.
- కృష్ణపట్నంలో గ్యాస్ ఆధారిత ఎరువుల కర్మాగారమును ఏర్పాటుచేస్తున్నారు. చైనాకి చెందిన Huanquiu Contracting & Engineering Corporation, మలేషియాకు చెందిన Isomeric Holdings Company, Andhra Pradesh కు చెందిన LEPL Venture Pvt.Ltd వారు కలిపి దీనిని ఏర్పాటుచేస్తున్నారు.
- ప్రకాశం జిల్లా దోనకొండలో అంతర్జాతీయ పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించెను. చైనాకు చెందిన Small and Medium Enterprises, China Small and Medium Investment Group Limited లతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకొంది.
- అనంతపురం జిల్లా "గుడిపల్లి"లో వీర వాహన ఉద్యోగ ప్రైవేట్ లిమిటెడ్ వారు బస్సులు తయారుచేసే యూనిట్‌ని ప్రారంభిస్తున్నారు.
- కృష్ణా జిల్లా జయంతిపురంలో రామ్‌కో సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నారు.
- విశాఖపట్నంలో గ్రానైట్ ఆధారిత ఉత్పత్తులు తయారీకి ప్రతిపాదన ఉంది.
- కర్నూలు జిల్లా బోయిన చెరువుపల్లి వద్ద Rain Cement వారు Waste heat Recovery based Power Plant ని ఏర్పాటుకు ప్రతిపాదించెను.
- తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్‌వారు Shopping Mall ని ఏర్పాటుచేస్తున్నారు.
- కాకినాడ దగ్గరలో దివీస్ లేబోరేటరీ వారు బల్క్‌డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాజెక్టుని ప్రతిపాదించిరి. రాజమండ్రి వద్ద APRDC వారు రెండవ బ్రిడ్జిని నిర్మించనున్నారు.
- నెల్లూరు జిల్లా అట్టివరం గ్రామం వద్ద Shimoga life sciences వారు Synthetic Organic Chemicals and Herbal Products Manufacturing Projet ని ఏర్పాటు చేయనున్నారు.
- దేశములో వివిధ రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌తో సహా టాటా వారు Reverse Osmosis Water Purification Plant ని ఏర్పాటుచేస్తున్నారు.
- వసుధా ఫార్మా కెమికల్ వారు విశాఖ జిల్లా అచ్యుతాపురంలో కెమికల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ని ప్రతిపాదించెను.
- కృష్ణా జిల్లా విజయవాడలో వరుణ్‌గ్రూప్ వారు 5స్టార్ హోటల్ నిర్మాణాన్ని ప్రతిపాదించిరి.
- చిత్తూరు జిల్లా శ్రీసిటీలో జపాన్‌వారి ఇసుజు మోటార్స్ డీమ్యాక్స్ వాహనాల తయారీ పరిశ్రమ ప్రతిపాదించడమైనది.
- విజయనగరంలో Ferro Alloy ఉత్పత్తి యూనిట్ విస్తరణకు Berry Alloy ప్రణాళికను సిద్ధం చేసెను.
- హిందూపూర్ సమీపంలో చిలమత్తూరులో ఎలక్ట్రానిక్స్ పార్క్, బయోటెక్నాలజీ పార్కులకు శంకుస్థాపన చేసెను.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మొదటిగా కోస్టల్ ఎకనామిక్ ఎంప్లాయిమెంట్ జోన్‌ను ఏర్పాటు చేయనున్నారు. నీతి అయోగ్ ఉపాధ్యక్షుడు అరవింద్ పణగారియా కూడా రాష్ట్రమును సురక్షిత ప్రాంతముగా పేర్కొనెను.
- శ్రీసిటీ ప్రాంతంలో మోండలేజ్ (కాడ్బరీ) చాక్లెట్లు తయారీ సంస్థ, హీరో మోటోకార్ప్, అపోలో టైర్ల సంస్థలు తమ కార్యాలయాలను ప్రారంభించెను.

- నెల్లూరు జిల్లా కొత్త పట్టణం SEZ లో అంతర్జాతీయ తోళ్ల పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు
- తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో దేశంలో తొలి Dredging Harbour ని నిర్మిస్తున్నారు. దీనివల్ల Road Connectivity పెరుగును.
- విశాఖపట్నంలో 226 ఎకరాలలో AMTZ(Andhra Med Tech Zone) ని ఏర్పాటు చేస్తున్నారు.
- చిన్న తరహా పరిశ్రమలపై 1997లో " అబిద్ హుస్సేన్" కమిటీని నియమించెను.
- 1999లో SP గుప్తా కమిటీని నియమించెను. ఇది సూక్ష్మ, చిన్న మధ్యతరహా సంస్థలుగా నిర్వచించాలని సూచించెను. 2013లో MSME ల ఎగుమతులను ప్రోత్సహించేందుకు R.S. గుజరాల్ కమిటీని నియమించెను. అదే 2013లో MSME ల తయారీని వేగవంతం చేసేందుకు మాధవలాల్ కమిటీని నియమించెను. 2014లో MSME లకు వెళ్లే విత్తాన్ని సమీక్షించేందుకు Kamat కమిటీని నియమించెను.
- MSME 2006 స్థానములో MSME బిల్లు 2015ని పార్లమెంటులో ప్రవేశపెట్టెను. దీనిలో స్థిర పెట్టుబడులను మార్చాలని సూచించెను.

| **పరిశ్రమ** | **మాన్యుఫాక్చరింగ్** | **సర్వీసు** |
|---|---|---|
| 1. Micro | 50 లక్షల వరకు | 20 లక్షల వరకు |
| 2. Small | 50 లక్షల నుంచి 10 కోట్లు | 20 లక్షల నుంచి 5 కోట్లు |
| 3. Medium | 10 కోట్లు నుంచి 30 కోట్లు | 5 కోట్లు నుంచి 15 కోట్లు |

- T.K. విశ్వనాధన్ కమిటీ: చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సులభంగా నిష్క్రమించేందుకు Corporate bankruptcy legal frame work పై విశ్వనాధన్ కమిటీని 2014లో నియమించెను.

## SEZ

- 2005 SEZ చట్టం రాకముందు దేశంలో మొదటి EPZ (1965) కాండ్లా
- ముంబై, నోయిడా, చెన్నై, కొచ్చి, Malda, VSKP లలో మొత్తం 7 EPZ లు ఉండేవి.
- దీనిలో ముంబై SEZ ఎలక్ట్రానిక్స్ జెమ్స్ (రత్నాలు) & జ్యువలరీ కు చెందినది.
- SEZ చట్టం రాకముందు తమిళనాడులో ఎక్కువ EPZ లు కలవు.
- SEZ Policy ను 2000లో ప్రకటించారు. 2000 నుండి 2006 వరకు విదేశీ వర్తక విధానంలో ఇది భాగంగా ఉండేవి. 2005 జూన్‌లో SEZ Bill రాష్ట్రపతి అనుమతి పొందగా 2006 ఫిబ్రవరి నుండి అమల్లోకి వచ్చింది.

**SEZ లక్ష్యాలు**

- అదనపు ఆర్థిక కార్యకలాపాల సృష్టి.
- వస్తుసేవల ఎగుమతుల ప్రోత్సాహకాలు.
- దేశ, విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహకాలు.
- ఉపాధి అవకాశాల కల్పన.
- అవస్థాపనా సదుపాయాల అభివృద్ధి.

**ప్రోత్సాహకాలు సౌకర్యాలు**

- SEZ అభివృద్ధికి ఉపయోగపడే దిగుమతులపై సుంకాలు ఉండవు.
- మొదటి 5 సంవత్సరాలు SEZ ల నుండి వచ్చే ఎగుమతుల ఆదాయంపై 100% ఐ.టి. పన్ను మినహాయింపు తర్వాత 5 సంవత్సరాలు 50% మినహాయింపు ఉంటుంది. తర్వాత 5 సంవత్సరాలలో లాభాలను తిరిగి పెట్టుబడిపెడితే దిగుమతులపై 50% ఐ.టి. పన్ను మినహాయింపు
- ఆదాయం పన్ను చట్టం సెక్షన్ 115 ప్రకారం MAT మినహాయింపు ఉంటుంది. CST మినహాయింపు ఉంటుంది.
- సేవా పన్ను మినహాయింపు ఉంటుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ విండో క్లియరెన్స్‌లో అనుమతినిస్తాయి.
- రాష్ట్ర ప్రభుత్వం అమ్మకపు పన్నుల నుండి మినహాయింపు ఇస్తుంది.

**A.P. లో ముఖ్యమైన SEZ లు**

| | | |
|---|---|---|
| 1. Multi Product SEZ | : | అచ్యుతాపురం (విశాఖపట్నం) 2007 ఏప్రిల్ 12. |
| 2. ఐ.టి. | : | మధురవాడ (2006 Hill-3) |
| 3. IT/ITES | : | మధురవాడ (Hill 2) |
| 4. IT SEZ | : | సర్పవరం (కాకినాడ) |
| 5. IT SEZ | : | కోరుకాల్వ (రేణిగుంట మండలం) |
| 6. IT SEZ | : | పుట్లంపల్లి (కడప) |
| 7.Multi Product SEZ | : | నాయుడుపేట |
| 8. ఐటి సెజ్ | : | గంబీరం (విశాఖపట్నం) |
| 9. బయోటెక్ సెజ్ | : | పులివెందుల |
| 10. బిల్డింగ్ ప్రొడక్ట్ సెజ్ | : | అన్నంగి (మద్దిపాడు గ్రామం), ప్రకాశం జిల్లా |

- పైన పేర్కొన్న 10 సెజ్‌లు నోటిఫై కాబడినవి మరియు APIIC చే డెవలప్‌చేయబడినవి. దీనిలో అచ్యుతాపురం సెజ్ (3213 ఎకరాలు) అతిపెద్దది.
- APIIC Joint Venture గా 3 సెజ్‌లను అభివృద్ధి చేసినది.

| | | |
|---|---|---|
| 1. IT/ITES | : | గన్నవరం మండలం (కేసరపల్లి) – కృష్ణా – IT Enabled Services (ITES) దీనిని డెవలప్ చేసినది L & T Hitech City. |
| 2. Leather Product | : | తడ – నెల్లూరు – భారతి ఇంటర్నెల్ సెజ్. |
| 3. ఫార్మాస్యూటికల్స్ | : | లెమర్తి గ్రామం – విశాఖపట్నం – రాంకీ ఫార్మాసిటీ. |

- APIIC చే సహాయం పొంది 7 నోటిఫై కాబడినవి.

| | | |
|---|---|---|
| 1. టెక్స్‌టైల్ | : | విశాఖపట్నం – బ్రాండెక్స్ (శ్రీలంక Apparels) |
| 2. IT/ITES | : | తోట్లకొండ (విశాఖపట్నం) – సత్యం కంప్యూటర్స్ |
| 3. ఫుట్ వేర్ | : | తడ (నెల్లూరు) – Apache (చైనా) |
| 4. అపెరల్ పార్కు | : | హిందూపూర్ – Neogen Properties Pvt. Ltd. |
| 5. Multi Product | : | చిత్తూరు - Sri City Pvt. Ltd. (సత్యవేడు రిజర్వ్ ఇన్‌ఫ్రా – శ్రీ) |
| 6. టెక్స్‌టైల్ & అపెరల్ | : | చిల్లకూరు మండలం (నెల్లూరు) చింతవరం – మాస్ ఫ్యాబ్రిక్ పార్కు ప్రై. లి. |

7. అల్యూమినియం సెజ్ : మాకవరపాలెం(విశాఖపట్నం) AnraK Aluminium Ltd., (A.P.Govt + UAE లోని ఒక రాష్ట్రం

**Note:** ఈ ఏడింటిలో శ్రీ సిటీ సెజ్ 3799 ఎకరాలలో విస్తరించినది.

| | Notified | Formal | In Principal | Total |
|---|---|---|---|---|
| APIIC10 | 0 | 0 | 10 | |
| APIIC JV | 3 | 0 | 0 | 3 |
| Assisted by APIIC | 7 | 5 | 2 | 14 |
| Pvt. Developers | 11 | 3 | 3 | 17 |
| Urban Development1 | 2 | 0 | 3 | |
| Authority | 32 | 10 | 5 | 47 |

- Biotech SEZ - హిందూపూర్ – Real Gruha nirman Pvt. Ltd.
- Multi Product SEZ – చిల్లకూరు (మండలం) నెల్లూరు – Krishnapatnam Infra Tech Pvt. Ltd.
- Aerospace Engineering - చిలమటూరు (మండలం)అనంతపూర్ – Lepakshi Knowledge Hub Pvt. Ltd.
- Bio Technology - చిలమటూరు (మండలం) గోరింట్ల, అనంతపూర్ – Lepakshi Knowledge Hub Pvt. Ltd.
- Free Trade ware housing Zone - చిలమటూరు (మండలం) – " " "
- Petroleum Oil and Gas - రాజయ్యపేట (విశాఖపట్నం) – Planet Sez Pvt. Ltd.
- Pharma SEZ - చిప్పాడ (విశాఖపట్నం) – దివీస్ లేబరేటరీస్
- Writing and Printing Paper - తాల్లపూడి (పశ్చిమ గోదావరి) – White Field Paper Mills Ltd.
- Pharma - నక్కపల్లి (విశాఖపట్నం) – హెటిరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.
- Multi Product SEZ - రమణక్క పేట (తూర్పుగోదావరి) – కాకినాడ సీ పోర్ట్
- Multi Services - పరిగి (గ్రామం)– హిందూపూర్ – Rassai Properties Industries Pvt. Ltd.
- IT/ ITES - కర్నూలు – రాగమయూరి
- Pharma SEZ - దేవునిపాలవలస (రణస్థల మండలం) శ్రీకాకుళం – రెడ్డీస్ ల్యాబ్
- Multi Product SEZ - నాయుడుపేట – IFFCO (Indian Farmers Fertilizers Cooperation Ltd)

✦ Biotech SEZ - శెట్టిపల్లి, కోడూరు, చిలమకూరు (మండలం), అనంతపూర్ – Indus gene Expression Ltd.,

✦ Multi Product - పొన్నాడ, తూర్పుగోదావరి జిల్లా (రమణక్కపేట) – కాకినాడ సెజ్ ప్రై. లి.

Urban Development వారిచే అభివృద్ధి చేయబడేవి.

1. గుంటూరులోని మంగళగిరి నవులూరు గ్రామంలో ఐ.టి. సెజ్.
2. విశాఖపట్నం జిల్లా మధురవాడ మండలంలోని కొమ్మాది గ్రామంలో ఐ.టి. సెజ్ (Deccan Infrastructure and Land holding Ltd.)
3. విశాఖపట్నం జిల్లా మధురవాడ మండలంలోని పరదేశిపాలెం గ్రామంలో ఐటి సెజ్ (Deccan Infrastructure and Land holding Ltd.)

## ఆంధ్రప్రదేశ్ - సహకార పరపతి

### సహకార చట్టాల చరిత్ర:

కొందరు వ్యక్తులు తమ పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి సహకార నియమాలకు లోబడి సమిష్టిగా పని చేయడాన్ని **'సహకార సంస్థ'**గా చెప్పుకోవచ్చు. "ఫ్రెడరిక్ నికల్సన్" నివేదిక ఆధారంగా "ఎడ్వర్డ్ లా కమిటీ" సిఫారసుల మేరకు 1904 మార్చిలో సహకార సంఘాల పరపతి చట్టం మొట్టమొదటగా తయారయ్యింది.

**సహకార చట్టం-1912:**

పరపతేతర సంఘాల స్థాపనకు ఇది అవకాశం కల్పించినది. సహకార సంఘాలకు సహాయం చేసేందుకు ఇది దోహద పడుతుంది.

**మాంటేగు-ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు 1919:**

✦ ఈ చట్టం ప్రకారం సహకార రంగం రాష్ట్రాలకు బదిలీ చేయబడింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిస్థితులకు అనుగుణంగా కొన్ని చట్టాలు చేసెను.

Ex: 1925 బొంబాయి

1932 మద్రాస్

1932 హైద్రాబాద్‌లోనూ సహకార సంఘాల చట్టాలు రూపుదిద్దుకొనెను. (1952లో కొత్తది)

వీటిలో 1932–మద్రాస్ సహకార సంఘాల చట్టం ఆంధ్ర ప్రాంతానికి వర్తిస్తుంది.

✦ మద్రాస్ ప్రభుత్వం "భూమి తనఖా బ్యాంకుల చట్టంను" 1934లో చేసింది.

### మద్రాస్ సహకార సంఘాల చట్టం-1932లోని ముఖ్యాంశాలు:

✦ 1912 సహకార చట్టంలోని లోపాలను సవరిస్తూ టౌన్‌సెండ్ సూచన మేరకు దీనిని ఏర్పాటు చేసెను.

✦ సభ్యుల మధ్య వివాదాలను విచారించి తీర్పు ఇచ్చేందుకు రిజిస్ట్రార్‌కు అధికారాలు ఇచ్చెను.

**హైదరాబాద్ సహకార సంఘాల చట్టం-1952:**

1932 Hyd సహకార సంఘాల చట్టం రద్దు చేయబడి దాని స్థానంలో తెలంగాణకు వర్తించే విధంగా 1952–Hyd సహకార

సంఘాల చట్టం చేయబడింది.

**ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం అంటే 1956 నాటికి,**

ఎ) ఆంధ్ర ప్రాంతం (కోస్తా+రాయలసీమ)లో;

1. మద్రాస్ సహకార సంఘాల చట్టం–1932
2. మద్రాస్ భూమి తనఖా బ్యాంకుల చట్టం–1934

బి) తెలంగాణా ప్రాంతంలో; హైదరాబాద్ సహకార సంఘాల చట్టం–1952 వంటి చట్టాలు ఉన్నవి. అనగా రాష్ట్రం ఏర్పడే నాటికి ఆంధ్ర, తెలంగాణాలలో వేర్వేరు చట్టాలు ఉన్నాయి.

**ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత:**

**A.P. సహకార సంఘాల చట్టం–1964:**

- ఈ చట్టంతో ఆంధ్ర, తెలంగాణాలలో అంతవరకూ ఉన్న చట్టాలన్నీ రద్దయ్యాయి.
- దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు వాటిని నియంత్రించే అధికారం కూడా కలిగి వుంది. దీనినే A.P. State Co-operative Societies Act గా పిలుస్తారు.

**బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1984:**

ఒక వస్తువు యొక్క ఉత్పత్తి రాష్ట్ర ఎల్లలు దాటినపుడు కొత్త సమస్యలు ఏర్పడవచ్చు. అలాంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం అవసరమని భావించి 1984లో బహుళ రాష్ట్ర సహకార చట్టాన్ని ఆమోదించెను.

**పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం–1995: (A.P. MACS)**

- Andhra Pradesh Mutually Aided Co-operative Society Act.
- 1991లో భారత్‌లో సరళీకృత విధానాలను ప్రవేశపెట్టెను. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నియంత్రణ తగ్గించి సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని "చౌదరీ బ్రహ్మప్రకాష్" కమిటీ పేర్కొంది.
- దీని ఆధారంగా రాష్ట్రాలన్నీ సహకార సంఘాల చట్టాన్ని రూపొందించుకోవాలని కేంద్రం ఆదేశించింది.
- దీని ప్రాతిపదికగా దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో A.P.MACS చట్టం రూపొందించెను.
- సంఘం నిబంధనలను రూపొందించుకొనే అధికారం సంఘ సభ్యులకే ఇవ్వబడింది.
- ప్రస్తుతం A.P. లో సహకార సంఘాల స్థాపన, నిర్వహణ, స్వయం ప్రతిపత్తి, వివాదాలను పరిష్కరించుటకు రెండు చట్టాలు అమలులో ఉన్నవి.

  అవి: 1. 1964 చట్టం 2. 1995 చట్టం.
- ప్రపంచ సహకార పితామహుడు: Robert Owen
- A.P. లో శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు "ఆంధ్రప్రదేశ్ సహకార పితామహుడిగా" ప్రసిద్ధి.
- జర్మనీలో సహకార ఉద్యమానికి Ryphi John ముఖ్యపాత్ర పోషించెను.
- 1901లో లార్డ్ కర్జన్... "Mc Donald" అధ్యక్షతన కరువుకాటకాల సంఘాన్ని నియమించెను.

- ఈ సంఘంలో నికల్సన్, ఎడ్వర్డ్లా, డ్యూ ఫెర్నిక్స్‌లు ముఖ్యపాత్ర పోషించారు.
- దీనికి హెన్రీ ఉల్ఫ్ సహాయదారుడిగా వ్యవహరించాడు.
- వీరి సిఫారసుల మేరకు 1904లో సహకార పరపతి చట్టం చేయబడింది. మొదట కర్నాటకలో ఏర్పడింది.

- A.P. లో మొట్టమొదటి సహకార పరపతి సంఘం 1918లో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు గ్రామంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య కృషి వల్ల ప్రారంభించబడింది.
- భారత్‌లో సహకార అభివృద్ధికి నెహ్రూ కూడా తనవంతు కృషి చేయుట వల్ల నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.
- భారత్‌లో 'సహకార ఉద్యమ నిర్మాత'గా నెహ్రూ, 'సహకార ఉద్యమ పిత'గా నికల్సన్‌లను పేర్కొంటారు.

## భారతదేశంలో సహకార ఉద్యమాన్ని 3 దశలుగా విభజిస్తారు.

**మొదటి దశ (1900–1930):**

- ఈ దశలో; సహకార పరపతి చట్టం–1904
  సహకార సంఘాల చట్టం–1912 (అన్ని రంగాలకూ సంబంధించి) రూపొందించబడ్డాయి.
- "మక్లగాన్ కమిటీ" 1915లో ప్రతీ గ్రామానికీ ఒక సహకార సంఘం ఉండాలని సూచించింది.
- 1919, మాంటేగ్–ఛెమ్సుఫర్డ్ సంస్కరణల చట్టం సహకార రంగాన్ని రాష్ట్రాలకు బదిలీ చేసింది.
- 1925లో బొంబాయి సహకార సంఘాల చట్టం మొదటగా రాష్ట్రాలలో అమల్లోకి వచ్చింది.
- 1932–హైద్రాబాద్ చట్టం, 1934–మద్రాస్ భూమి తనఖా బ్యాంకుల చట్టం చేయబడినవి.
- 1927లో ఏర్పడిన రాయల్ కమిషన్, "ఒకవేళ సహకార రంగం విఫలమయితే గ్రామీణ భారతదేశ గొప్ప ఆశ విఫలం అగును" అని పేర్కొన్నది.

**రెండవ దశ (1930–50):**

- 1930 ప్రాంతంలో ఆర్థిక మాంద్యం వల్ల నష్టపోయిన సహకార రంగాన్ని పునర్ వ్యవస్థీకరించేందుకు 1939లో "విజయ రాఘవాచారి కమిటీని" నియమించెను.
- 1945లో శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షతన రాయలసీమ సహకార విచారణ సంఘం ఏర్పాటు.
- 1949–పురుషోత్తందాస్ ఠాగూర్ కమిషన్ సహకార బ్యాంకుల ఆర్థిక సహాయంపై నియమించబడింది.

**మూడవ దశ (1950–90):**

- వైకుంఠలాల్ మెహతా సిఫారసుల మేరకు 1963లో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ [NCDC: National Co-operative Development Corporation] స్థాపించబడింది.
- 1964– A.P. సహకార సంఘాల చట్టం రూపొందించబడింది.
- 1970– A.P. లో "వెనకబడిన వర్గాల కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్" ప్రారంభించబడింది.
- 1975–హజారే కమిటీ స్వల్ప, దీర్ఘకాలిక ఋణాలిచ్చేందుకు ఒకే సంస్థ ఉండాలని సిఫారసు చేసింది.

- 1984– బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం ఏర్పడింది.
- 1985– "మోహన్‌కందా కమిటీ" సహకార విత్త సంస్థలు అన్ని రకాల ఋణాలు ఒకే సంస్థ ద్వారా ఇవ్వాలనీ అనగా "Single Window System" ను సూచించినది.
- 1987– A.P. లో తొలిసారిగా "ఏకగవాక్ష విధానం" [Single Window System] ను అనంతపురం, గుంటూర్, నిజామాబాద్‌లలో ప్రవేశపెట్టెను.
- 1987– సహకార సంఘాల చట్టంపై అధ్యయనానికి "అర్ధనారీశ్వరన్ కమిటీని" నియమించారు. ఇది సహకార సంఘాలను వృత్తుల వారీగా విస్తరించాలని పేర్కొన్నది.
- 1991– చౌదరీ బ్రహ్మప్రకాష్ కమిటీని Model Act రూపొందించుటకు నియమించెను.
- 1995– A.P. లో "పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం" చేయబడింది.

## వైద్యనాథన్ కమిటీ (2004):

- 2004లో 7గురు సభ్యులతో వైద్యనాథన్ కమిటీ నియమించబడింది.
- వ్యవసాయ పరపతిలో సహకార సంస్థలిచ్చే వాటా 62% నుండి 34%కి తగ్గింది. అంటే రోజురోజుకీ ఈ వ్యవస్థ ఉనికి తగ్గిపోతుంది. కాబట్టి వీటిని పునర్‌నిర్మించాలని కమిటీ పేర్కొన్నది.

  1987కు పూర్వం రాష్ట్రంలో సహకార పరపతి సంస్థలు '2' రకాలుగా ఉండేవి.

  1. స్వల్ప, మధ్యకాలిక ఋణాలిచ్చేవి ('3' అంచెల విధానంలో ఉండేది)
  2. దీర్ఘకాలిక ఋణాలను ఇచ్చేవి ('2' అంచెల విధానం ఉండేది)

స్వల్ప, మధ్యకాలిక ఋణాలిచ్చేందుకు మూడంచెల విధానంలో;

ఎ) రాష్ట్రస్థాయి → A.P. State Co-operative Bank (Apex body) - 1963

బి) జిల్లాస్థాయి → District Central Co-operative Bank

సి) గ్రామస్థాయి → PACCS (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం)

దీర్ఘకాలిక ఋణాలిచ్చేందుకు రెండంచెల విధానంలో;

ఎ) రాష్ట్రస్థాయి → రాష్ట్ర భూమి అభివృద్ధి బ్యాంక్

బి) జిల్లాస్థాయి → ప్రాథమిక భూమి అభివృద్ధి బ్యాంక్

- మోహన్‌కందా కమిటీ సిఫారసుల మేరకు స్వల్ప, దీర్ఘకాలిక ఋణాలిచ్చే విధానాలను నిలిపివేసి 1987లో "Single Window System" ను ప్రవేశపెట్టెను.
  - ఈ కొత్త విధానంలో రాష్ట్రస్థాయి బ్యాంకులు రెండూ ఒకదానిలో ఒకటి విలీనమయ్యాయి.
  - జిల్లాస్థాయి బ్యాంకులు రెండూ ఒక దానిలో ఒకటి విలీనమయ్యాయి.
- 2001 నాటికి రాష్ట్రంలో PACCS లు క్షీణిస్తూ వచ్చి 4465కి చేరెను. ప్రస్తుతం 2050 ఉన్నాయి. ఈ క్షీణతపై (దేశవ్యాప్తంగా

ఈ తగ్గుదల ఉంది) 2004లో వైద్యనాథన్ కమిటీ నియమించబడగా ఇది డిపాజిట్ల సేకరణ సక్రమంగా లేదని, ఋణాలు వసూలు కాలేదని, సంఘ సభ్యుల్లో ఆసక్తి సన్నగిల్లిందని పేర్కొనెను.

- వైద్యనాథన్ కమిటీ సూచనల మేరకు బలహీనమైన PACCS లను బలమైన PACCS లలో విలీనం చేస్తూ పునర్ వ్యవస్థీకరించెను. ఫలితంగా నేటికి రాష్ట్రంలో గల PACCS ల సంఖ్య: 2050
- రాష్ట్రంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు హైద్రాబాద్ మినహా 22 జిల్లాలలో '22' కలవు.
- రాష్ట్ర సహకార బ్యాంక్‌ను 1963లో స్థాపించారు.

APCOB కు Hyd, Secunderabad నగరాలలో 24 Branches కలవు. APCOB కు '7' జోనల్ కార్యాలయాలు కలవు. అవి: హైద్రాబాద్, వరంగల్, నిజామాబాద్, కడప, ఒంగోలు, విజయవాడ, విశాఖపట్నం.

**మరికొన్ని ఇతర సహకార సంస్థలు:**

## 1. ICDP:Integrated Co-operative Development Project :

- జాతీయ స్థాయిలో సహకార వ్యవస్థలో అవస్థాపనా సదుపాయాలు కల్పించేందుకు న్యూఢిల్లీలో National Co-operative Development Corporation (NCDC) 1963లో ఏర్పడింది.
- రాష్ట్రంలో అవస్థాపనా సదుపాయాల కల్పనకు సహకార రంగంలో ICDP ప్రారంభమైంది. ఇది రాష్ట్రంలో 1989లో ప్రారంభించబడింది.

Note:
- సహకార రంగంలో గిడ్డంగుల నిర్మాణం, ఇతర అవస్థాపనా సౌకర్యాల కల్పనకు జాతీయ స్థాయిలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (NCDC) ఉంది.
- వ్యవసాయ మార్కెటింగ్‌కు NAFED ఉంది.
- ఎరువుల రంగంలో IFFCO [Indian Farmers Fertilizers Corporation-1967] ఉంది.
- గిరిజన రంగంలో TRIFED ఉంది.

## 2. Marketing Co-operative Society :

- రాష్ట్రంలో '13' జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు [DCMS] కలవు.
- ఇవి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందించేందుకు రైతుల నుండి ఉత్పత్తులను కొంటాయి.
- ఎరువులు, విత్తనాలను రైతులకు అందిస్తాయి.

## 3. A.P. MARKFED : [A.P. State Co-operative Marketing Federation]

- 1957లో విజయవాడలో ప్రారంభించెను. తరువాత Hyderabad కు తరలించెను. ప్రస్తుతం విజయవాడ
- మార్కెటింగ్ పద్ధతిలో రెండంచెల విధానం ఉంది.

1. జిల్లాస్థాయి : District Co-operative Marketing Federation.
2. రాష్ట్ర స్థాయి : MARKFED. సహకార మార్కెటింగ్ వ్యవస్థలో ఇది శిఖరాగ్ర సంస్థ.

## 4. A.P. State Co-operative Union:-

- సహకార సంఘాల సభ్యులకు విద్య, శిక్షణలకు సంబంధించి ఇది శిఖరాగ్ర సంస్థ (APEX)
- ఇది ప్రతినెలా "సహకార సమాచారం" అనే మాస పత్రికను ప్రచురిస్తోంది.
- సహకార రంగ ఉద్యోగులకు, నాయకులకు శిక్షణనిచ్చేందుకు రాజేంద్రనగర్ (Hyd) లో 'Institute of Co-operative Management' ఏర్పడింది. ప్రాంతీయంగా 4 శిక్షణా సంస్థలు కలవు.

  అవి: రాజమండ్రి, విజయవాడ, అనంతపూర్, కడప

## 5. APSCRIC [A.P. State Co-operative Rural Irrigation Corporation]:

- ఇది 1981లో Hyd లో రిజిస్టర్ కాబడింది.
- చిన్న, సన్నకారు రైతుల పొలాలకు సాగునీరు అందించుటకు బోరుబావులు త్రవ్వించడం, సాగునీటి సౌకర్యాలు కల్పించడం దీని లక్ష్యం.

## 6. RESCO: [Rural Electricity Supply Co-operative Societies- గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ)

- APGENCO నుండి APTRANSCO కు, TRANSCO నుండి Distribution Company [DISCOM] లకు విద్యుత్ బదిలీ జరుగును. కొన్నిసార్లు Discom నుండి విద్యుత్‌ను సరఫరా చేసే బాధ్యతను సహకార సంస్థలకు అప్పగిస్తారు.
- A.P. లో మూడు గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థలు పని చేస్తున్నవి.

  1. చిత్తూరు– కుప్పం 2. విశాఖ– అనకాపల్లి 3. విజయనగరం– చీపురుపల్లి

## 7. Consumer Co-operative Society :

- గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ధరలను అదుపులో ఉంచి నాణ్యమైన సరుకులను వినియోగదారులకు, చౌక ధరలకు అందించుటలో వీటి పాత్ర కీలకం.

  Ex: ఈ సంఘాలే Text books, Note books, వస్త్రాల్లాంటివి పంపిణీ చేస్తున్నాయి. ప్రస్తుతం 221 Consumer Co-operative Societies పని చేస్తున్నవి.

**8. బలహీన వర్గాల సంఘాలు:**

A) Labour Contract సహకార సంఘాలు

B) సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు

## Co-operative Tribunal :

- రాష్ట్రంలో సహకార సంస్థల వివాదాల పరిష్కారానికి '2' సహకార ట్రిబ్యునళ్లు కలవు.

  వీనిలో విజయవాడలలో 1993లో ఏర్పడినది. విశాఖలో 2003లో ఏర్పాటు చేయబడెను.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ:**

- ఇది 1981లో ప్రారంభమైంది.
- జాతీయ స్థాయిలో National Dairy Development Board మరియు గుజరాత్‌లోని Anand Dairy Development Board లు ఏవిధంగా కృషి చేస్తున్నవో మన రాష్ట్రంలో కూడా పాడి పరిశ్రమ రంగంలో పాల ఉత్పత్తుల ప్రోత్సాహానికి ఇది పని చేస్తున్నది.

**ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం [APCO]:**

★ APCO :A.P. Handloom Weaving Co-operative Society.

దీనిని 1976లో స్థాపించెను. రాష్ట్రంలో దేశీయ వస్త్రాలను ప్రోత్సహించేందుకు ప్రారంభించబడెను.

జాతీయ స్థాయిలో KVIC (ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్) వస్త్రాల ఉత్పత్తిని ప్రోత్సహించును.

## సహకార రంగం (Socio Economic Survey 2016-17)

- సహకార రంగం ప్రజల సాంఘిక, ఆర్థిక మెరుగుదలకు సాంప్రదాయబద్ధంగా, ప్రజాస్వామ్య నిర్మాణాత్మక పద్ధతిలో ప్రోత్సహించడం జరుగుతుంది. సహకార సంఘ సభ్యులకు వ్యవసాయ **పరపతిని అందించుట** ద్వారా ఉపాధిని పెంచి **గ్రామీణ పేదరికాన్ని** తగ్గించుటకు దోహదపడుతుంది.
- రైతులకు, బలహీనవర్గాలకు సేవలు అందిస్తూ సహకార వ్యవస్థ వంద వసంతాలను పూర్తి చేసుకుంది.
- సహకార విభాగం సహకార సూత్రాలపై ఆధారపడి పనిచేయును. సహకార సంఘాలను స్వయంప్రతిపత్తి గల స్వతంత్ర సంస్థలుగా పనిచేయించడం కోసం సహకార శాఖ ఉదార విధానాన్ని అనుసరిస్తుంది. **సహకార ఉద్యమ సూత్రాలు,** తత్వంపై అవగాహన కల్పించేందుకు జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14 నుండి సహకార వారోత్సవాలు నిర్వహిస్తారు. మరియు వివిధ రంగాలలో **సాధించిన విజయాలను** తెలియజేస్తారు.
- సహకార రంగంలో రైతులకు, అధికారులకు సమాచారాన్ని అందించేందుకు **సహకార శాఖ వెబ్‌సైట్‌ని** కూడా ప్రారంభించినది (2015)

**మీ సహకార సేవ (MEE Sahakara Seva)**

- సహకార విభాగంలో అమలుపరిచే ఈ-గవర్నెన్స్ పథకమే మీ సహకార సేవ. ఇది ప్రపంచ **బ్యాంకు యొక్క ప్రాజెక్టు.** అయితే ప్రస్తుతం భారత ప్రభుత్వానికి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. దీని అంచనా వ్యయం రూ. 612 లక్షలు. ఇది **ఐటి అవస్థాపనా సదుపాయాలను** కల్పించును. ఎలక్ట్రానిక్స్ ద్వారా అందించే సేవలకు సమీకృత సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధి చేయును.

**e-PACS (Core Banking Solution)**

ఇది ఎంపిక చేసిన మూడు జిల్లాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కంప్యూటరీకరణ చేయుటకు సంబంధించిన ప్రాజెక్టు Department of Electronics and Information Technology (DEITY) ద్వారా డిజిటల్ ఇండియా(న్యూఢిల్లీ) క్రింద సుపరిపాలన అత్యుత్తమ పద్ధతుల ప్రాజెక్ట్ సహకారంతో అమలుపరచబడుతోంది. దీని అంచనా వ్యయం 33.66 లక్షలు.

- **పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** 600 PACS లలో అమలు చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

**PACS ల కంప్యూటరీకరణ**

- రాష్ట్రంలో 13 DCCB ల ఆధీనంలో గల **2,050 PACS** లను కంప్యూటరీకరించాలని APCOB ప్రతిపాదించెను.
- రాష్ట్రంలో PACS ల పరిపాలన, నిర్వహణను మెరుగుపర్చేందుకు ఒక **కేంద్రీకృత PACS Software Solution** అభివృద్ధి చేయుటయే ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం.

**గ్రామీణ పరపతి సహకార సంఘాలు**

- రాష్ట్రంలో గ్రామీణ సహకార పరపతి వ్యవస్థ మూడంచెలలో ఉంది.
  1. రాష్ట్ర స్థాయి APCOB (శిఖరాగ్ర సంస్థ)
  2. జిల్లా స్థాయిలో DCCB (13 DCCB లు 389 బ్రాంచ్‌లు)
  3. గ్రామ స్థాయిలో PACS లు 2050
- PACS లలో 15.52 లక్షల రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేసెను.

- వైద్యనాథన్ కమిటీ సిఫారసులపై సహకార వ్యవస్థ పునర్ వ్యవస్థీకరించబడెను. గ్రామీణ సహకార పరపతి నిర్మాణం పునర్జీవనం కొరకు 935 కోట్లు ఆర్థిక సహాయం పొందెను. దీనిలో 146.31 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా ఉంది.
- **వ్యవసాయ ఉత్పాదకాలు పంపిణీ** చేయడంలో **పరపతేతర వ్యాపార నిర్వహణలో** PACS క్రియాశీలకంగా పాల్గొంటున్నవి.
- NABARD, PACS లను బహుళ సేవా కేంద్రాలుగా (Multi Service Centers) మార్చడానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది.. NABARD నుండి సహకారాన్ని పొంది **224 PACS లు Multi Service Center (MSC)** లుగా మారినవి.

**2016–17 రుణ కార్యక్రమం**

- APSCOB 2016–17 సంవత్సరానికి 2016 డిసెంబర్ వరకు ఉత్పత్తి పరపతి క్రింద PACS, DCCB ల ద్వారా 8,444.7 కోట్లు అందించెను. (దీనిలో ఖరీఫ్‌లో 427, రబీలో 317)
- ఈ మొత్తము రుతు సంబంధ వ్యవసాయ కార్యకలాపాల క్రింద (Seasional Agricultural Operations - SAO) అందించబడును.

**దీర్ఘకాల రుణాలు**

- 2016–17 సంవత్సరంలో 13 DCCB లకు దీర్ఘకాలిక రుణాలుగా 637 కోట్లు కేటాయించగా APCOB 534.92 కోట్లు రీఫైనాన్స్ చేసెను.

**సమీకృత సహకార అభివృద్ధి ప్రాజెక్ట్ (ICDP)**

- 151 కోట్లతో **ప్రకాశం, పశ్చిమ గోదావరి** జిల్లాలను మినహాయించి మిగిలిన 11 జిల్లాలలో గతంలో ఈ ప్రాజెక్టు అమలుపర్చబడింది.
- ICD Project మొదటి దశలో **ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లో 2016 డిసెంబర్ 31 నాటికి ఇది పూర్తయింది.** (18 మరియు 27 కోట్లతో)
- గతంలో ICD Project పూర్తయిన 8 సంవత్సరాల తరువాత రెండవ దశకు జిల్లాలు అర్హతను పొందుతాయి. రెండవ దశ క్రింద ICDP అమలుకు 2016–17 బడ్జెట్‌లో 8.16 కోట్లు కేటాయించెను. అయితే NCDC నుంచి అనుమతి రావలసి ఉంది.
- **కర్నూలు, తూర్పుగోదావరి, చిత్తూరు** జిల్లాలు సవివర ప్రాజెక్టు నివేదికలను (186 కోట్లు, 201 కోట్లు, 242 కోట్లు) NCDC న్యూఢిల్లీకి పంపించెను.

**మార్కెటింగ్ సహకార సంఘాలు**

- రాష్ట్రంలో 13 జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు కలవు (DCMS). రైతులు తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పొందేందుకు వీలుగా రైతుల నుండి ఇది ఉత్పత్తులను సేకరించెను.
- రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ తరపున విత్తనాలు సేకరించును. అదేవిధంగా MARKFED తరపున కూడా సేకరణ కార్యకలాపాలు చేపట్టును. దీనితోపాటు స్థానికంగా ఎరువులు, విత్తనాలు, వినియోగవస్తువులు, స్టేషనరీ సామానులు మొదలైన వాటిని విక్రయించును.

**AP MARKFED**

- సహకార మార్కెటింగ్ వ్యవస్థలో మార్క్‌ఫెడ్ అనేది శిఖరాగ్ర సంస్థ. వ్యవసాయ ఉత్పాదకాలు, పశువుల దాణా,

ఎరువులు, జిప్సం, ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వ హాస్టళ్లకు ఇతర అవసరమైన వస్తువులను సరఫరా చేయును.

- 1987లో సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రవేశపెట్టిన తర్వాత AP MARKFED జిల్లాలో DCMS ల ద్వారా ప్రాథమిక స్థాయిలో PACS ల ద్వారా తన సేవలను అందిస్తుంది.
- మార్కెట్ పరిస్థితులను బట్టి మార్క్‌ఫెడ్ ఇతర వస్తువులను కూడా సేకరిస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ (AP State Cooperative Union - APSCU)**

సహకార విద్య, శిక్షణా రంగంలో APSCU శిఖరాగ్ర సంస్థ. రాష్ట్రంలో APSCU క్రింద **నాలుగు సహకార శిక్షణ కేంద్రాలు** కలవు. **(విజయవాడ, రాజమండ్రి,అనంతపూర్ జిల్లా, వైఎస్సార్ కడప జిల్లా)** ఇది కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ మరియు కంప్యూటర్ అప్లికేషనన్‌లో డిప్లమో కోర్సులను అందిస్తాయి. APSCU సహకార సమాచారము అనే నెలవారి మ్యాగజైన్‌ను ప్రచురిస్తుంది. ఇది రాష్ట్రంలో సహకార సూత్రాలను, **సహకార ఉద్యమ చరిత్ర**ను ప్రచారం చేసేందుకు ఉపయోగపడును.

- APSCU సిబ్బందికి, సభ్యులకు శిక్షణ అందించి సరైన విద్యను అందించును.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార, గ్రామీణ సాగు నీటి పారుదల కార్పొరేషన్ లిమిటెడ్**

Andhra Pradesh State Co-operative rural Irrigation Corporation Limited (APSCRIC)

- వ్యవసాయానికి సంబందించి బోరు బావుల తవ్వకం, ఉపరితల బావులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, చెక్‌డ్యాంల నిర్మాణం మొదలగు కార్యకలాపాలు చేపట్టును.
- 1995-96 నుండి ఇది CIVIL WORKS ను కూడా చేపడుతున్నది.
- ఉద్యాన పంటల క్షేత్రంలో చెరువులను ఏర్పాటు చేసేందుకు ఉద్యానవన శాఖ దీనిని Nodel Agency గా గుర్తించెను.

**RESCO : Rural Electricity Supply Co-operative Societies (గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘాలు)**

- డిస్కమ్‌ల నుండి పెద్ద మొత్తంలో విద్యుత్‌ను కొనుగోలు చేసి గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్‌ని సరఫరా చేసే లక్ష్యంతో RESCO లను ఏర్పాటు చేసెను.
- రాష్ట్రంలో సహకార విభాగ నియంత్రణలో 3 RESCO లు పనిచేస్తున్నవి.

1. చిత్తూరు జిల్లా, కుప్పం, 2. విశాఖ జిల్లా అనకాపల్లి మండలం కశింకోట, 3. విజయనగరం జిల్లా, చీపురుపల్లి

**వినియోగదారుల సహకార సంఘాలు (Consumer Cooperative Societies)**

- వినియోగదారులకు నాణ్యత గల వస్తువులను పోటీ ధరలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పంపిణీ చేసి ధరల నియంత్రణలో వినియోగదారుల సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. రాష్ట్రంలో 221 CCS లు కలవు, ఇవి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, టపాకాయలు పంపిణీ, వివిధ రకాల స్టేషనరీ వస్తువులు అందిస్తాయి. ప్రభుత్వ హాస్టళ్లు కూడా వీటికి అందిస్తాయి.

**కార్మిక కాంట్రాక్ట్ సహకార సంఘాలు**

- బలహీన వర్గాల వారికి సహకార సంఘాలు ఉంటాయి. వీనిలో ముఖ్యమైనవి

1. Labour Contract Cooperative Societies

కార్మిక కాంట్రాక్ట్ సహకార సంఘాలు 3 అంచెల వ్యవస్థను కలిగి ఉంటాయి.

ఎ) ప్రాథమిక స్థాయిలో LCCS (1923)

బి) జిల్లా స్థాయిలో District Level Federation of LCC(13)

సి) రాష్ట్ర స్థాయిలో A.P. State Cooperative LCC Federation Limited

సహకార సంయుక్త సాగు సంఘాలు (Cooperative Joint Farming Societies):

Joint Farming Co-operatives కూడా మూడంచెలలో పనిచేస్తున్నది.

ఎ) ప్రాథమిక స్థాయిలో CJFS (1452)

బి) జిల్లా స్థాయిలో District Federation of CJFS(13)

సి) రాష్ట్ర స్థాయిలో AP State Cooperative Joint Farming Societies Federation Limited

**Cooperative Tribunal**

- రాష్ట్రంలో సహకార రంగంలో ప్రభావితులైన వ్యక్తులు, పార్టీలకు న్యాయం చేకూర్చేందుకు 1993లో విజయవాడలో, 2003లో విశాఖపట్నంలో కోఆపరేటివ్ ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేసెను. ఇది ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964, APMACS Act 1995 క్రింద వచ్చే వివాదాలను విచారించి పరిష్కరిస్తుంది.
- ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్నంలో గల కోఆపరేటివ్ ట్రిబ్యునల్‌ను 2016 సెప్టెంబర్ 30న మూసివేసెను. ఈ కేసులను విజయవాడ ట్రిబ్యునల్‌కి బదిలీ చేసెను. 2016 డిసెంబర్ 31 నాటికి 422 కేసులు పెండింగ్‌లో ఉన్నవి.

**ఆడిట్:**

సహకార విభాగంలో ఆడిట్ కొరకు చీఫ్ ఆడిటర్ అధ్యక్షతన ప్రత్యేక ఆడిట్ వింగ్ కలదు. సహకార సంవత్సరం ముగిసిన ఆరు నెలలు లోపు ఈ ఆడిట్ పూర్తి చేయాలి. 2015-16లో 19,063 సహకార సంఘాలు ఆడిట్ కోసం వచ్చినవి.

## A.P. Industries + Co-operative Sector 2012

1. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ విధాన లక్ష్యమైన విలువ చేకూరిత ఆగ్రో ఇండస్ట్రీస్‌ను వృద్ధి చేయుట కొరకు చేయవలసినది.
   1) గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగిత కల్పించుట
   2) రైతులకు ప్రతిఫలము చేకూర్చుట
   3) వ్యవసాయ రంగ సంభావ్యతను గరిష్టం చేయుట
   4) పైన చెప్పినవన్నీ

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1993 లో హైదరాబాద్ మరియు విజయవాడలో నెలకొల్పిన రెండు సహకార ట్రిబ్యునల్స్‌కు తోడుగా 2003లో మరో రెండు నెలకొల్పిన ప్రాంతాలు.
   1) వరంగల్ మరియు కర్నూలు
   2) తిరుపతి మరియు విశాఖపట్నం
   3) కరీంనగర్ మరియు తిరుపతి
   4) వరంగల్ మరియు విశాఖపట్నం

3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల శాఖను నెలకొల్పుటలో ముఖ్య ఉద్దేశ్యము.
   1) పారిశ్రామిక కో ఆపరేటివ్స్‌ను నెలకొల్పుట
   2) చేతి పనివారికి పరపతి కల్పించుట
   3) కుటీర మరియు చిన్న పరిశ్రమలు నెలకొల్పుట
   4) పైన చెప్పినవన్నీ

4. 2010-15 నూతన పారిశ్రామిక వ్యవస్థాపన విధానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రూ॥ 250 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి కలిగిన ప్రాజెక్టులను పిలిచేది.
   1) మేజర్ ప్రాజెక్టులు
   2) మెగా ప్రాజెక్టులు
   3) మీడియం ప్రాజెక్టులు
   4) మల్టినేషనల్ ప్రాజెక్టులు

5. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వడ్డీ సబ్సిడీ పథకమైన 'పావలావడ్డీ' ని ప్రవేశపెట్టినది వీటితో సహా క్రొత్త సూక్ష్మ మరియు చిన్న సంస్థల స్థాపనలోని ఆర్థిక భారాన్ని తగ్గించుటకు
   1) వినియోగదారు వస్తువుల పరిశ్రమలు
   2) గ్రామీణ చేతి పనివారి పరిశ్రమలు
   3) ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు
   4) తోటవ్యవసాయ పెంపుదల పరిశ్రమలు

6. బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ మరియు స్టాటిస్టిక్స్ ప్రకారము 1993-94 ఆధార సంవత్సరంగా నిర్మించిన 2010-11 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ
   1) 273.8 2) 250.7
   3) 280.5 4) 292.3

7. ఆంధ్రప్రదేశ్‌లో 1993-94 ఆధార సంవత్సరంగా పారిశ్రామిక ఉత్పత్తి సూచీ నిర్మాణంలో అత్యధిక భారితము కేటాయించిన పరిశ్రమ సమూహము.
   1) గనులు మరియు క్వారీల పరిశ్రమ
   2) విద్యుత్ పరిశ్రమ
   3) తయారీ పరిశ్రమ (మాన్యుఫాక్చరింగ్)
   4) ఇంజనీరింగ్ మరియు ఐ.టి. పరిశ్రమ

8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోస్ట్ ప్రిఫర్డ్ ఐ.టి. డెస్టినేషన్‌గా చూపుటకు ఫిబ్రవరి 2012 లో నిర్వహించిన ఐ.సి.టి. అభివృద్ధి ఈవెంట్ పేరు?
   1) ఐ.టి. ఆఫ్ ఎ.పి. 2012
   2) అడ్వాంటేజ్ ఎ.పి. 2012
   3) ఐ.సి.టి. ఆఫ్ ఎ.పి. 2012
   4) డెస్టినేషన్ ఎ.పి. 2012

9. సమగ్రంగా సేవలనందించుటతో పాటు సముచిత వ్యయంతో హెచ్చు నాణ్యతగల అవస్థాపనలను కల్పించుటకు ఆంధ్రప్రదేశ్‌లో షాపూర్‌జీ పల్లోన్ జీ బయోటెక్ పార్కును నెలకొల్పిన ప్రాంతం
   1) తురకపల్లి 2) మాదాపూర్
   3) కరకపట్ల 4) ములుగు

## 2011

10. 1957-2006 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని భారీ మరియు మధ్యతరహా పరిశ్రమల వార్షిక వృద్ధిరేటు.
   1) 17.43 శాతం 2) 18.83 శాతం
   3) 15.52 శాతం 4) 16.53 శాతం

11. పాదరక్షల తయారికై నెల్లూరు జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండలి నెలకొల్పిన చైన దేశ కంపెనీ
1) కింగ్ పూ 2) ఎన్‌లీ (Yenlie)
3) చౌవెన్ 4) అపాక్ (Apache)

12. 2005–06 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక ఉత్పత్తుల సాధారణ సూచీ.
1) 109.1 2) 178.0
3) 188.7 4) 198.8

13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక విధానం (2005) మార్పులు చేయుటకు ఉద్దేశించిన చట్టం.
1) సహకార చట్టం 2) పరిశ్రమల చట్టం
3) MRTP చట్టం 4) పరిశ్రమల లైసెన్సింగ్ చట్టం

## 2008

14. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అవస్థాపన కార్పోరేషన్ (APIIC) స్థాపించిన పారిశ్రామిక వాడల సంఖ్య సుమారు?
1) 250 2) 350
3) 750 4) 850

15. పరస్పర సహాయ సహకార సంఘాల చట్టాన్ని (MACS Act) ఆంధ్రప్రదేశ్ ఆమోదించిన సంవత్సరం.
1) 1995 2) 1998
3) 2005 4) 2006

16. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ ఇక్కడ అభివృద్ధి చేస్తున్నారు.
1) విశాఖపట్నంలో 2) నెల్లూరులో
3) కడపలో 4) తిరుపతిలో

17. ఆంధ్రప్రదేశ్ 2020 నివేదిక ఆశించిన సాలీన వృద్ధిరేటు సుమారు
1) 5% 2) 10%
3) 15% 4) 12%

18. 2006 ఎమ్.ఎస్.ఎమ్. ఇ.డి. (MSMED) చట్టం ప్రకారం చిన్న పరిశ్రమల యంత్ర పరికరాలలో ఉండు స్థిర పెట్టుబడి
1) రూ. 25 లక్షల వరకు
2) రూ. 25 లక్షల నుంచి రూ. 1 కోటి వరకు
3) రూ. 25 లక్షల నుంచి రూ. 5 కోట్ల వరకు
4) రూ. 2½ కోట్లు మించకుండా

19. 2007 సం॥ వరకు SSI (చిన్న పరిశ్రమల రంగానికి) ప్రత్యేకించిన వస్తువుల సంఖ్య
1) 214 2) 100
3) 104 4) 114

20. 2005 సం॥ ఆర్థిక సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గల ఎంటర్ ప్రైజెస్‌ల సంఖ్య సుమారు
1) 40 లక్షలు 2) 30 లక్షలు
3) 20 లక్షలు 4) 10 లక్షలు

21. ఆంధ్రప్రదేశ్‌కు భారత్‌లో క్రింది వానిలో ప్రధాన పాత్ర కలదు
1) మందులు మరియు తత్సంబంధ పరిశ్రమ
2) సిమెంట్ పరిశ్రమ
3) చక్కెర పరిశ్రమ
4) ప్రైవేవీ కావు

22. 2006 మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంటు యాక్ట్ ప్రకారము పెంచిన చిన్న పరిశ్రమల స్థిర పెట్టుబడి
1) రూ. 25 లక్షల నుండి రూ. 1 కోటికి
2) రూ. 1 కోటి నుంచి రూ. 2 కోట్లకు/ స్థిర పెట్టుబడిని పెంచారు.
3) రూ. 1½ కోట్ల నుండి రూ. 5½ కోట్లకు
4) రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు

## Gr- II, Limited Recruitment - 2012

23. ఆంధ్రప్రదేశ్‌లో 2007–08 లో వ్యవసాయ రుణాల్లో 19.68 శాతం ఇచ్చినది.
1) కమర్షియల్ బ్యాంకులు
2) సహకార రుణ సంఘాలు
3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
4) మైక్రో ఫైనాన్స్ సంస్థలు

24. ఆంధ్రప్రదేశ్‌లో 1977–2006 మధ్యలో చిన్న పరిశ్రమల వృద్ధి రేటు?
1) 0.26 శాతం 2) 1.25 శాతం
3) 4.26 శాతం 4) 5.22 శాతం

25. ఆంధ్రప్రదేశ్‌లో 1956 లో పారిశ్రామిక అభివృద్ధికై ఏర్పడిన సంస్థ?

1) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కార్పోరేషన్
2) ఆంధ్రప్రదేశ్ వ్యాపార కార్పోరేషన్
3) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అవస్థాపన కార్పోరేషన్
4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక కార్పోరేషన్

26. 2006-07 లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఆర్థిక, సామాజిక సర్వే ప్రకారం)

1) 223 2) 244
3) 188 4) 198

27. ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లక్ష్యాలు: పంటలకు తగినంతగా ధరలు నిర్ణయించడం, మార్కెటింగ్ వసతులు కల్పించుట, మరియు

1) నిల్వ సదుపాయాల కల్పన
2) తక్కువ వడ్డీరేట్లకే రుణాలు ఇవ్వటం
3) సబ్సిడీలు అందించటం
4) వ్యవసాయ ఉత్పాదకాలను ఇవ్వడం

## NTR University Junior Assistant - 2012

28. 5వ ఆర్థిక గణనం 2005 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం వ్యవస్థాపక యూనిట్లలో (ఎంటర్‌ప్రైజేస్) గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవాటి శాతం.

1) 28 శాతం 2) 72 శాతం
3) 30 శాతం 4) 70 శాతం

29. 1990-91 తో పోలిస్తే 2008-09 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకులు జారీ చేసిన తలసరి ఋణాలు (దీర్ఘకాల మరియు స్వల్పకాల)

1) తగ్గినవి 2) పెరిగినవి
3) స్థిరంగానున్నవి 4) రిపోర్టు చేయబడలేదు

30. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలు (PACS)

1) 2949 2) 5748
3) 6748 4) 8748

31. 5వ ఆర్థిక గణన 2005 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లోనున్న వ్యవస్థాపక యూనిట్ల సంఖ్య?

1) 28.96 లక్షలు
2) 28.96 కోట్లు
3) 28.96 మిలియన్లు
4) 28.96 బిలియన్లు

32. 1997-98 తో పోలిస్తే 2008-09 లో ఆంధ్రప్రదేశ్‌లోని సహకార సంస్థలు సమకూర్చిన మొత్తం ఋణాల్లో వ్యవసాయానికి సమకూర్చిన దీర్ఘకాల ఋణాలు

1) పెరిగినవి 2) తగ్గినవి
3) స్థిరంగానున్నవి 4) రిపోర్టు చేయబడలేదు

33. 1997-98 తో పోలిస్తే 2008-09 లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సమకూర్చిన మొత్తం ఋణాల్లో వ్యవసాయానికి సమకూర్చిన దీర్ఘకాల ఋణాలు

1) స్థిరంగానున్నవి 2) పెరిగినవి
3) తగ్గినవి 4) రిపోర్టు చేయబడలేదు.

## ASWO - 2012

34. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిన్న మరియు అతిచిన్న పారిశ్రామిక సంస్థలు పారిశ్రామిక క్షీణతకు గురికావడానికి కారణం సరైన మౌలిక సదుపాయాల లేమి, ముడిసరుకుల లభ్యత తక్కువ, సరైన మార్కెట్ సదుపాయాలు లేకపోవడంతో పాటు

1) అధిక ప్రాంతీయ పన్నులు
2) సరైన అప్పుల సదుపాయం లేకపోవడం
3) శిక్షణ పొందిన పనివారు లేకపోవడం
4) తక్కువ సబ్సిడీలు ఉండడం

35. ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పరిశ్రమల సంస్థలలో సరాసరి వృద్ధిరేటు 1977-78 మరియు 2006-07ల మధ్య

1) 0.26 శాతం 2) 1.23 శాతం
3) 3.11 శాతం 4) 0.87 శాతం

36. ఆంధ్రప్రదేశ్‌లో 2005-10 మధ్య పారిశ్రామిక పెట్టుబడుల అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వటమే కాక క్రింది వానిలో ఏ సదుపాయం కలుగజేస్తుంది.

1) తక్కువ వడ్డీ రేటుతో అప్పు
2) ఆధునిక సాంకేతిక

3) మంచి మార్కెట్ సౌకర్యాలు

4) పైవన్నీ

37. ప్రభుత్వం లేదా ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహించబడే చిన్నతరహా పరిశ్రమలకు సహాయపడేందుకు అవకాశం కల్పించే లక్ష్యంతో మార్చి 1, 1961న ఏర్పాటైన సంస్థ.

1) ఎ.పి.ఐ.ఐ.సి 2) ఎ.పి.ఐ.డి.సి

3) ఎ.పి.ఎస్.ఐ.డి.సి 4) ఎ.పి.ఎస్.ఎఫ్.సి

38. 10వ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళిక ఖర్చులో పరిశ్రమలు మరియు గనుల వాటా?

1) 4.77 శాతం 2) 3.56 శాతం

3) 2.67 శాతం 4) 3.98 శాతం

39. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సర్వే 2007-08 ప్రకారం రాష్ట్రంలో ఇవ్వబడిన ఋణాలలో సహకార సంఘాల వాటా

1) 16.77 శాతం 2) 22.35 శాతం

3) 25.22 శాతం 4) 19.68 శాతం

40. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు ప్రత్యక్షంగా అతి తక్కువ రేటుకు వడ్డీని ఇచ్చు కాలం?

1) స్వల్పకాలిక

2) దీర్ఘకాలిక

3) స్వల్ప మరియు దీర్ఘకాలిక

4) స్వల్ప మరియు మధ్యకాలిక

**KEY**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. 4 | 8. 2 | 15. 1 | 22. 4 | 29. 2 | 36. 4 |
| 2. 4 | 9. 1 | 16. 1 | 23. 2 | 30. 1 | 37. 3 |
| 3. 4 | 10. 2 | 17. 2 | 24. 1 | 31. 1 | 38. 4 |
| 4. 2 | 11. 4 | 18. 3 | 25. 4 | 32. 2 | 39. 4 |
| 5. 3 | 12. 3 | 19. 4 | 26. 1 | 33. 2 | 40. 4 |
| 6. 1 | 13. 1 | 20. 1 | 27. 4 | 34. 1 | |
| 7. 3 | 14. 1 | 21. 1 | 28. 2 | 35. 1 | |